38. కొప్పరవు బుచ్చిరామకవిగారు.

వీరి నివాసస్థలము నరసారావుపేట తాలూకా కొప్పరము. ఆఱువేలనియోగిబ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. కౌండిన్యముని గోత్రులు. తండ్రి వేంకటరాయఁడుగారు. తల్లిసుబ్బమాంబగారు. శ్రీమదాశుకవి చక్రవర్తుల సోదరులు. జన్మదినము నందనసంవత్సరమార్గశిర బహుళషష్ఠి. అష్టావధానా శుకవిత్వముల సమర్థులు. శతావధానమునకుఁబ్రయత్నము సేయు చున్నారు. ప్రస్తుతమొకనాటకము వ్రాయుచున్నారు.

శా॥ శ్రీకాంతాముఖచంద్రబింబ జనితస్మేరోల్లసచ్చంద్రికా
నీకంబక్షి చకోరకంబులకు సందీప్తత్వముంగూర్పన
స్తోకానుగ్రహమొప్ప భక్తులకు మెచ్చుంగూర్చువిష్ణుండుదా
సాకల్యంబగు ప్రీతిదంపతులకిచ్చుంజేయుఁ గల్యాణముల్. 1.

సీ॥ అప్పులుగలవాని యంతికమ్మునఁబంక
జమ్మునఁ గొలువుండు చానయొకతె
కటికినిప్పచ్చరాల్గలవారి గృహముల
యందువసించు చంద్రాస్యయొకతె
అనయంబునటవి మాయా కిరాతుని వెంట
నంటిచరించు వాల్గంటియొకతె
పగఱచేఁజిక్కియర్భకస్ఫూర్తిఁ బాల్గొన్న
యువరుమోహించిన యతివయొకతె

గీ॥ తమ తమ కాంతలుడుపుకోదలఁచినీస్వ
రూపమునఁ బుట్టెనుగుణకలాపుఁడైన
సత్యనారాయణుని మహోత్సాహమునను
బెండ్లియాడినరీతిఁ గావ్పించెనహహ! 2.

సీ॥ సకలలోకస్తుతాచార్యవార్యాదేవిం
బెనుగొండఁబుట్టించు బిరుసుఁదనము
కరుణారసార్ద్రాత్మకంజాత శ్రీదేవిఁ
జడనిధిజనిఁగూర్చు వెడఁగుఁదనము
పతిదేవతాశిరోభరణనరుంధతిఁ
గడజాతిఁబుట్టించు గడుసుఁదనము
అమరీకదంబసేవ్యాంఘ్రిపంకజశచిఁ
బలలాశినుతఁజేయుతులువతనము
గీ॥ వలనఁగలిగిన యాపకీర్తిఁబాపికొనఁగఁ
దనదుచతురత్వమును జూపితమ్మిచూలి
ఘుటగభూపాలపుత్రిగాఁబుట్టఁజేసె
నలఘుసౌభాగ్యవతినినీహైమవతిని
రమణిగ్రహింపు వేంకటరామపుత్రి ౩.
సీ॥ జనకుండు సకలసజ్జనవర్ణనీయ స
త్కవితాప్రభావసంకలితయశుఁడు
జననిపావనకుల జాతపతివ్రతా
చారపుణ్యాంగనా జనమతల్లి
జనియించినట్టి వంశము రాజబహదూర్బి
రుదమాన్యకవితాభిరూపకంబు
కైకొన్నపతి మహాఖ్యాతి సంశోభిత
వడ్లమన్నాట్యన్వవాయభవుఁడు
గీ॥ త్రిజగతీమాతలని పేరుఁదెచ్చికొనిన
హైమవత్యాది సతులపేళ్లందినావు
నీదుభాగ్యంబెవండు వర్ణింపఁగలఁడు
భవ్యగుణహారిసుబ్బమాంబాకుమారి. 4

సీ॥ తరగలందుయ్యెలలూగా మురపెంబునరావుపా
ల్కడలిరాయంచయూ లాహిరీదు
కలుములజవరాలు గావున్న దయురమున
నీటుకెంపు ధరించు నీటుకాదు
ఆప్తవర్యుని దైన్య మడపిదయావృష్టి
వాగుఁబాతించిన చాగకాదు
పగఱలఁగూర్చి నెవ్వగదుల్చిపాండవే
యులనిలసేవించు బలిమికాదు

గీ॥ సత్యనారాయణుండు ప్రశస్తగుణుఁడు
నిజసమాఖ్యాభిశోభితు నిర్మలయశు
విజయలక్ష్మీమనఃకాము వినయధాము
విజయలక్ష్మి సమేతుఁగావించుఁగాత. 5.

మ॥ తహశీల్దారుఁడుతండ్రికర్షకమహా ర్థంబెల్ల నార్జించిభూ
విహితాభ్యున్నతగౌరవంబుఁగొనె నావీలున్వెసన్నేర్చిభ
వ్యహరిద్వాశ్వస్వృతకీర్తిదాయక కవీంద్రాశీఃపదార్థచ్ఛటన్
దహశీలుంబొనరించినాఁడవు గదన్నా సత్యనారాయణా. 6.

సీ॥ స్వస్త్యస్తువేద విజ్ఞాలాభివర్ణనీ
యారోగ్యదాయ కాచారనీకు
దీర్ఘాయురస్తుధాత్రీ దేవకరముక్త
నిర్ద్వంద్వ కాక్షతానీకనీకు
సుశ్లోకమస్తుభాసుర సత్కవిప్రజా
స్తోకధీవిరచిత శ్లోకనీకు
శ్రీరస్తుహైమవతీ రసేజాక్షీక
టాక్షసంప్రాప్త భాగ్యాఢ్యనీకు

గీ॥ పుణ్యమస్త్వన్నదాన ప్రపోషితసకల
ధారుణీలేఖముఖ సమస్తజననీకు
భవ్యతరవర్ణమన్నాటి వంశచంద్ర
అమలగుణధుర్య సత్యనారాయణార్య. 7.

సీ॥ శశ్వద్గుణుండైన విశ్వసుందరుఁడాది
గలరాజబంధులఁ గాంచనయ్యొ
వ్యాయామవిద్యా ప్రభావంబుఁజూపించు
బాడబాన్వయు మల్లుఁజూడనయ్యొ
మనుమార్గచరుల సమ్యక్పాండితీధురం
ధరులాగవీంద్రుల నరయనయ్యొ
సంగీతవిద్యా ప్రసంగంబుచేరాల్లఁ
గరఁగించువైణికుఁ గనఁగనయ్యొ

గీ॥ శిష్టులనుబండితులను వీక్షింపనయ్యొ
నహహ! బ్రహ్మన్నవాయ దుగ్ధాబ్ధిసోమ
భుజగభూభృల్లలామ మీపుత్రికామ
చర్చికోద్వాహ సూత్సవసమయమందు. 8.

మ॥ మనుభోజుండును గృష్ణరాయఁడు గవివ్యూహంబురక్షించిపే
ర్మినిమన్నించి రటంచువింటిమిపుడీ శ్రీమంతుఁడీమేటిత
ద్ధనవాక్యంబును నిల్పెనిండఱను వేడ్కం దేల్చిమున్ బోలనే
డనువారోజులు వచ్చెనోసుకవులారా! దైన్యమున్వీడుఁడీ. 9.

39. దేవగుప్త సన్యాసిరాజుగారు.

వీరు కశిమికోట నివాసులు. తండ్రి సుందరరావు మంత్రిగారు. శాండిల్య గోత్రము. ఆపస్తంబ సూత్రము. వీరురచించిన గ్రంథములు:—1

మాతృదేవతాస్మృతి, 2. భక్తవత్సలసలీమణిశతకములు, 3. హరిభక్తిసుధారసము. 4. ఆంధ్రభగవద్గీత, జననము రాక్షసనామసంవత్సర శ్రావణబహుళ ామి, పించను పోస్టుమాస్టరు.

సీ॥ శ్రీకరంబైనట్టి వైకుంఠపురమున
మణిమయరమ్య హర్మ్యంబునందుఁ
జిలువరాసెజ్జపై నెలమినిబవళించి
పాలేటిరాచూలి పదములొత్తఁ
జతురాస్యుఁడైనట్టి సుతుఁడఖిలాంగసుం
దరుఁడైనకొమరుఁడౌ మరుఁడుగొలువఁ
బరమకైంకర్య తత్పరులైనపార్షదుల్
రహిఁగొల్చువాది నారాయణుండు

గీ॥ మంత్రిప్రెగడభుజంగ రాణ్మంత్రిమౌళి
ప్రియసుతను హైమవతి సీతవిజయలక్ష్మి
ననుఁగుటల్లుని సత్యనారాయణాఖ్యుఁ
జిరకరుణచేత నెపుడురక్షించుఁగాత. 1

సీ॥ చంద్రమతీహరి శ్చంద్రులపోలికిఁ
బతిభక్తిసత్య సంపత్తివలరి
కైరవిణీసుధా కరులరీతినిమార్ద
వంబుఁగళా ప్రభావంబుఁగాంచి
ఛాయాదినేంద్రుల చందాననురక్తిఁ
దేజఃప్రశస్తినిఁ దేజరిల్లి
యలశచీబలఘుష్మ రులమాడ్కిమహిమాను
భావంబువర వైభవంబువడసి

ఆ॥ మంత్రిప్రెగడవంశ మహితరత్నాకర
లక్ష్మివిజయలక్ష్మి లలితసుగుణ
సహితుఁడైన యట్టిసత్యనారాయణ
రావుతావి పూవుకీవినలరు. 2.

సీ॥ శంకరుఁజేపట్టి శైలరాజతనూజ
సర్వమంగళ యైనచందమునను
శ్రీశౌరిఁబెండ్లాడి శ్రీసతిమంగళ
దేవతాఖ్యాతిఁ జెందినవిధమున
జతురాస్యుఁగాల్మెట్టి శారదాంబామణి
పలుకులకొమ్మయై పరగుకరణి
నత్రినిఁగూడిమూర్తిత్రయిఁగన్నవ్వ
యనసూయయైఖ్యాతి నెనసినట్లు

గీ॥ శ్రీవిజయలక్ష్మి హైమవతీవధూటి
వడ్లమన్నాటివంశాబ్ధి బాలచంద్రుఁ
డైనవేంకట సత్యనారాయణాఖ్యుఁ
బొందియన్వర్థనామయై పొలుచుఁగాత. 3.

సీ॥ నిజపౌరుషార్థమింతికి వంతుఁబెట్టినా
డింతటియనురాగ మెందుఁగలదు
పొలఁతికోరికఁదీర్పఁ దలగంటునంటియు
నెలమిఁజిన్నెగఁ బూను టెందుఁగలదు
సతిపిండిబొమ్మను బ్రతికించితొలిపూజ
నిప్పించె నీప్రియం బెందుఁగలదు
గద్దెపైముద్దియ గైసేయముదమున
నృత్యముఁగావించు టెందుఁగలదు

గీ|| యీరయనుకూల దాంపత్యమునఁగనిడిరొ
యనుచుఁ బదునాల్గు భువనముల్ వినుతిసేయ
పార్వతీపరమేశ్వరుల్ పతినిసతిని
నరమరలులేని మమగడ నాదరింత్రు. 4.

సీ|| పతిభక్తియును రమాపతిభక్తియును గల్గి
యల్లమీరాభాయిననుకరించి
దీనసంరక్షణదానవిచక్షణఁ
గన్నవిక్టోరియా గరిమఁగాంచి
సాహచర్యంబును సంతతౌదార్యంబు
రాణించుమేరియా రాణిపగిది
సమయోచితమనీష సజ్జనశుశ్రూషఁ
బరగినహార్డింజిప్రభ్వీకరణిఁ

గీ|| దనరిసహధర్మచారిణి యనఁగఁబరగి
శ్రీవిజయలక్ష్మి హైమవతీ వధూటి
సత్యనారాయణస్వామి సత్యముగను
గొలిచియాచంద్ర తారార్కమలరుఁగాత. 5.

సీ|| తలలోనినాలుక చెలువునఁబొలుపారి
తలవాకిట మెలంగుపొలఁతిమిన్న
యున్నతగోత్రమం దుదయించి ప్రాణేశు
నర్ధాంగలక్ష్మియై యలరెడుసతి
వరునంత రాత్మఁదానరసివర్తిల్లుచుఁ
గలుములువెదచల్లు కలిమికన్నె
విష్ణుపదంబున వెలసి ముజ్జగముల
జీవనంబులనిల్పు పూవుబోణి

గీ॥ వాణిహరురాణిహరిరాణివనధిరాణి
తెలివిబలమును సిరులునిర్మలతనొసఁగి
వేడ్కఁ బ్రోచుచునుందురు విజయలక్ష్మి
ప్రాణవిభుఁడైన సత్యనారాయణాఖ్యు. 6.

సీ॥ నెత్తావిసిరియును నిద్దంపువిరియును
వలపునఁబొలుపునవలరునట్లు
మాధవీలతయును మహితపున్నాగంబు
పరువంబుగరువంబు నొరయునట్లు
చలువవెన్నెలయును వెలయుఁ గ్రొన్నెలయును
నింపును సొంపును నింపునట్లు
శబ్దవిశుద్ధియు సమ్యగర్థసమృద్ధి
సరసతచతురత నెరపునట్లు

గీ॥ సతియుఁబతియును నతులసంగతులనెసఁగి
పితలకును మాతలకును సంప్రీతినొసఁగి
క్షితితలంబున సజ్జనస్తుతులఁబొసఁగి
యశముగణియింత్రుగాపుత విశదలీల. 7.

సీ॥ ఏమహాత్ములపెండ్లి హేలాపురంబును
హేలాపురంబుగానిపుడుచేసె
నెవ్వారికళ్యాణ మీయాంధ్రదేశముం
గళ్యాణవంతముగానొనర్చె
నేదంపతుల వివాహోదితోత్సవవార్త
నఖిలజనోత్సవమైతనర్చె
నవధూవరుల సమావేశమహిమస
త్కవిసమావేశవైభవముగలిగె

గీ॥ నవ్వధూవరులకు వారియనుఁగుఁదల్లి
దండ్రులకు నాయురారోగ్యధనసమృద్ధి
పుత్త్రపౌత్త్రాభివృద్ధిసంపూర్ణముగను
గలుగుఁగాత రమానేతకరుణచేత. ౮.

సీ॥ ఆజ్యధారాప్రవాహావళులొకవంక
నురుకవితాధార లొక్కవంక
షడ్రసభక్ష్యభోజ్యసమూహమొకవంకఁ
జక్కనిసత్కృతు లొక్కవంక
సంగీతసారస్య సంపదలొకవంక
నుభయసాహిత్యము లొక్కవంకఁ
బరిహాసకవినోద పాటవంబొకవంక
నుచితహాస్యరసంబు లొక్కవంక

గీ॥ ప్రమదమొనఁగూర్చె నివ్వధూవరులపెండ్లి
పామరులకును బండితప్రకరమునకుఁ
గానదంపతులైశ్వర్యకలితులగుచుఁ
గ్రాలుదురుగాత శ్రీహరికరుణచేత. 9.

గీ॥ అనుచునాశీర్వదించుచు హర్షమలరఁ
బద్యనవరత్నమాల నర్పణమొనర్చె
కసిమికోట సమాహ్వయగ్రామవాసి
యాంధ్రకవిదేవగుప్త సన్యాసిరాజు.

40. నిడదవోలు సుందరముగారు.

వీరినివాసస్థలము విశాఖపట్టణము జిల్లాలోని విజయనగరము. వీరి కాంధ్రమున మిక్కిలి పరిచయముగలదు. వీరు శోధించిచూచిన గ్రంథ

ములసంఖ్యాకములని చెప్పవచ్చును. వీరియముద్రిత గ్రంథభాండాగారము మిక్కిలి గొప్పది. మంజువాణి మొదలయిన మాసపత్రికలకు వీరు చాల పురాతన గ్రంథములను సంపాదించి యిచ్చిన యుపకారబుద్ధి గలవారు. ఒక్కొక గ్రంథమును సంపాదించుట కెన్నెన్ని కష్టములనైనఁబడిరి. వీరి కవిత్వశైలి మిక్కిలి సరసముగా నుండును.

శా॥ శ్రీకళ్యాణమహోత్సవ ప్రసరకాశ్మీరార్ద్ర కౌశేయుఁడున్
బాకారిప్రముఖాఖిలామరశిరోభాగాగ్ర కోటీరర
త్నాకప్రభాజితరుద్ధగద్ధగితదీప్తోత్కృష్టసత్పాదనా
ళీకద్వంద్వుఁడు ప్రోచుమా విజయలక్ష్మీ సత్యనారాయణున్. 1

సీ॥ శరచంద్రశుకమత్త కరికుంభనవసింహ
నయనాస్యవాఃకుచ నాభిమధ్య
కాంచనకౌముది ఘనసారబింబాళి
తనుహాసవాసితా ధరశిరోజ
వసుమతీతిలపద్మ బిసబాలశశిహంస
కటినాసపదకర నిటలగమన
చారురంభాధనుశ్శంఖ పన్నగకుంద
యూరుభ్రూకంఠ రోమోత్కరరద

గీ॥ తూణకిసలయజంఘ సత్పాణియుగ్మ
కమఠదర్పణచరణ రంగత్కపోల
శ్రీమహాదేవి విజయలక్ష్మీసమేతు
సత్యనారాయణునిఁ బ్రోచుసంతతంబు. 2.

సీ॥ ఏరామకారుణ్య వారాశికఖిలాశ్రి
తాయతార్తులు కర్దమాంకురములు

ఏవామపదవఖ శ్రీవజ్రధారకు
దాసదారిద్ర్యముల్ ధరణిధరము
లేశామ్మవిహరణ శ్రీకేళిసరసికి
సకలసంపదభంగ సంకులంబు
ఏపాధ్వివాస విలాసనిర్ఝరశాఖి
కఖిలభోగములు సూనావృతములు

గీ|| ఏజగన్మాతసర్వ సరోజజాండ
భాండమునకెల్లప్రజలు సుప్రజలుధాత్రి
నట్టిశ్రీమహాదేవి మాముద్దుహైమవతిని
సత్యనారాయణునిఁ బ్రోచుసంతతంబు. 3.

సీ|| కప్పుకుత్తుకవాఁడు కలికివాల్జూపుల
మెలఁతచేఁదనరు సామేసివాఁడు
కరకురంగమువాఁడు సెరినిండువెన్నెల
నిగ్గారు మైనిగన్నిగలవాఁడు
పునుకకంచమువాఁడు నునుతీవిఁగనుతావి
వెలిబూదిపూఁత చెల్వలరువాఁడు
మువ్వన్నెమెకముతోల్ మొలకట్టుగలవాఁడు
చిలువరాతొడవుల చెలువువాఁడు

గీ|| పొగడఁదగువాఁడు సిగనెలపువ్వువాఁడు
నీరునాలుగుమోముల నొసఁగువాఁడు
వల్లమన్నాటిశ్రీహైమవతినిపతిని
సత్యనారాయణుని బ్రోచుసంతతంబు. 4.

సీ॥ కమనీయతనునీల ఘనమండలికి హేమ
చేలంబుచంచల శ్రీలనింప
లావణ్యబాహు వల్లరులకుఁగరనఖ
రాజిప్రవాళ జాలతవహింప
మహనీయముఖపూర్ణి మాచంద్రబింబంబు
నకుమందహాస చంద్రికలు నెరప
ఖండేందునిభగండ కాంతిలక్ష్మికిరత్న
కుండలద్యుతులుకై దండలొసఁగ

గీ॥ మెరపుటొడసిరి కైనించుమేలితెరలు
వరలెనాకౌస్తుభప్రభల్ పరగుశౌరి
వక్షమన్నాటి శ్రీహైమవతినిపతిని
సత్యనారాయణుని బ్రోచుసంతతంబు. 5.

సీ॥ పరమపతివ్రతా ఫక్కికిభూపుత్రి
పావనంబునకు గంగావధూటి
గాంభీర్యమునకు భూకామినీరత్నంబు
గణమహోన్నతికి వాశికంబుకంఠి
భోగంబునకుశచీ పూర్ణేందుబింబాస్య
భాగ్యంబునకునుమాపంకజాక్షి
సంపద్వితతికిఁగేశవు సుందరీమణి
మతినిశ్చలత కరుంధతియునంగ

గీ॥ వినుతివహియించి కామినీవితతిలోన
మేటివైయాచకాతిథికోటికలఘు
ధనదుకూలాశనాదులు తగనొసఁగుచు
మెలఁగవలెనుమ్మ విజయలక్ష్మిసతమ్ము. 6.

సీ॥ సుమనఃప్రకాశ శీస్ఫూర్తినింపుము శంద్రుఁ
డిద్ధతేజస్స్ఫూర్తి విడుతకీలి
జీవనోన్నతసిద్ధిఁ జేకూర్పుపద్ధిశుఁ
డోగిధర్మగుణవృద్ధి నొసఁగువర్కి
పుణ్యజనావృత భూతినైరుతినిండు
ఆమోదమొసఁగుత ననిలవిభుఁడు
అతులశోభానిధస్థితిఁగూర్పుధనదుండు
సరసభూతి ఘటించు శంకరుండు
గీ॥ చిరతరాయుర్ని రోగత క్షేమలాభ
శోభనాంచితసద్యశ మాద్యవాచ్య
వరములొసఁగుత నీసభాపండితాళి
పద్మమన్నాటి శ్రీహైమవతికిఁబతికి
సత్యనారాయణునకును సంతతంబు. 7.
సీ॥ ఈసర్వమంగళ యీవేశనాస్మే కుఁ
గలసిమెలంగు శోభలుచెలంగ
నీజయలక్ష్మి వినిర్మలాత్మకశౌరి
పెదమెచ్చఁదిరుగు సంపదలఁబొదల
నీమంజువాణి ప్రాణేశువాక్సరణిని
బురణించితిరుగు నబ్బురముదొరల
నీలతకూనవన్నియ వాసినింపంగ
సుమనఃప్రపూర్తులు దమలఁజేయు
గీ॥ నరిదివింతయు నాశ్చర్యమబ్బురంబు
ననుచు హైందవజనము విన్నభినుతింపఁ
బుట్టినింటను నిన్నుఁ జేపట్టినింట
మెలఁగవలెనమ్మ విజయలక్ష్మి సతమ్ము. 8.

41. అడవి సాంబశివ శర్మగారు.

వీరు ఆఱువేలనియోగి బ్రాహ్మణవంశజులు. సాంఖ్యాయనసగోత్రులు. కయికలూరుతాలూకా బొమ్మినంపాడు వాస్తవ్యులు. తండ్రి పాపయ్యగారు. తల్లి సీతమ్మగారు. 1864 సంవత్సరమున జన్మించిరి. ఆంధ్రమత్స్యపురాణ, బిల్వనాథీయ, సాత్రాజితీపరిణయ, శుద్ధాంధ్రమేఘసందేశాది పంచవింశతి ప్రబంధకర్తలు.

మ|| కరుణాపూరిత చిత్తవృత్తులగు మార్కండేయనామాన్వితే
శ్వరుఁడున్ హైమవతీజగజ్జననియున్ సద్భక్తరక్షాధురం
ధరులై హైమవతీసమాఖ్యయగు కన్యన్ సత్యనారాయణున్
వరుఁగావింతురు గాతమంచిత మహైశ్వర్యానురాగాద్యులన్. 1.

శా|| శ్రీవైవాహిక సంచితోజ్జ్వలరస స్ఫీతాశయప్రోన్నమ
ద్భావాంకూరదళద్దరస్మిత మిళత్ప్రత్యగ్రనేత్రాంతవీ
క్షావిన్యాసమునన్ భవానిఁగని హర్షప్రాంచితుండౌ మహా
దేవుండీవుతనివ్వధూవరులకున్ దీర్ఘాయురారోగ్యముల్. 2.

చ|| అవిరళదీప్తిహారతరళాంతర బింబితభర్తృరూపవై
భవపరివీక్షణాంకురిత భావవిజృంభితసాత్త్వికోదయ
ప్రవణతరూపగోపనపరాయణ యైతగమాటికౌతుకో
త్సవయుతయైన హైమవతి దంపతులంగృపఁజూచు గావుతన్. 3.

చ|| పరువఁపురాగజృంభణము పైకొనలోచనకోణదృక్ప్రరం
పరలితకేతరాస్యముల పైనొలయన్ శివయున్ శివుండుని
ర్భరమగుప్రేమనొండొరు శిరంబులనించెడు సేసబ్రాల్వధూ
వరులకొసంగుఁగావుత నభంగురశోభనవైభవంబులన్. 4.

మ॥ తలపైఁ గ్రొవ్విరిప్పూవువాసాగముగాఁ దళ్కొందుబాలేందురే
ఖలలిన్ గుల్కెడుశేఁతవెన్నెలల జోకన్ మందహాసంబురం
జిలుఁగా శంభుకరంబువట్టిన యుమాస్విన్నాంగుళీపల్లవం
బులుగావించెడుఁ గాతదంపతులకున్ భూయిష్ఠసౌఖ్యోన్నతుల్.

ఉ॥ కౌతుకపీఠినున్న తఱిఁ గట్టినపెందెఱవంచు వేళలన్
జాతురియుల్లసిల్లఁగ శశాంక కళాధరుఁజూచువేడ్కను
ద్యోతితరాగకందళులతో నును సిగ్గుపెనంగమించుగా
రీతఁ గళానలోకములుశ్రీలిడి దంపతులన్ భరించుతన్. 6.

ఉ॥ కోర్కెలుప్పతిల్ల మలకూఁతుగళంబునఁ దాళిఁగట్టుచోఁ
దారసమైనగుబ్బకవదాకి చెమర్చుచుఁబుల్కపైకొనన్
సారెకుసారెకున్ వడఁకు చంద్రకళాధరుకేలుఁదమ్మితాఁ
దోరపుశోభనంబిడి వధూవరులం గరుణించుఁగావుతన్ 7.

ఉ॥ లేనెలతాల్పుమారశర లీలపుమాళము సేయుఁగోరిత
తూ్నశరాసనంబునకుఁ జోక్కపుసింగిణి తేఁటికూటువున్
దానలరించలంచమిడుదారి గుడంబును జీరకంబు సం
ధానము సేయునత్తుహిన ధారుణిభృద్వరపుత్రిచొక్కఁపున్
వేనలియివ్వధూవరులవిశ్రుత శోభగులంబొనర్చుతన్. 8.

మ॥ అలరున్ నిక్కము గాఁగ హైమవతి కన్యారత్నమైతద్వరుం
డలఘుశ్రీనిధిసత్యసంకలితమా నారాయణాభిఖ్యతన్
దలఁపన్ శంకరుఁడౌనభేదగతిఁ దద్దాంపత్యమెప్డున్సము
జ్వలమై హైమవతీశశాంక మకుటాంచత్సత్కృపాసంగతిన్. 9

శా॥ శ్రీభాసిల్లఁగ సత్యశంకరవర స్ఫీతానురాగాత్తసౌ
ఖ్యాభోగార్పితచిత్తయైపరిణ యోద్యత్సంప్రమోదాఢ్యయా

భూభృత్పుత్రికరైన హైమవతి యొప్పున్ దాఁగటాక్షించునీ
భూభృత్పుత్రికరైన హైమవతికిన్ భూయిష్ఠకల్యాణముల్. 10.

42. నందగిరి వేంకటప్పారావు పంతులుగారు.

వీరు మధ్వబ్రాహ్మణులు. విశ్వామిత్రసగోత్రులు. ఆశ్వలాయనసూత్రులు. కృష్ణాజిల్లా గుడివాడతాలూకా అంగలూరుగ్రామ నివాసులు. తండ్రి వేంకటనర్సుపంతులుగారు. తల్లి శేషమ్మగారు. క్రీస్తుశకము 1868 సంవత్సరమున జన్మించిరి. ఆంధ్రరామాయణాద్యుత్తర కాండము, శుద్ధాంధ్రభీమసేన విజయము, ఆంధ్రీకృత మేఘసందేశము మొదలగు పంచవింశతి గ్రంథకర్తలు.

శా॥ శ్రీవెల్గొందు వివాహపీఠికపయిన్ సీతావధూటీత్రపా
వ్యావల్గన్నయనాంత వీక్షణ ముహుర్వ్యాపారితాంగంబుతో
భావోత్కంఠప్రహర్షచిత్తుఁడగుచున్ భాసిల్లుశ్రీరాముఁడి
ష్టావాప్తిన్ దయచేసి దంపతుల సౌఖ్యాయత్తులంజేయుతన్. 1.

మ॥ ఒకబోఁటిన్ సురపొన్నతోఁడిలవలీయోగంబునుంబోలిపా
యక వైవాహిక వేది రాఘవునితో నాసీనయ్యైయంగప
ల్లికరోమాంచ కరంజితంబగుచు హాళిందేలు భూపుత్రిభా
వుకముల్గూరిచి యీవధూవరులకెప్డున్ సత్కృపంబ్రోచుతన్ 2.

శా॥ కౌసల్యాసుతహస్త విచ్యుతములైతన్మౌళి పుత్రికాకైశ్యవి
న్యాసంబొంది ఘనాఘనోద్గళితనూత్న ప్రౌఢవర్షోపల
శ్రీసంయుక్తి దిదృక్షుహర్షదములై చెన్నారు మేల్ముత్తెపున్
సేసంబ్రాలాడగూర్చుదంపతులకున్ శ్రేయఃఫలావాప్తులన్ 3.

మ॥ జనకక్ష్మారమణప్రతి శ్రుతసమిత్షాకారిశాలేందుభృ
ద్ధనురుత్ఫాలన శబ్దసంశ్రవణ జాతశ్రీరఘూత్తంస ద

ర్పనకౌతూహల సంచితానన వికాసత్స్మితాసక్రపా
కనదాలోకనముల్ వధూవరులకున్ గాంచుఁగల్యాణముల్ 4.

చ॥ పరిణయహోమవేళఁదనభర్తకరంబున లాజలుంచుచోఁ
బొరిపొరిచెమ్మటందడిసి పుల్కలెసంగవడంకుచుండునా
ధరణిసుతాకరాంగుళి వితానమొసంగెడుగాక మివ్వధూ
వరులకపారసౌఖ్య విభవంబుల నుచ్ఛ్వసితానురాగముల్. 5.

మ॥ స్మరకేళీప్రణయాను సాంత్వన భవిష్యత్పాదసంవాహనా
దరసంసూచకభంగి సప్తపదిసందర్భంబువన్ జానకీ
చరణాబ్జంబనురక్తిపట్టి సనెకల్ సంధించు శ్రీరాఘవే
శ్వరుహస్తంబొసఁగున్ వధూవరులకున్ సౌభాగ్యరాగోన్నతుల్

మ॥ చరణాబ్జంబులఁబ్రాలి యూరుకదళీస్తంభంబులందేలిని
ర్భరనాభీకుహరాను సక్తివిహరింపం జాలిపీనస్తనాం
తరసంలగ్నగతిన్ వయాళిఁగని సీతాగాత్రవల్లీరతిన్
జరితార్థంబగు రామచూపుమహదైశ్వర్యాప్తిఁగావించుతన్ 7.

మ. తనసౌశీల్యము రూపసంపదయు సీతాదేవియీకన్యయం
దొనరంగన్గొని తెల్పరాఘవుఁడు నైజోత్కృష్టసాద్గుణ్యవ
ర్ధనతన్ దద్వరునందుఁజూచితగునీదాంపత్యమంచున్ శుభో
భనలాభంబొడఁగూర్చుదంపతులకున్ భవ్యానుకంపారతిన్. 8.

మ॥ అరయంగన్నియయాను హైమవతితా నాసత్యనారాయణా
ఖ్యరహింపన్ వరుఁడెన్న శంకరుఁడు తత్కల్యాణముం బ్రాంచితా
దరభావంబలరారమెచ్చుచును సీతారామచంద్రుల్ వధూ
వరులన్ గాఢతరానురాగమహదైశ్వర్యాఢ్యులంజేయుతన్. 9.

43. నోరి సీతాకాంత శాస్త్రిగారు.

వీరి నివాసస్థలము ఏలూరు. వెలనాటివైదికులు. ఆపస్తంబసూత్రము. హరిత సగోత్రము. తండ్రి వేంకటశివ శాస్త్రిగారు. తల్లి నరసమాంబ. విభవసంవత్సర జ్యేష్ఠ శుద్ధపాడ్యమి శనివారము జన్మదినము. వీరు వ్యాకరణ శాస్త్రము భాష్యము వఱకును నాటకాలంకార సాహిత్య గ్రంథములను ప్రస్థానత్రయమును జదివినవారు. సంస్కృత కవిత్వమందు దేవీశతశ్లోకియు, నీలకంఠస్తోత్రము మొదలయినవానిని రచించిరి. అనేకులను నాటకాలంకార సాహిత్యవంతులఁగాఁజేసిరి. ఆంధ్రమునందును, ఆంధ్రవ్యాకరణమునందును నిపుణులు. ఏలూరు హైస్కూలులోఁ బదునెనిమిది. సంవత్సరములు సంస్కృత ప్రధానోపాధ్యాయత్వమును బొంది ప్రస్తుతము, ఆంధ్రప్రధానోపాధ్యాయత్వమును అవలంబించినవారు. వీరిదగ్గఱ మెట్రికుక్యులేషను మొదలు కొని యం. ఏ., వఱకును, ఆంధ్ర సంస్కృత భాషలయందునుఁ గృతార్థులయినవారు పలువురు కలరు. శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరాయ బహద్దరు జమీందారువారి యాస్థాన విద్వాంసులలో నొకరు.

శ్లో॥ శ్రీమంత్రిప్రెగడాన్వయాబ్ధిజశశీ శ్రీమాన్ హరౌభక్తి మా
న్మార్కండేయవరప్రసాదకవితా ప్రావీణ్యభూషోజ్వల
స్సాధుశ్లాఘ్యభుజంగరావితి విరాజత్కీర్తిపుంజః ప్రభు
శ్శ్రీరాజాబహదర్ లకంవర జమీందారుర్విజేజీయతే. 1.

శ్లో॥ శ్రీమాన్ వేంకటరామాఖ్యః దిక్షువిఖ్యాతకీర్తిమాన్
వర్ధమన్నాటివంశాబ్ధౌ ప్రాదుర్భూతో హిమాంశువత్. 2.

శ్లో॥ మేధావిశ్రుతశ్సూనో ర్విధిర్ద్రాంపత్యమాతనోత్
రాజపుత్ర్యా హైమవత్యా స్సత్యనారాయణస్యచ. 3.

శ్లో॥ ప్రమాదీచాఖ్యాబ్దాంశరది శుభమాసేనుసహసి
ఋతౌ హేమంతాఖ్యేనిశి బహుళపక్షేశుభఫలే
మాఖాభేపంచమ్యాంశుభద గురువారేపరిణయ
స్తులాలగ్నేశ్లాఘ్యస్సకల సమయజ్ఞైస్సమజని. 4.

శ్లో॥ శ్రీమద్ధైమవతీవధూశ్చ మతిమాఞ్ఛ్రీసత్యనారాయణో
ద్వావేతావనుగుణాకరౌస్మరవధూ సంకాశరూపౌసదా
అన్యోన్యంచవధూవరౌజనదృశాం హర్షానుసంధాయినౌ
దేవబ్రాహ్మణసర్వజంతుషుదయా వంతౌచిరంరాజతాం. 5.

శ్లో॥ యావత్పార్శ్వేచశంభోర్హిమగిరితనయా వార్ధిపుత్రీచవిష్ణోః
వక్షస్యాస్యేచధాతుర్వహతిసురనదీ స్వచ్ఛభంగ్గాంశ్చవాణీ
సూర్యేందూవ్యోమ్నిభాతఃకనక శిఖరవాన్ విద్యతేభూతలేద్రిః
పుత్రైఃపౌత్రైఃప్రపౌత్రైస్సుఖమనుభవతాం దంపతీతావదేతౌ. 6.

శ్లో॥ ఆయుర్యచ్ఛతువిశ్వసృడ్వితరతా దారోగ్యమర్కస్సదా
సామ్రాజ్యంచశచీపతిర్వితరతా దైశ్వర్యమీశోనిశం
ఆభ్యాంశ్రీపతిరేవదిత్సుసుయశ శ్శ్రీదంపతీభ్యాంశ్రియా
న్నీతింసక్రగురూగిరాంప్రకురుతాం నైపుణ్యమబ్జాసనా. 7.

శ్లో॥ తర్కవ్యాకరణాదిశాస్త్రనిపుణా స్సామాదివేదేషువై
విద్వాంసోబహవోదిగంతయశస స్సంగీతశాస్త్రేభృశం
ఉద్వాహేకమలాస్పదేచసకలా రాజ్ఞాసుసమ్మానితా
వాద్యేమల్లకలాసులబ్ధయశస స్సర్వప్రదేశాగతాః. 8.

శ్లో॥ నోర్యన్వయసముద్భూత శ్రీమద్వేంకటశాస్త్రిణః
పుత్రేణసీతాకాంతేన రచితాశ్లోకమాలికా. 9.

44. దువ్వూరి సూర్యనారాయణగారు.

వీరి నివాసస్థలము పిఠాపురము తాలూకాలోని గోరస గ్రామము. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రము. ఆత్రేయ గోత్రము. తండ్రి సుబ్బన్నగారు. తల్లి యంతమాంబగారు. వయస్సు 81 సంవత్సరము. ఆంధ్ర గీర్వాణములయందు సాహిత్యమున్నది. ఉపాధ్యాయోద్యోగము. వీరు రచించిన గ్రంథములు:—ఆంధ్ర గ్రంథములు, 1. సుమతీ చరిత్రము. 2. సుదర్శన నాటకము.

శా॥ శ్రీకళ్యాణమహోత్సవంబున సురశ్చింతామణింబొల్చు కాం
తాకారంబునుదత్కటాక్షచయమున్ హర్షంబు రెట్టింప న
స్తోకప్రౌఢిమదన్నివాసముగఁ దోడ్తోవాత్మనూహించు ల
క్ష్మీకాంతుండుదయార్ద్రదృష్టిఁగనుతన్ శ్రీమద్వధూకాంతులన్.

చ॥ తమమునడంచుచున్ వెలుఁగుఁ దప్పకజూపుచులోకబంధువై
యమరుమహాద్విజుల్ పలికినట్లు గ్రహాళియునీవధూవరో
త్తములవివాహలగ్నమునితాంత శుభప్రదమైతలిర్పఁగా
సుముఖములన్ శుభస్థితుల శోభనదృష్టులఁబొల్చుఁగావుతన్. 2.

చ॥ ముగుదతనంబు వేడుకయుం ముద్దునువాములసొంపునింపనిం
పుగొలుపునీవధూవరుల ముచ్చటమీఱకనుంగొనం బ్రసా
దగరిమధాత్రికిన్ డిగి సదస్యకవీంద్రవచస్సమాకృతిం
దగ ప్రియమాడుశారదనితాంత శుభోన్నతులిచ్చువారికిన్. 3.

చ॥ అలరిముఖాంబుజాతనటదంచిత వేదచతుష్టయంబుతోఁ
జెలువగుబ్రహ్మపీఠమును జెందిపురోహితుఁడైనబ్రాహ్మణుం
డెలమివచించునాశిషము లెల్లవిధిప్రతిభాషితంబులై
పొలిచివధూవరోత్తములఁబొందు తపఃఫలసిద్ధులట్టులన్. 4.

మ॥ ధరణీధవుండు శ్రీయుతుఁ డుదారుఁడు దివ్యమణీంద్రభూషితుం
డురుగుణుఁ డాశ్రితావనుఁ డహో విబుధప్రియుఁ డీభుజంగరా
ణ్ణరపతియిచ్చుదీవనలు నవ్యమహోదయహేతువుల్ వధూ
వరులకు సర్వసంపద లవారణఁ గూర్చు నభీష్టభంగులన్. 5.

చ॥ పరగ నదభ్రశస్తతరభావమునన్ సకలజ్ఞధర్మమున్
సిరుల మెఱుంగునన్ దెలియఁ జెప్ప వె వేంకటరామరాట్ప్రభున్
స్మరదమనావతార మనసన్నుతి యాయతఁ డిచ్చుదీవనల్
గురుహితు లీవధూవరుల కున్వసనాంచల హేమరూప్యముల్. 6.

చ॥ బలమున భాగ్యసంగతిని బ్రాభవసంపద ధర్మవైఖరిన్
గలసుగుణంబులన్ యశముఁ గాంచు నగణ్యులు పెండ్లిచుట్టముల్
చెలిమి వచించు మేలులు ప్రసిద్ధులు చెప్పిన శాస్త్రవిద్యలా
ఢ్యులకు బలెన్ వధూవరుల కున్నతసంపద లిచ్చుఁ గావుతన్. 7.

చ॥ సురభిఘృతంబుతో నితవు సూపుచుఁ విస్సులసేయు మెచ్చునన్
గరము ప్రదక్షిణాగళశిఖా కనకద్యుతిమండలప్రభముల్
మెరయ శిరంబుఁ ద్రిప్పుగతి మించు కృశానుఁ డుదారత న్వధూ
వరులకొసంగుఁ గావుత మపాగబలప్రతిభాయురున్నతుల్. 8.

చ॥ జనకుని లీలశూలిని భుజంగధరుం డగణేశ్వరుండనై
గొనకొని మాను శేలయును కోర్కెబలెన్ బసిమించు లింగమై
ఘనతరపూజలందుఁ గనక ప్రతిగాత్రుఁడు మూషికాశ్వుఁ డీ
యనఘులకీ వధూవరులకాయువు శ్రీయు నొసంగుఁ గావుతన్. 9.

చ॥ ఎలమి నలంకరించిన గజేంద్రుని పైఁ జెలువొంద దంపతుల్
జలజసితాతపత్రమణిజాల ధగద్ధగదృశ్యమానతౌ

చెలితనమారఁబిల్చుసర సీరుహవాసినివీరలంగృపా
లలితకటాక్షమాలలనలంకృతులం దగఁజేయుఁగావుతన్. 10.

చ॥ రతనపుబల్లెరంబుమణిరంజిత దీపికయున్ ఘటించియా
రతులిడుపటఁదద్రుచివిరాజిత మంగళమూర్తిసాత్కృతిన్
జతురవధూమతల్లికలసంగతిఁ బొల్చెడిసర్వమంగళా
సతియు, వధూవరాధ్యులకు శాశ్వతమంగళమిచ్చిప్రోవుతన్. 11

సీ॥ ఎంతకాలముగౌరి యిందుశేఖరుమేన
సగపాలుబాయక సరిమెలంగు
ఎంతకాలముధాత్రి యీప్రాణితతికినా
ధారమైహరికి ముదంబునింపు
ఎంతకాలములక్ష్మి హృదయేశ్వరునురంబుఁ
బ్రమదంబు నిండారఁ బాయకుండు
ఎంతకాలమువాణి హేమగర్భునిఁగూడి
వినుతప్రపంచంబు విస్తరించు

గీ॥ అంతకాలముసౌభాగ్య మతిధిపూజ
వినుతభోగంబుసంతతి తనకునొనర
రమణవేంకటసత్య నారాయణాఖ్య
నరునితో హైమవతి ప్రీతివరలుఁగాత. 12.

45. కాళ్లకూరి నారాయణరావుగారు.

వీరు నియోగి బ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు, భారద్వాజగోత్రులు, వీరి తండ్రిపేరు బంగారురాజుగారు. తల్లిపేరు పూర్ణమాంబగారు. ప్రజోత్పత్తి నామసంవత్సర వైశాఖశుక్ల శుక్రవారము వీరి జన్మదినము. సంగీత సాహిత్యములు రెండును వీరికి వంశానుగతములు. అష్టావధానమువలెనే

శతావధానమును భిన్నకృత్యములతో నిర్వహింపవలెనను పట్టుదలతోఁ జాల పరిశ్రమచేసి, కొంతకాల మవధానములం గావించి బిరుదములువడసి భావ కవితకవధానములు ప్రతిబంధములని యిటీవల విరమించిరి. అనన్యసామాన్య మయిన గ్రంథపఠనముచేత—"గ్రంథపఠన చతురాస్య" లనియు, అసాధారణమయిన యాంధ్రకవిత్వముచేత—"మహాకవి" యనియు బిరుదములం బొందిరి.

ఇప్పటికివీరు, చిత్రాభ్యుదయము, పద్మవ్యూహము, అను రెండునాటకములను; బుద్ధిరాజులు, రాజసుందరి......, పెద్దలనాఁటిముద్దుకథలు, అను నాలుగు చిత్రకావ్యములను; ఢిల్లీసామ్రాజ్యము, జార్జిరాజసూయము అను రెండుచారిత్రములను; రామాయణ రహస్యము, సదండవిదండ వివాదము, అను రెండు విమర్శగ్రంథములను; ప్రకృతకళ్యాణ గీతమువంటి పెక్కుగీతములను, అనేక ప్రహసనములను రచించిరి. మనోరంజనియను విద్యావిషయిక పత్త్రికకు సంపాదకులుగానుండి యనేకవ్యాసములను వ్రాసిరి. సాధారణముగ వీరిగ్రంథము లన్నియు వీరిమాతృష్వసేయులును, సంగీతసాహిత్య సంపన్నులు నగు బుద్ధిరాజు వీరభద్రరావు పంతులవారి కంకితముసేయఁ బడుచుండును.

కళ్యాణగీతము.

ఈశ్వరోద్దేశమై శుభహేతువగుటఁ
బెండ్లియానందకందమై ప్రియముఁగూర్చు
మానవునిజీవితము నందనూనమగుప్ర
కాశమునఁదేజరిలు నట్టికాలమొక్క
పెండ్లిసమయంబె డొంకపై వెలసి, విరిసి,
మిగులనొప్పియుఁదన్నుఁ బ్రేమించువారు
లేక, తనసౌర భంబెల్లనాకసంబు
పాలుగాఁజేసిచేసి యవ్వలఁదనంత

దానె క్రమముగ వాడియుదగ్రవాతఘూ
పాతినిక్షితిఁగూలి మాసెనునడవిమల్లె
బ్రతుకువంటిది శాశ్వతబ్రహ్మచర్య !
యెన్న మానవజీవిత మెపుడుఁబగలె
కాక యపుడప్డు కాఱుచీఁకటులమించు
రేలునగుచుండు, నయ్యాయివేళలందు
సాయపడువారుభర్తకు సతియుఁ, సతికి
భర్తయునుగాక యన్యులెవ్వరునుగారు ;
తలఁపఁగత్తెరకాళ్ల విధంబుగాను
స్త్రీపురుషులిర్వురుం గూడిజీవయాత్ర
సలుపునప్పుడెయెడ నెడసంభవించు
కష్టములుతెగు; సకల సౌఖ్యములుఁగలుగు.
విహితవరధర్మములు కొన్ని విన్నవింతుఁ
బెండ్లికొమరుఁడ! వినవయ్య ! పెండ్లినాడు
చేసినప్రమాణములు నీదుచెంతనున్న
బంధుజనములె కాక దేవతలుకూడ
చేసినప్రమాణములు నీదుచెంతనున్న
నాలకించుచునున్న వార నెడుమాట
మానసంబున నెన్నఁడు మఱవవలదు;
ధర్మపత్ని నినీడగు దాసిగానొ !
బొమ్మగానొ ! కొండొక పనిముట్టుగానొ !
తలఁపఁగాఁబోక, యీశ్వరదత్తమైన
సౌఖ్యపేటికఁగాఁ బోల్చిచక్కఁ దానిఁ
దెఱచుమార్గంబెఱుంగుము ; పరిణయమ్ము
నాటిప్రేమయెప్పటి కప్డునాఁటియట్లె

క్రొత్తదిగనుండఁ గాఁడు మేకోర్కెనైన
మరలనడిగించు కొనకుము; మనసునొచ్చు
హాస్యమెన్నఁడు నాడకుమాజ్ఞ వెట్టఁ
బోకుమూరక యే తిక్కపోడమునట్లు ;
పగటియుపచారములనెల్లఁ బగటితోనె
యస్తమింపఁగనిమ్మొక యమ్మగన్న
బిడ్డయనుమాటయును నీదు ప్రేయసియను
మాటయునుగూడ నెన్నఁడు మఱవకుసుమ!
ముఖ్యమైనసభూ ధర్మములనువినుతు
వినుముకళ్యాణి! ప్రేమించి పెండ్లియాడు
విషమిపుడుమాతి పెండ్లిగావింపఁబడిన
కతనఁ బ్రేమింపవలసిన కఠినధర్మ
మేఱుపడియెను ; గానఁ బ్రాణేశు మొదట
నాత్మఁ బ్రేమింపు ; మన్వాల నతనిఁగూర్చి
చక్కఁగమనంబున విమర్శసలుపుమతఁ
డెంతధారాళముగనున్న నంతమెచ్చు
కొనుము ; నీయెడనతఁడల్కఁగొనఁ బ్రసన్నుఁ
జేసికొనుము క్షమాపణచెప్పి ; యతఁడు
వ్యసనపడునప్పుడుల్లాస పఱపుమెట్లొ
సాధువృత్తిఁజరింపఁ బ్రశంససేయు ;
మతఁడుపోమరియగుచెడ నతిమృదువుగ
మందలింపుము ; నీకొక్క మర్మమెఱుక
సేయునదిమదిజీర్ణము చేసికొనుము ;
ప్రథమమునఁజెలివై, తరువాతగృహిణి
వై, యనలసీడవై, దాదివగుచుఁ బిదపఁ
జతురవస్థలభర్తకు హితమొనర్పు ;

మెప్పొడర్పఁడుఁగాఁ దోఁచువప్పొకల్ల
ముద్దియా! యాతనికి నొక్క ముద్దొసఁగుము.
శతసహస్రయోజన పరిమితినిమించు
ఫలయుముగలట్టి గ్రహరాజములనుభూని
దర్పణంబునఁగాక నేత్రములఁజూడ
నలనుపడనట్టి జీవాణువులనుగూడ
నొక్క చేతనె చేసిన యోమహాత్మ!
యోపరాత్పర! యోచిత్స్వరూప! నీకృ
పావిలోకనంబులు వీరిపైనిఁగురిసి,
యరసి, యైహికజీవనమనెడు నోడ
కొకరుమక్కానుగా మఱియొకరుతెఱఁగ
వెలయఁజేయుము; తమవంశ వృక్షమునకు
నొకరుతల్లివేరుగ, మఱియొకరుపట్టు
గాఁబ్రసాదింపు వీరిపగళ్ళు విస్తృ
తంబులై ప్రత్యవాయశూన్యంబులై, ని
శల్ విచారదూరంబులై సాగఁజేయు;
మాయువున్ సిరిపుత్రపౌత్రాభివృద్ధి
ధీపటిమకీర్తి యివిసమృద్ధిగనొసంగి
ధన్యులనుజేయుమీ శుభదంపతులను
సత్యమేజయమను ధర్మసంగ్రహంబు
స్థిరపడఁగ వేఁడు విజయలక్ష్మిని గ్రహించి
నట్టియోసత్యనారాయణా! జయోస్తు.

46. రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు.

వీరి నివాసము అనంతపురము జిల్లా కల్యాణదుర్గము తాలూకాలోని రాళ్లపల్లి. ప్రకృతము మైసూరు మహారాజావారి కాలేజిలోఁ దెనుఁగు

పండితులు. నందననామ సంవత్సర మాఘశుక్ల సప్తమి జన్మ దినము. ఆంధ్ర రఘువంశము, మీరాబాయి, భార్గవీ పంచవింశతి మొదలయిన గ్రంథములు రచించి యున్నారు.

శా॥ శ్రీలావణ్యమయస్వరూప, మఖిలక్షేమంకరప్రక్రియా
శీలంబప్రతిమానవైభవము, రాశీభూతకారుణ్యల
క్ష్మీలీలావిలసత్సుధాంబునిధి వీచీమాలికామధ్యదో
లాలోలంబిడుఁగాత సంతతముఁ గల్యాణంబులీజంటకున్. 1.

మ॥ సిరులం జిందెడు నెమ్మొగమ్మునఁ గృపాసేకంబుచేఁ జూపులా
స్థిరసంబొల్క నలంతి వెన్నెలకు వన్నెల్వెట్టు లే నవ్వుతోఁ
దరుణాబ్జంబునఁ బాదపల్లవము కందన్నిల్పి చెల్వారు నీ
శ్వరి, యీజంటకొసంగుఁగాతఁ జిరసౌభాగ్యాయురారోగ్యముల్.

చంపకమాలిక.

పారపడిరైనవాల్క తుదఁబుట్టినయొక్క తెనుంగుముక్కకై
బిరబిర నాంగ్లమంత్రము జపించియు ఘంబులు నీఁగుబుద్ధియుం
దలకునుగల్గినట్టి విలథంబగు నీసమయంబునందు, సుం
దరమయిపొల్పుచెల్వ వదనంబునకున్ మసిపూయునట్లు సం
స్కరణము పేరదిక్క గతిగాననిపామర భాషఁదూర్చి తే
నెరుచుల నెల్లెడం జిలుకు నిద్దపుఁదెన్గును రూపుమాపఁగా
దొరకొను పుణ్యపూరుషు లతులైనలరేగుచుఁ గ్రేళ్ళువారు నీ
తరుణమునందు, వేసఁగిని దాపము సైఁపక వాడివత్తలై
సురిగెడుమల్లితీవియకుఁ జొక్కముగా నొకనీలమేఘమం
బరమున లేచితిన్నఁగ హిమాంబులదానము సంగినట్లు తె
మ్మెర సెలబల్మిచే సడలి మిక్కుటమౌ వడిముండ్లకంచె పైఁ

బారిఁబడఁబోవుచున్న కడివోవని క్రొన్నవకంపుఁబూవునం
తరమునఁగందకుండఁగొని తద్దయుఁగూర్మినొసంగనొక్క సుం
దరపురుషుండు దాఁగురులఁ దాల్చెనరీతిని, నిప్పుడేదియో
నైజమునఁ బెండ్లియంచు నొకపేరిడి సత్కవిసూరివర్యులిం
దఱనొకచోటఁ జేరిచి యుదారతసత్కృతిఁ జేసి యాంధ్రవా
క్తరుణికి నెప్పుడేకిపుడు దాఁపురమైనయభాగ్యమంతయున్
నిరతముఁబాపఁబూనితివి ! నీసరివచ్చెడువారినింకఁగొం
దఱసృజియించుఁగాత ! సతతంబును సౌఖ్య చిరాయువుల్ మహా
దరమున నీకునీయుత ! విధాతభుజంగధరాధిరాణ్మణీ ! 3.

సీ॥ కనుసన్న నిలిచిచెప్పి నదిసేయఁగనూరి
వారలండఱును సేవకులుగారె !
యిచ్చకంబులనాడి యిటునటుఁ బెండ్లికా
ర్యములకై తిరుగు మిత్రములునరుదె !
దక్షిణలొసఁగి సంతర్పణంబొనరింపఁ
దినిత్రేఁచిపొగడు బ్రాహ్మణులులేరె !
యాంతరిక్షమునుండి యట్లకెల్లనట్టింటఁ
గల్పవృక్షముదించు కవులుఁగఱవె !

గీ॥ వితరణగుణంబుగలయట్టి విభులకిట్టి
విభవములకేమిగాని, యీ పెండ్లియింట
నిన్నిఁటినిమించు సౌభాగ్యమిదియొకండ
పరఁగెసర్వానురూప దాంపత్యగరిమ. 4.

సీ॥ రాగంబువోలయుఁజేరఁగవచ్చు రవిఁగాంచి
చెలఁగినవ్వేడుతూర్పు చెలివిగనిన
జనులకన్గప్పి చయ్యనఁజెంతఁబొడసూపు
మేఘుంబుతోడి క్రొమ్మెఱుఁగుఁగనివఁ

గడునొద్దికంజేరి కౌఁగిలించి చెలంగు
వేమావితోడి మల్లికనుగనినఁ
జలువలొల్కుచునిండు చందమామనుజేరి
చెలువంబునూపు వెన్నెలనుగనినఁ

గీ॥ గాని నెమ్మోమువంచి, క్రీఁగంటఁబతిని
గాంచుకోర్కెని సిగ్గుసగంబుఁజేయ
నలరుసౌభాగ్యవతిని నీహైమవతిని
గనినయంతటి మోదంబుగలదె మనకు. 5.

సీ॥ పరికించినంతఁజూపఱమనంబుఁగఱంపఁ
జాలినచెలువంపు సౌరునొసఁగెఁ
గవులఁబండితులను గారవింపఁగఁజాలు
సార్థకంబైన యైశ్వర్యమొసఁగె
మనభాషమనదేశమనునట్టి యభిమాన
మననింక నీకులంబునకె యొసఁగెఁ
గులగౌరవంబు లెక్కుడు సేయుమేవివృద్ధి
యలసేర్వఁగాఁ గుతూహలమునొసఁగె

గీ॥ నిన్నుసిరులిచ్చియీజంటచేర్చి కూర్చి
యింకనవిరెండు నిక్కువంబిచ్చితీఱు
నైనవేఁడెదశౌరి దయాంబురాశి
యాయురారోగ్యముల దయసేయుఁగాత ! 6.

సీ॥ సంసారమును సర్వసారంబుగాఁజేయు
నానందములకెల్లనాలవాల
మొండొంటి విడనాడకుండ నెమ్మనములఁ
గట్టివైవఁగఁజాలు గట్టితీఁగ

యెల్లకాలములనొక్కరీతినేఁగంపక
  కడివోక పాలుచు చొక్కఁపుఁబూవు
అనుభవించిన యంత కంతకు సెక్కువై
  రసనుక్కి పాయితోరంపుఁబండు.

సీ|| అప్రమేయమనిర్వాచ్యమనుపమంబు
పారదాంపత్య భద్రమీజంపతులకు
మొలచి, చిగిరించి, పూఁచి, నిస్తులసుఖంబు
లెసఁగఁడగినట్టి సత్ఫలమొసఁగుఁ గాక. 7.

మ|| స్థిరమానొండొరుపైని గూర్మి, పరసాశీల్యంబు, సత్యవ్రతా
చరణంబున్, గడుధర్మసక్తియు, స్వభాషాదేశసంరక్తియుం
బరఁగంగూడిసుఖించుమంత్రముడమొప్పన్, దంద్రికిన్, మామకున్
జిరకీర్తింగలిగింతుకీ విజయలక్ష్మీ సత్యనారాయణుల్. 8.

47. మోచెర్ల హనుమంతరావుగారు.

వీరినివాసస్థలము కాకినాడ. తండ్రి రామచంద్రరావుగారు, తల్లి సీతమ్మగారు. భారద్వాజగోత్రము. ఆపస్తంబసూత్రము. జననము 11 జనవరి 1891 వికృతిసంవత్సరము వీరిచే రచియింపఁబడిన గ్రంథములు:—1 చంద్రహాస నాటకము, 2. పరమానందచరిత్రము. (వచనము) 3. చంద్రవదన.(వచనము) 4. ప్రభావతీ ప్రద్యుమ్నము. (వచనము) 4. మదాలసాచరిత్ర. (వచనము) 6. ఘోషయాత్ర, (నాటకము)

ఉ|| శ్రీయుతవంశగౌరవము శిష్టజన స్తవనీయవర్తనం
బాయతకీర్తి వైభవము, యతిపసంపదయున్ ఘటించిదీ
ర్ఘాయురుదారులై మనుఁడటంచును దీవనలిచ్చిసత్యనా
రాయణమూర్తి హైమవతి హైమవతీ సతిప్రోవుఁగావుతన్. 1.

చ॥ చతురనవార్థకల్పిత విశాలయశోరుచిరంబమోఘమం
చితపదగౌరవాస్పద మశేషజగజ్జన రంజకంబనిం
దితమయిపొల్చు సత్కవుల దివ్యసుధామయవాక్కు నూత్నదం
పతులకు నాయురున్నత శుభప్రతిపాదనమై ఫలించుతన్. 2.

48. సింగుమహంతి పార్థసారధిగారు.

వీరు ప్రకృతమున గౌతమీతీరస్థ రాజమహేంద్ర పురవాసులు. పూర్వకాలమున వంగదేశమునందలి గౌడయను పురమునుండి వెడలి యుత్కలదేశమునఁ బ్రవేశించిన పంచగౌడులలోని యుత్కలశాఖవారు. కళింగరాష్ట్రము ఆంధ్రులకులోఁబడిన దినములలో నీప్రాంతములకు వచ్చిన యుత్కలశాఖలోని శిష్టికరణములు. సామవేదశిష్టులు. వీరి మాతృభాష ఓఢ్రము. చిరకాలమునుండి త్రిలింగదేశమున నివసించుటచే వీరిచే నాంధ్రభాషయును ధారాళముగా వాడఁబడుచున్నది. వీరు కాత్యాయనసూత్రులు. వసిష్ఠగోత్రులు. వీరి జనకతండ్రి సుదర్శనముగారు. జనకతల్లి రాఘువాంబ. దత్తతతండ్రి కుశాలరావుగారు. దత్తతతల్లి సుభద్రాంబ. వీరు 1876వ సంవత్సరమున జన్మించి మదరాసు క్రిష్టియన్ కాలేజిలో ఆంధ్రాంగ్లేయ విద్యల పట్టపరీక్షవఱకు నభ్యసించి గోదావరిజిల్లా రామచంద్రపురము తాలూకా యోగమాంబ పేటలో వీరికారణ గురువులగు శ్రీరాజా వాడ్రేవు రంగనాయకమ్మ జమీందారిణిగారిచే భీద విద్యార్థులకై నెలకొల్పఁబడిన ప్రధానాంగ్లేయ భాషాపాఠశాలయందుఁ జిరకాలము ప్రధానోపాధ్యాయులుగ నుండిరి. శ్రీరాజా వాడ్రేవు విశ్వసుందరరావు జమీందారుగారు, ఈపాఠశాలలోఁ జదివి పేరొందిన వీరిశిష్యులలో నొకరగుటచే మహంతో, పట్నాయకో, రాజగురో, పాత్రో, అనుపౌరుష బిరుదాంకములుగల శిష్టికరణములలో మంత్రికుల పుంగవులగు సింగుమహంతివంశమునఁ బుట్టిన వీరికి రాజగురులను బిరుదు సార్థకమయ్యెడిని. దైవవశమున వీరికి నేత్రానరోధము సంప్రాప్తమయ్యె. గానకళా విశారదులును,

ఉభయభాషాపరిజ్ఞాతలును, ఆంధ్రాంగ్లేయ పద్యగద్య రచనాధుర్యులును, అపూర్వ గణితానధాన కల్పనానిపుణులును, మృత్పాషాణశాస్త్ర విమర్శనాసక్తులును, అగువీరు ప్రస్తుతమాంధ్ర దేశంబునఁగల నానా రాజస్థానముల యందును, సకలపుర కళాశాలలయందును, తమవిద్యా విశేషంబులను వెల్లడించుచు ననేకపతకాదులను, బహుమానంబుగానొందిరి.

సీ॥ ఇరులుజిమ్మెడువట్టి కురులునున్నఁగదువ్వి
చిన్నిగంటల జడచిందులాడ
ముద్దుగుల్కెడుమోము నద్దియాతిలకంబు
పసిఁడిపైరతనము ల్పరచినట్లు
పసిఁడిపావడయంచు పాదంబుపైవ్రాల
నిండుచొక్కాయిపై నీటుదనర
ఆపాదమస్తకం బవిరళంబుగనున్న
కాంచనాభరణముల్ కాంతులీన

గీ॥ చెలులహాస్యంపుపల్కులు చెవినిఁబడఁగ
మొలకనవ్వులు ముఖచంద్రునలరఁజేయు
లీలకెంగేలనాథుని కేలువట్టి
వెడలెహైమవతీకన్య వేదికడకు. 1

గీ॥ పద్మనాభాటిపంశంబు పన్నిమాఁ
జేయవేంకట సత్యనారాయణుండు
రాజకవిభుజంగవిభు గారాబుప్రథమ
పుత్త్రిహైమవతింగొని పాలుపుఁగాంచె. 2

గీ॥ తల్లిదండ్రులదానంబు తాల్మినయవి
వేకమాన్యతాగరిమ హృద్వీధిఁదలఁచి

పట్టిరో! పుట్టినింటికి మెట్టినింటి
కీలఁతుకంబు పెంపొందుచు నింపులొలుక
"వద్దు" "మన్నా" యనకెపుడు వరలుమమ్మ. 3.

49. శేట్లూరి రాఘవఅయ్యంగారు.

వీరి నివాసస్థలము ప్రకృతమున గోదావరీ తీరమందలి నరసాపురము. వీరు విశిష్టాద్వైతమతస్థులు. సామవేదులు. ద్రాహ్యాయణసూత్రులు. భారద్వాజగోత్రులు. తండ్రి వెంకటాచార్యులుగారు. తల్లి వెంకటనరసమ్మగారు. వీరు సామవేదమునను, పూర్వోత్తరమీమాంసలయందును నిరుపమానపాండితీపరిపూర్ణులును, గోదావరీ తీరమందలి బూరుగపల్లియను గ్రామమున నివసించి కీర్తిశేషులయిన శేట్లూరి స్వామినాథాచార్యులవారి కనిష్ఠభ్రాతృపుత్త్రిలు. నాలాయిర ప్రబంధవేత్తలును ద్రావిడవేద విదులును, రిటైర్డుడెప్యూటీ సూపరింటెండెంటును వీరి తండ్రియగు కీర్తిశేషులయిన శేట్లూరి వేంకటాచార్యులవారు ఈనరసాపురమ్మున నివాసముచేసి తమపుత్త్రికలకు నాంగ్లభాషాభ్యాసము జేయించుచుండ వీరికి దేశభాషయగు నాంధ్రంబున విశేషాభిమానము గలిగి ప్రాచీన కవికృతగ్రంథములను స్వంతముగనే జదువుకొనుచు సందిగ్ధస్థలములఁ దండ్రిగారి యొద్దఁదెలిసికొనుచు నాభాషయందుఁ బ్రౌఢిమను సంపాదించి తత్సహాయకారిగ గీర్వాణభాషనుగూడ నభ్యసించి, ఆంధ్రభాషను మృదుమధురశైలిని గవిత్వమును జెప్పఁదొడంగిరి. ఇంతియగాక, ఆంగ్లభాషను స్కూలుఫైనలు పరీక్షలోఁదేరి వీరు ఉత్తీర్ణతాపత్రమును సంపాదించుకొనుటకుఁ గొన్నిపాఠములయందు పరీక్షనిచ్చు నిమిత్తము స్కూలుఫైనలు క్లాసునఁ జదువుచుండిరి. వికృతిసంవత్సర కార్తికబహుళ అష్టమీగురువారము వీరి జన్మదినము. వీరురచించిన గ్రంథములు:—1. సుశీల, 2. నృహింహనిర్యాణము (మిత్రస్మృతి) 3 సత్యవతి, 4. మఱియుంగొన్ని చాటువులు.

శా॥ శ్రీవాణీపతిపార్వతీ పతియును శ్రీలొప్పఁదన్ గొల్వఁగా
నేవేళం బ్రియమారనారదుఁడు దానింపారసద్భక్తిచేఁ

“ గావన్ రాఁగదవే” యటంచు సతమున్ గానంబునుస్సేయఁగా
వేవాత్సల్యముఁ జూపునట్టి హరిసంప్రీతిక్ష్మమున్ బ్రోవుతన్. 1.

చ|| సరసిరుహాసనుండు నుడిచానయు వెన్నుఁడు శ్రీవెలందియున్
హరుఁడు,నుమావధూటియుఁ, జిరాయువు విద్యయు భోగభాగ్య
సిరులు, శుభంబులిచ్చి కృపచేఁదనరారు కటాక్షవీక్షలన్ [మల్
గరము బహూకరించెదరు గావుత! నీమిధునంబు నెప్పుడున్. 2.

ఉ|| పాయని భక్తితో హృదయ వారిజమందు మునీంద్రులెల్లవా
రేయనఘున్నజింతు రతఁడీప్సితదాయి, రమావిభుండునా
రాయణదేవుఁడిమ్మెయిఁ జిరాయు రభీష్టములిచ్చి “ సత్యనా
రాయణమూర్తి హైమవతులన్” గృపనెప్పుడు సాకుఁగావుతన్ 3.

చ|| సిరియును, నాయువున్ , దయము, శీలము, దేహపటుత్వసంప
సరసతఁ వాగ్విశేషమును, సాధులయందనురక్తి, వైదుషీ [దల్
గరిమము, ధర్మవాంఛయును, గారసమార నొసంగి యీవధూ
వరులను బ్రోవుతన్ హరికృపాకలశోదధి సర్వకాలమున్. 4.

గీ|| అమృతకణము సుధానిధికర్పణమను
నటులసత్యనారాయణ హైమవతులి
రువురఁ బ్రేమమీఱఁగ నీతరుణమునను మ
డీయపద్యంబులఁగొనఁ బ్రార్థించువాఁడ. 5.

50. గాడేపల్లి సూర్యనారాయణశర్మగారు.

వీరి కాపురస్థలము గోదావరిజిల్లాయందలి పీఠికాపురము. వికృతి సంవత్సర ఫాల్గుణ బహుళసప్తమి జననదినము. ఆపస్తంబసూత్రులు. భారద్వాజసగోత్రులు. తండ్రి వేంకటశాస్త్రిగారు. తాత తండ్రుల నాటినుండి పీఠికా

పుర సంస్థానాధిపతుల ముఖ్యాశ్రితులు. ఆంగ్లాగ్రములయందుఁ బ్రవేశము కలవారు. వీరిచే రచింపఁబడిన గ్రంథములు:—1. పాశుపతార్జున నాటకము, 2, సైంధవార్జున నాటకము, 3. లీలావతీ నాటకము, 4. దురాశా విలాస నాటకము. మానిని (నవల) మానసింహ (నవల) మొదలగునవి.

శా॥ శ్రీకాంతామణిపై విరాజిలెడిసత్ప్రేమం బ్రదీపించితా
లోకారాధ్యుఁడెయయ్యుఁ వక్షమునవాలో లచ్ఛకోరాక్షిను
ద్రేకంబందుమనోజకేళి లడఁపన్ దీప్యద్గతిన్నిల్పునా
వైకుంఠప్రభుఁడీ వధూవరుల సౌభాగ్యోన్నతిన్ బ్రోచుతన్ 1.

చ॥ హిమగిరికన్యకై యెడద నెక్కొను మొక్కల పున్మనోజతా
పమునకుఁదాళలేకసగ బాలుశరీరమొసంగి వైచిమూ
ర్థమునసుధాకరున్నిలిపి తాండవముంబచరించు శంకరుం
డమలమనోనురాగ ముదితాత్ములఁజేయుతఁ బెండ్లిబిడ్డలన్. 2.

చ॥ చదువువివేకమున్ మృదురసగ్రహణంబు వహింపఁగాశరం
బధిమొకఁడేలచాలునని యాదినతానలు మోములన్ ముదం
బొదవసృజించుకొన్నను మహోన్నతి నందఁగలేకవిద్యనా
ముదితనెపెండ్లియాడువిధి బ్రోచువధూవరులం గృహార్ద్రతన్. 3.

మ॥ పలుభాషాగత రూపముల్గనియు నెప్పట్లన్ దెనుంగందస
ల్లలితాలంకృతరైయి బుధాంధ్రరసనల్ బ్రాపించిదీప్తాత్మతన్
లలినగ్రామ్యమదేదో గ్రామ్యమది యేలాదూష్యమో చెప్పనా
విలసద్వీణియుఁ బూనివాణియొసఁగున్ విద్యాప్రసంగంబులన్. 4.

సీ॥ దేశాభిమానుల యాశాప్రపంచంబుఁ
బ్రస్తరింపఁగఁ జేయు ప్రబలశక్తి
ప్రత్యక్షదైవంబు ప్రభువంచుబోధించి
రాజభక్తినొసంగు రంజితోక్తి

ఘనదురాచారంబు మొనసినిర్మూలించి
శిష్టసంగతినిచ్చు స్పష్టయుక్తి
స్వార్థపరత్వాది సర్వదూష్యగుణాళిఁ
గసిమసంగెడి విచ్చుకత్తిరక్తి

తే|| సాంప్రదాయానుగతమైన సకలసుగుణ
సంపదవిజృంభణ మొనర్చుసజ్జనప్ర
సక్తిగలిగించునూత నోత్సాహశక్తి
వరలఁజేయుదంపతుల సంపదలఁబొంల. 5.

మ|| కరుణామూర్తులు వేదపారగులు నిష్కామ్యప్రకాండుల్ పరా
త్పరతత్వార్థవిచారనైక మతులద్వైతుల్మితాహారులున్
స్థిరసంకల్పులుసన్మునీశ్వరు లవిచ్ఛిన్నాతిమోదంబునం
బరిపూర్ణాయువశేషసంపదలు సంప్రాప్తింపదీవించుతన్. 6.

ఉ|| ఏమతమందు నేని జను లెంతురు దేవుఁడొకండయంచు నా
నామతమాతయైయెలగు సనాతనమా మన సన్మతంబునన్
గామితముల్పొనర్చుటకుఁ గాసురలెందఱు నున్న భర్తయే
కామినికొక్కదైవతముగా భజియింప ననుగ్రహించుతన్. 7.

మ|| పతియేదైవమటంచు నెల్లపుడుసద్భావంబు తోఁదన్ను సం
తతభక్తిన్ భజియించు దిత్కుజనుసీతా కాంతలాలించిని
శ్రుతమాప్రేమఁ దదేక పత్నిగఁ గటాక్షించుంగదా, రాముఁడీ
క్షితినీపెండ్లికుమారు నభ్యుదయదాశీర్వాదముల్ జేయుతన్. 8.

గీ|| ఆయురారోగ్య సంపదలతిశయిల్ల
ఘనతరాన్యోన్యరాగంబు బెనఁగొనంగఁ
బ్రబలుతిఁజేయు గాడేపల్లివంశజనిత
సూర్యనారాయణాఖ్యుఁడు సాంపుమీఱ. 9.

51. దామరాజు శోభనాచలముగారు.

వీరి నివాసము కృష్ణాగౌతమీ మధ్యప్రదేశంబగు వెలనాటి సీమలో నేలూరను గ్రామమునకు సమీపంబగు జాలపురము (జాలిపూడి) ఆఱువేల నియోగిబ్రాహ్మణులు. ఆంధ్రులు. యజుశ్శాఖ. అపస్తంబసూత్రము. శ్రీవత్ససగోత్రము. పంచార్షేయము తండ్రి వెంకట్రామయ్యగారు. తల్లి వెంకమ్మ. జననము దుర్మతినామసంవత్సర వైశాఖ బ॥ పాడ్యమీ శనివారము. (1861సంవత్సరము మే25వ తేది) వీరు మొదట పెదతండ్రి గారియొద్ద భారత భాగవత రామాయణాది సద్గ్రంథములును, నిఘంటువులును సంతృణముగఁ జదివిరి. వీరు చర్చిమిషనరీసొసైటీవారి ప్రయిమరీ పాఠశాలలలోఁ బ్రధానోపాధ్యాయులుగను హైస్కూలునందు, ఆంధ్రసహాయోపాధ్యాయులుగను, సుమారు ముప్పది సంవత్సరములనుండి పనిచేయుచుండిరి. మఱియు వీరు శ్రీ రాజామంత్రిప్రెగడభుజంగరాయ బహద్దరు జమీందారువారి యాస్థానమునందు, ఆంధ్రపండితులుగనున్నవారు. వీరి వంశకర్తలలోని మూలపురుషులలో వీరు పండ్రెండవ తరములోనివారు. వీరిలో తొమ్మిదవ తరములోనివారగు "జాలిపూడి వెంకు" అనువారు, తమయిష్టదైవమగు శ్రీమదన గోపాలస్వామివారికి కృతియిచ్చి "అంబరీష చరిత్ర" మనునొక ప్రబంధమును రచించిరి. ఈతరములోని వారగు "లక్ష్మణదాసు" అనువారు మల్కాపురము (పాలగూడెము) లోని శ్రీసీతారామస్వామివారికి కృతియిచ్చి బృందావన విహారమనునొక శృంగార ప్రబంధమును రచించిరి. వీరిలో నాల్గవ తరమువారగు "విరూపాక్షుఁ" డనువారు పార్వతీ పరమేశ్వరులకుఁ గృతియిచ్చి బ్రహ్మకైవర్త పురాణమునందలి శ్రీశతానంద మహర్షి చరిత్రమను నొకమహా ప్రబంధమును, సావిత్రీ చరిత్రమను నొకమహాకావ్యమును రచించిరి. ఇక్కడివి పితామహులలోని కొందఱు దేశపాండ్యాగిరి (ఇప్పటికలెక్టర్ల పనివంటి) వహోదాను సంపాదించిరి. వీరి పెద్దలుపౌరాణికులు. వీరు సుందరీ విలాసమను నొకప్రబంధమును, బాణలింగేశ శతకమును రచించిరి. పద్ధతినియోగమును స్థాపించిన

శ్రీనందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితులవారి శిష్యులును వేదవేదాంగాది షట్కర్మ నిరతులును, వీరి మేనమామలునునగు బ్రహ్మశ్రీ మల్లిపూడి భీమేశ్వర శాస్త్రిగారియొద్ద కొంతకాలము వీరు వైదికవిద్యను గూడ గ్రహించిరి. తరిగొండ వెంగమాంబచే రచింపఁబడిన "రాజయోగసారం" బను వేదాంత గ్రంథమునకు శ్రుతిస్మృతి పురాణేతిహాసో దాహరణములుగ విపులముగఁ దెలుఁగున పదవిభాగ టీకాతాత్పర్యములు వ్రాసిరి.

ఉ॥ మానితమంగళప్రదు లుమారమణుల్ నిరతంబు నాయువున్
ధీనిధిభాగ్యముల్ వెలయఁ దేజములం బొనరించి మించు క
ల్యాణముఁ గూర్చి దంపతు లహర్నిశ సౌఖ్యములందునట్టుగా
బూనిభరించి సద్దయను బోషణ సేతురు గాత మేలుఁగన్. 1.

మ॥ ఇనుఁడుం జంద్రుఁడు తారలాశలును నాయింద్రుండు దిక్పాలురున్
మునులున్ దివ్యులు భవ్యభూతచయమున్ భోగుల్ నరుల్ కిన్నరుల్
ఘనగంధర్వులు నెల్లకాలమును సౌఖ్యంబిచ్చి యీసత్యమూ
ర్తిని శ్రీహైమవతిం గృపామతిని వృద్ధిం జెందఁగాపాడుతన్. 2.

చ॥ సకలకళావిశాలు రయి సన్నుతిఁ గన్న మహాకవీంద్రులుం
బ్రకటశ్రుతిస్మృతుల్ దెలియుపండిత వర్గము బంధులోక లౌ
కికశిశువృద్ధులు న్నృపులు కీర్తిదమై వెలయంగఁ జల్లు నా
యకలుషమైన సేసలిడు నాయువునూర్ల వధూవరద్వయిన్. 3.

52. వడ్డమాని సుబ్బావధానికవిగారు.

వీరి నివాసస్థలము మొదట విజయనగర సమీపమందున్న శ్రీరామపురాగ్రహారము. ప్రస్తుతము కాకినాడ. వాధూలగోత్రము. ఆపస్తంబసూత్రము. ద్రావిడవైదికులు. తండ్రి సుబ్బారాయఁడుగారు. తల్లి సూరాంబ. స్వభాను

సంవత్సర కార్తికశుక్ల చతుర్థి జన్మదినము. సవ్యాకరణముగ సంస్కృతాంధ్రభాషలనేర్చియుండిరి. ఈరెండుభాషలయందుఁ గవిత్వము చెప్పఁగలరు. ఆంధ్రభాషను సుపుత్రోదయంబను గ్రంథమొకదానిని రచించియుండిరి. అనేక స్థలములలో, అష్టావధాన నేత్రావధానములను జేసియుండిరి. ఈశాస్త్రాభ్యాసమునకు ముందుగా కృష్ణయజుర్వేదము ఘనాంత మభ్యసించి శ్రీఉర్లాముసంస్థానమందుఁ బరీక్షనిచ్చియుండిరి.

మ॥ దివిజుల్ చెంతను నిల్చికొల్వ రజతాద్రిస్థాయిమందారపు
ష్పవనంబందు వసించు స్త్రీపురుషరూపంబాదటందుల్యరూ
పవయోవేషుల కీవధూవరులకున్ భద్రాళికిన్ మూలమౌ
నవినాభావము నిచ్చుచున్మతియు దీర్ఘాయుష్యముంగూర్చుతన్. 1.

చ॥ పసుపును బూసియాపసుపుపైరహిఁగస్తురి బొట్టునుంచఁగా
నసితమిళింద యుక్తమగు నంబురుహంబన నొప్పుచుంగృపా
రసభరితంబునై శుభవరంబుల భక్తులకిచ్చునట్టియ
ద్రిసుతవరాస్య మీవధువు దీర్ఘసుమంగలిఁజేసికావుతన్. 2.

చ॥ అమృతము నభ్రకుంజరము నశ్వమునున్ భిషజున్ సుధాకరున్
గమలను గామధేనువును గల్పమహీజముఁగన్నపాలసం
ద్రమిచటఁబెండ్లియాడికొను దంపతుల న్వరపుత్రపౌత్రపా
త్రములుగఁజేసి ప్రోవుతనితాంతదయన్ భువిశాశ్వతంబుగన్. 3.

ఉ॥ ఏయొలనాగయబ్ధిజని యుంచెనొ యేయొలనాగకోరినా
రాయణుభర్తగాఁగొనెనొ యంబురుహచ్ఛదదీర్ఘనేత్రయా
నాయొలనాగలచ్చి శుభహైమవతీ యుతుఁడైన సత్యనా
రాయణుగేహసీమ నభిరామముగా నవయుంబునిల్పుతన్. 4.

సీ॥ జనకుఁడొసంగిన సరిక్రొత్తచీరను
　　గన్నులకింపొప్పఁగాధరించి
జనని యొసంగిన చాయపసపుఁజీర
　　యంచునమూట బిగించికట్టి
తనతోడనాడెడు తలిరుబోండ్లొసఁగిన
　　తాంబూలములను జేతను ధరించి
యిరుగుపొరుగు వారలిచ్చిన కుంకుమ
　　సేకరించి మఱొక్క చేతఁబట్టి

గీ॥ యింపుగానత్త వారింటికేగుపాటి
కన్నిభాగ్యమ్ములున్నను హైమవతికి
ముద్దుమాటలఁబల్కు తమ్ముండొకండు
కూడనేతెంచు భాగ్యమ్ముగూడుగాత!

53. పెమ్మరాజు సత్యనారాయణమూర్తిగారు.

వీరు గోదావరిజిల్లాలోని పీఠికాపుర సమీప చెందుర్తిగ్రామవాసులు. ఆయువేలనియోగులు. పేరరాజపౌత్రులు. రమణాంబికా వేంకటరాజామాత్య పుత్త్రులు. ఆపస్తంబసూత్రులు. భారద్వాజగోత్రులు. సంస్కృతాంధ్రాంగ్ల కవిమిత్రులు. వేదాంతాగమ పవిత్రులు. గానకళాస్తోత్ర పాత్రులు. భాగవత చారిత్రులు. చెందుర్తికరిణీక వ్యాపారము గలవారు. స్వశక్తిచే గ్రంథ రాజములంజదివి సంస్కృతాంధ్ర సాహిత్యములను సంపాదించుకొనినవారు. ఆశుధారను గవిత్వముఁజెప్పు నేర్పునుగలవారు. ఏతద్గ్రామ వాసులును, ప్రస్తుత మేలూరునందు నివసించియున్న బ్ర॥ క్రొత్తపల్లి సుందరరామయ్యగారును, వీరును దమయాశు కవిత్వసుధా ధారను లోకమునఁ బ్రవహింపఁ జేయుటకును, అవధానాదులొనర్చుటకును బ్రయత్నములో నున్నవారు. బ్ర॥ క్రొత్తపల్లి సుందరరామయ్యగారు వీరికి సహావధానులేగాక గురుప్రపత్తిలోని

వారు. వీరు సర్వప్రపంచమును యోగాభ్యాసముచేతను, కొందఱి మతమున మెస్మరీజముచేతను, సర్వరోగములను మంత్రోదకముచే బాపుచున్న వారగుటచే క్షణకాలమైన నివాసస్థలమందుండుటకుఁగాని, గ్రంథముల రచించుటకుఁగాని వీలులేక పరోపకారముగ దేశపర్యటన మొనర్చుచు రాజాధిరాజులచే గౌరవింపఁ బడుచున్నవారు.

ఉ॥ శ్రీమదఖండమవ్యయ మచింత్యముసత్య మనంతముంబరం
ధామమమేయ మాదిమము తారకమక్షరము న్సమిద్ధతే
జోమహితమ్ము పూర్ణము విశుద్ధము బ్రహ్మము మూర్తిమంతమై
యోమితిమిద్వధూవరుల నుద్యదశేష శుభావహమ్ముగన్. 1.

క॥ శ్రీమన్మార్కండేయ
స్వామికృపానిరత హితభుజగరాట్కృతమిః
హైమవతీ నారాయణ
మైమహితాద్వైత సచ్చిదానందమగున్. 2.

సీ. హిమవంతుఁడయ్యె మాహేశ్వరి హైమవ
తినిజగల్లయ, పాతకునకొసంగె
జనకుఁడయ్యె నయోనిజన్సీతసర్వజ్ఞ
ధర్మగుణప్రమథునకొసఁగె
బహ్మయయ్యె మహాను భావయోగ్యవిజయ
మునధార్మికాను రాత్మునకొసఁగె
రత్నాకరుండయ్యె రమణిమహాలక్ష్మి
ఘనపుణ్యజన వర్ధనునకొసంగె

గీ॥ విమతిననిహైమవతి సీతవిజయలక్ష్మి
గౌరినాఁడగుకన్య వేంకటునిరాము

సత్యనారాయణుం గూర్చెఁజతురుఁడౌర !
సమ్యగధిగతార్థుఁడు మాభుజంగరావు. 3.

చ॥ అవిరళబంధుమిత్ర సుహృదక్షిచకోర సుధాకరంబునా
త్మవిభవదర్శనాగత జనప్రకటీకృత తారకంబుస
త్కవిబుధమానసాంబుజ వికస్వరభాస్వర భాస్కరంబునై
ప్రవిమలమిమ్మహోత్సవము భాసిలునాశశితారకార్కమై 4.

గీ॥ ఆయురారోగ్య పుత్త్రపౌత్త్రాభివృద్ధి
ధనకనకమణివస్తు వాహనసమృద్ధి
మానితేతోఽధిక శుభసామ్రాజ్యసిద్ధి
వరలుదురుగాతమీ వధూవరులుసతము. 5.

మ॥ మహదామ్నాయగ ధర్మసంపవన ధీమద్వేంకటత్వమ్మునన్
మహనీయప్రతిపాదితార్థ భగవన్మాహాత్మ్య సత్యాపనో
న్మహిమంబూరుహ శబ్దవాచ్యగరి మన్నారాయణుండీతఁడ
న్వహిఁగీర్తింగయికొమ్ము వేంకటసుపూర్వా సత్యనారాయణా. 6

శా॥ నీమాంగళ్యయశో విలాసముమృడానిన్ భిల్లి ! చాముండసా
నీమంజుప్రతిభాప్రభావమజురాణిన్ వాణిమాటయ్యెనా
నీమర్యాదయు లక్ష్మినవ్వయనుమ న్సీతంగుజా ! చాలుశా
శ్రీమద్ధేమవతీసతీ విజయలక్ష్మి ఖ్యాతిపాలింపుమా. 7.

శ్లో॥ ఇతోఽప్యధిక మైశ్వర్య మితోఽప్యధికమంగళం
ఇతోఽప్యధికసౌఖ్యంచ భూయాద్వామనుకూలయోః. 8.

శ్లో॥ మార్కండేయమహేశ్వరః పశుపతిర్యేనార్చిత ప్రత్యహం
యేనానాగతపూజితా భగవతీదుర్గాఖ్యభట్టారికా

యేనుజ్ఞానయుతా బుధాళ్ళికవయః తత్సంఘపోషోధునా
శ్రీమంత్రి పెగడాన్వయో విజయతాం రాజాభుజంగప్రభుః 9.

శ్లో॥ అనఘభుజంగ నృపాలో విశద మతిశ్శోధయత్వఖిలం
ఫణితింస్కలితా భిరమాంకృపయా మమబాలలీలస్య. 10.

54. సూరవరపు పురుషోత్తమావధానికవిగారు.

వీరి నివాసస్థానము కాకినాడతాలూకా సర్పవరము. యజుశ్శాఖ. ఆపస్తంబసూత్రము వాధూలసగోత్రము. తండ్రిసుబ్బరాయఁడుగారు తల్లి వీరభద్రమాంబ. స్వభానుసంవత్సర శ్రావణశుద్ధసప్తమి జననదినము. యజుర్వేదమందును, శిక్షలయందును, ఆంధ్రగీర్వాణ సాహిత్యమందున, షోడశకర్మలయందును, జ్యోతిశ్శాస్త్రమందును, నేత్రావధానాష్టావధానాద్యవధానములయందును ప్రావీణ్యముకలవారు. శ్రీపీఠికాపుర సంస్థానమందు శ్రీరాజావారి సమక్షమందు నేత్రావధానాష్టావధానాద్యవధానములనుజేసి ప్రత్యబ్దసన్మానమును బొందుచున్నవారు. మేడాసుగవర్నరుగారు మొదలైనవారి సమ్ముఖమందు నేతదవధానములను గావించి బహూకరింపఁబడి వారివలన సన్మానపత్రికలను బొందియున్నారు.

మ॥ స్థిరమైయొప్పు దయారసంబలరఁగా శ్రీసత్యనారాయణున్
వరునిన్ హైమవతిన్ వధూతిలకమున్ వాణీరమాపార్వతీ
వరులారోగ్యము నిత్యమైయొసఁగు సద్భాగ్యంబునన్యోన్యవి
స్ఫురితప్రేమము నిచ్చియెల్లపుడు సొంపుల్గుల్కఁగాఁజేయుతన్. 1.

మ॥ క్షణమైనం బ్రియుఁ బాయలేకనిజవక్షః పీఠమందుంచిదో
ర్గుణజాలంబున లచ్చిగాఁగిలిమిషన్ గూఢంబుగాఁగట్టువా
ఫణిరాజన్యశయానుఁడీ వరుమనః పద్మంబునందిన్వధూ
మణినింబాయక యుండునట్లు జనియింపంజేయుతన్సన్మతిన్. 2.

ఉ॥ ఎవ్వతెబూసెఁజందనము నెవ్వతెకన్నులఁ గాటుకుంచెనీ
కెవ్వతెకప్పురంపు విడెమిచ్చెశటంచు వచించుభామతో
నవ్వుచుఁదప్పుసైపుమను నందకుమారుఁడు హెచ్చుప్రేమతో
నివ్వనితాశిరోమణిని నీవరరత్నము బ్రోచుతన్ భువిన్. 3.

మ॥ నగుచుం గేరుచుఁ గౌఁగిలించుకొనుచున్ సఖ్యంబు పెంపొందన
ట్లుగభాషించుచు మోవితేనియరుచుల్ గ్రోలుచున్ స్మరక్రీడలన్
దగురీతింజరియించు దంపతులు రాధామాధవుల్ సుస్థిరం
బుగనీదంపతులన్ దమంతటిమహాభోగాఢ్యులంజేయుతన్. 4.

53. పోచిరాజు సీతారామయ్యగారు.

వీరి నివాసస్థలము గుంటూరు మండలమునఁగల తెనాలి తాలూకా యందలి యీమని గ్రామము. ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రులు. శాండిల్యగోత్రము. తండ్రి లక్ష్మీనారాయణగారు. తల్లి వెంకట సుబ్బమాంబ. పార్థివసంవత్సరాధిక జ్యేష్ఠసితపక్షద్వాదశి జన్మదినము. వీరు చక్కని పాండిత్యముగలవారు. ఆంధ్రకవితా విశారదులు. చంపకోత్పలమాలికా రూపమగు శంకరశతకమును రచించిరి. వీరును మన్నన నరసింహముగారును గలిసి సత్యనిరూపణాది పద్యపూరితములగు వ్యాసములను పత్రికాముఖంబున ననేక పర్యాయములు ప్రకటించిరి.

శా॥ శ్రీమచ్చంద్రకళావతంసుఁ డగజాచిత్తాబ్జమిత్రుండువా
గ్భామాధీశ ముఖామరార్చితుఁడు భక్తత్రాణపారీణుఁడు
ద్దామప్రాభవశాలి సర్వజగదాధారుండు శర్వుండుతా
నోముంగావుత మీవధూవరుల నిత్యోల్లాససంధాతయై. 1.

మ॥ అలకైలాసనగమ్మునందు శశికాంతాశ్మచ్ఛటా నిర్మితో
జ్జ్వలసౌధమ్మున నాథుతో సరసవాచాలీలలం దేలుపై

దళితంపాలలితాంగి శైలసుతనిత్యమ్ముం గృపావీక్షణాం
చలదైమాభుజగక్షితీంద్రతనయా జామాతలన్ బ్రోవుతన్. 2.

సీ॥ సనకాదిగీర్వాణమునిసార్వభౌమసం
 పూజితుండు కృపావిరాజితుండు
కమనీయరత్నసంకలితకోటీరాది
 భూషణుండు త్రిలోకపోషణుండు
తుంగతరంగానుషంగవారాశిని
 కేతనుండు ఖగేంద్రకేతనుండు
కమలాలయాధరారమణీ మణీమనో
 నాయకుండు శుభప్రదాయకుండు

గీ॥ విమలతరనిగమాంత సంవేద్యమూర్తి
సాధువశవర్తి దేవతాచక్రవర్తి
ఘనయశోధనుఁడగు భుజంగక్షితీంద్రు
తనయనల్లునిఁ బ్రేమతో మనుచుఁగాత. ౩.

సీ॥ సరసీరుహముఁగాపురమున్న మృదుగాత్రి
 యలపాలవెల్లి నెయ్యంపుఁబుత్రి
జిలుగుపసిండి దువ్వలువదాలుపురాణి
 శంబరారిని గన్న జలజపాణి
తేములనెడబాపు రామాశిరోమణి
 యద్రినందన కెనయైనతరుణి
అమరాంగనలయూడిగములుగైకొను కాంతి
 తొలిబల్కుగిల్కుటం దెలనెలంత

గీ॥ ధూతనిజభక్తకల్మషతూలజాత
ప్రాకటదయారసోపేత లోకమాత

అమలగుణుఁడగు మాభుజంగావనీంద్రు
కూఁతునకునల్లునకు సిరుల్ గూర్చుఁగాత. 4.

ఉ॥ ఎవ్వనిమోములందు జనియించెఁజతుశ్రుతులద్భుతమ్ముగా
నెవ్వనిచేసృజింపఁబడె నీసచరాచరలోక సంచయం
బెవ్వఁడు తమ్మిగద్దియ నహీనగతిం గొలువుండు దక్షుఁడై
యవ్విధియీవధూవరుల కాయురపత్యసుఖమ్ములిచ్చుతన్ 5.

చ॥ ఎలసినదుగ్ధనీరముల నేర్పరుపంగల వారువమ్మునిం
పలరఁగనెక్కియెల్లెడవిహారమొనర్చువధూటి, మల్లికా
లలితశరీరపద్మజువెలంది, సరస్వతి, సత్కళాకృతిం
జెలఁగుచు నీవధూవరుల జిహ్వలయందు నటించుఁగావుతన్. 6.

క॥ పరిణయమహోత్సవాగత
వరకవి చయరచిత పద్యవారము, గుణభా
సురులీవధూవరులకుం,
గరమభ్యుదయమ్మొనర్చుఁగాతనిరతమున్. 7.

మ॥ సతివైదర్భియు మాధవుండును, శచీచంద్రా స్యయున్ దేవతా
పతియున్ రోహిణియుఁన్ విధుండురతియుంబంచాస్త్రుఁడుంబోలెవా
యతసౌభాగ్యనిరూఢిమై వెలయుఁడీయశ్రాంతమున్మాత్సదం
పతులారా! ధరణీజనుల్ బళిరసేబాసంచుఁగీర్తింపఁగన్ 8.

సీ॥ ఇంద్రనందనవసంతేందుల నిరసించు
సుకుమారులైన పుత్త్రికులుగల్గి
తొలకరిమించు దీపలవంటి నెమ్మేని
చకచకల్ గల సుపుత్రికలుగల్గి

అత్యున్నతమ్ములై యాకాశమంటెడు
విమలసౌవర్ణ సౌధములుగల్గి
భూరినీరదసమాకారమ్ములై మీఱు
రమణీయదంతావళములుగల్గి

గీ॥ కవివరులయందు నిర్వ్యాజకరుణగల్గి
ఆర్తజనరక్షణముగల్గి కీర్తిగల్గి
యెల్లమంగళములు గల్గియుల్లసిల్లుఁడు
నవ్యదంపతులార ! సంభావ్యులార ! 9.

56. మున్నంగి లక్ష్మీనరసింహ శర్మగారు.

వీరి నివాసస్థలము ఏలూరు. జన్మస్థానము కర్నూలుజిల్లాలో వెలకుంట తాలూకా తిమ్మనాయనిపేట. జననకాలము స్వభాను సంవత్సర పుష్యశుద్ధ అష్టమి. తండ్రి వేంకటకృష్ణ శర్మగారు. తల్లితిరుమలాంబ. నియోగివైష్ణవులు మున్నంగివంశము. సోదరులు, ఒకతమ్ముఁడు నొకచెల్లెలు. హారితసగోత్రము. హితకారిణీ వార్తాపత్త్రికాధిపతులు. రచించిన నాటకము "మాధవవర్మ."

సీ॥ శ్రీకరలాలనఁ బ్రియుని నెమ్మదికెక్కి
వెలయుత మీవధూతిలక మెపుడు
వాణీవిభవమునఁ బతికివాదోడుగ
మెలఁగుత మీవధూతిలక మెపుడు
ఈశ్వరి సేవనిజేసు సామేనవ
ర్తిలుఁగాత మీవధూతిలక మెపుడు
ఆయరుంధతిదర్శనాప్తి సత్ప్రథవృత్తిఁ
జెలఁగుత మీవధూతిలక మెపుడు

సీ॥ అనుమునత్కృవు లోసఁగుదీవనలమహిమ
నవనిశాచంద్రతారార్కమగు యశంబు
వెలయఁగా దంపతులనంత విభవములను
నందురుగాత సచ్చిదానందునికృప. 1.

57. వాడపల్లి పట్టాభిరామశర్మగారు.

వీరి నివాసస్థలము కృష్ణాజిల్లా విజయవాడ. (బెజవాడ) ఆఱువేల అద్వైతనియోగులు, ఆపస్తంబసూత్రులు. కౌండిన్యసగోత్రులు. తండ్రి వేంకటరామశర్మగారు. (పూర్వాశ్రమనామము) స్వయంప్రకాశ బ్రహ్మానందాశ్రమ. పరమహంసస్వామివారు. తల్లి అన్నపూర్ణమ్మ. నలసంవత్సరజ్యేష్ఠశుద్ధ త్రయోదశి జననము. ఆంధ్రగీర్వాణ, ఆంగ్లేయ హిందీభాషలయందును వ్యాకరణ విశిష్టంబులగు సాహిత్యములయందును, కవిత్వముల యందును. ప్రవీణులు. వీరు పెక్కుండ్రను అద్వైత సుధానిధులనుగాఁ జేసినవిద్యాగురువులు. వీరును వీరి తండ్రిగారును, ఆంగ్లేయ ప్రభుత్వములోఁ దహస్సీలుదారు పనిపలుకుఁ జేసి పెన్షన్ వేతనమును పొందియున్నారు. ప్రస్తుతము కృష్ణాజిల్లా బెజవాడ సబ్ డివిజన్ స్పెషల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగానున్నారు. వీరు రచించిన గ్రంథములు:—సంస్కృతము:—సోపాధిక బ్రహ్మవిద్యాదర్పణ పూర్వభాగము, ఉత్తరభాగోపన్యాసములు. పరమహంస పరివ్రాజకాచార్యులగు స్వయంప్రకాశ బ్రహ్మానందస్వామి విరచితములు. 2. ఆంధ్రీకృత వృత్తిప్రభాకరనామక ఉత్తరహిందూస్థాన యోగినిశ్చలదాస కృతహిందీ వేదాంత ప్రకరణము. 3. సంస్కృతము, బ్రహ్మానంద ద్వాదశమంజరి. 4. శ్రీకృష్ణస్తవ పంచకములు మూఁడు. 5. మఱియుఁగొన్ని చిల్లరవి.

శ్లో॥ బ్రహ్మవిష్ణుశివాహ్యత్ర జాయాభిస్సహసంగతాః
వధూవరౌసముద్దిశ్య కుర్వంత్వాశీఃపరంపరాః. 1.

శ్లో॥ సభాస్థలసమాసీనా విద్వాంసోయేశుభాశయాః
ఎధూవరావనుగ్రాహ్య కుర్వంత్వాశీఃపరంపరాః. 2.

శ్లో॥ రత్నద్వయమిదంప్రాప్య ఆచంద్రార్కశుభావహాం
చరంతుదంపతీహ్యత్ర లోకాలోకముదేసదా. 3.

నిసర్గత ఏవ ప్రాణి మాత్రమిష్టమభిలాషుకమ్యాఽనిష్టంవ్యుదసిషు చ భవతీతీష్టాఽనిష్టప్రాప్తి పరిహారోపాయ ప్రకాశనైదమ్పర్యేణ భగవానామ్నాయ శ్చాతుర్వర్ణ్యస్య చాతురాశ్రమ్యస్య ప్రభృతివిభాగ ప్రవిభాగభక్తాన్యభ్యుదయ సాధనాని సమష్టివ్యష్టి ఫలాని నానావిధాని విదధదభిదధే. నిశ్శ్రేయస సాధనమప. పునరప్యాథం ప్రత్యగాత్మ పరమాత్మయ థాత్మ్యావబోధం ప్రవిరళేభ్యోఽపిధీరంధరేయేభ్యః " క్రియాహినామ వికల్పనాస్పదం భవతినతు వస్త్విత్యేక రూపమయ్యాఽత్మయాథాత్మ్యమతి లౌకికతయాచ. పరమతమ గహనమూర్తితయా చ, పురుషబుద్ధివైవిధ్యాచ్చ భగవల్లీల వైభవమి వేచిత్ర్యాచే ద్యుక్తయాచ దుష్పరిచ్ఛేదమాపేదేపరః శతరూపతాం. తథాహి. ఆత్మనః కర్తృత్వభోక్తృత్వాదికమాతిష్ఠన్తే తార్కికాః; భోక్తృత్వమేవ తస్య, నపరంకర్తృత్వమపీతిసంగిరన్తే కపిలకమలాస నాద్యనుగామినః. అసతాంవాతా వత్పరేషాంకథాః; ఔపనిషదా ఏవ పరస్పర విలక్షణ నానా విధసిద్ధాంతేషు సమర్పిత సమాదరాః. నచైతేఽర్వాక్ష్వ ఏవ రాద్ధాన్తాధ్వభేదాః; మహర్షీణామేవ తేషుతేషు విశేషేతు వైశేష్యాత్.

తదేవమతితరామగాధం విశ్వపారదృశ్వా నామపిమతివికల్ప కల్పనక్షమ మౌపనిషదమర్థం మీమాంసామాస. నిబబన్ధచ బ్రహ్మమీమాంసా సమాఖ్యయా " అథాతో బ్రహ్మజిజ్ఞాసే " త్యాది చతుర్లక్షణ్యా భగవతో వాసుదేవస్య జ్ఞానావతారః. భగవాన్బాదరాయణ ద్వైపాయనాపర పర్యాయః కృష్ణః పాణశర్యః.

శ్రీమన్నిష్కళంకరాచార్యా యుక్తివాచోయుక్తి ప్రథస్యసు దీర్ఘపాథాశ్చ రమతాత్పర్య మపివితన్త కథాయాన్నిర్విశేషవస్తు పరతయైవాఽవీతపన్ అథా ప్యపాృ ద్వైతవాదసాన్ యుక్తిప్రాయగ్రహ గృహీత విగ్రహతయాశ్శీ శాంకర భాష్యాదేశ్చ శ్రుతిస్మృతి సూత్రాద్యనుసారితయైవావశ్యముప నిబద్ధన పాృఽఽపతి తత్వాచ్చనైతారతాఽపృతీవతరామ రాజితాఽద్వైతవాదః.

58. మంగిపూడి వేంకటశర్మగారు.

క॥ కల్యాణగుణాఢ్యుఁడుశ్రీ
కల్యాణీహృదయకమలకమలాప్తుండీ
కల్యాణదంపతులకుం
గల్యాణము లిచ్చుఁగాతకలకాలంబున్. 1.

చ॥ ఉరుతరవిద్యలందొకరికొక్కరు తక్కువకాకసద్గుణో
త్కరమునఁదీసి పోకకుతుకం బలరారఁగజీవయాత్రనొం
డొరులకుఁదోడుచూపుమను నొద్దిక సెల్లరుమెచ్చఁగాఁబర
స్పరపరమాను రాగమున వర్ధిలుచుందురుగాత దంపతుల్. 2.

గీ॥ ఆదిదేవుండు సజ్జనాహ్లాదపరుఁడు
సత్కృపాకరుఁడీ నూత్నదంపతులకుఁ
బ్రాభవసమృద్ధి పుత్రపౌత్రాభివృద్ధి
ఆయురారోగ్య సంసిద్ధిఁజేయుఁగాత 3.

59. మిన్నకంటి గురునాథకవిగారు.

వీరి నివాసస్థలము నర్సారావుపేట తాలూకా ఏరుమారు. ఆఱువేల నియోగి బ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. శ్రీవత్సగోత్రులు. తండ్రి వేంకటలక్ష్మయ్యగారు. తల్లిసుబ్బమాంబగారు. జన్మదినము హేమలంబినామసంవత్సర

చైత్రశుద్ధనవమి. వీరు శ్రీపోత్రరాజు విశ్వనాథకవిగారితోఁగలిసి జంటకవులై "గురువిశ్వనాథకవులు" అనునామమున విద్యావినయుల విమర్శనలు ప్రాయుచుండురు. వీరు రచించిన గ్రంథములు:—1. అంబరీషోపాఖ్యానము, 2. దశరథరామశతకము, 3. ప్రహ్లాదచరిత్రము, 4. చాటుపద్యములు.

సీ॥ సర్వంసహా భారదుర్వహాచణుఁడైన
 శేషాహిరాజువ్వాని సెజ్జయయ్యె
 రేఁబవల్ నిజదీప్తిచేఁ బ్రజ్వరిలసేయు
 శశిసూర్యులెవని వీక్షణయుగంబు
 అఖిలపాపక్షయంబై సురస్తుత్యయౌ
 స్వర్ణదిగనె నేని చరణయుగము
 భూతసంతాననిర్మాత యౌధాతను
 బుట్టించె నెవ్వానిబొడ్డుఁదమ్మి

గీ॥ అట్టిలక్ష్మీసమేతుదయాలవాలు
 భక్తజనకల్పభూరుహుఁబద్మనాభుఁ
 బ్రస్తుతియొనర్తు నీవధూవరులధాత్రి
 మించియభివృద్ధిఁగాంచి రక్షించుకొఱకు. 1.

సీ॥ ఏదంపతులు జగదీశ్వరత్వంబుచే
 జననీజనకులై ప్రశస్తిఁగనిరి
 ఏజంటకల్యాణమెల్లవారికి మార్గ
 దర్శినియై ప్రమోదంబొసంగు
 నేవధూయుగ్మమ భీష్టమ్ములంగూర్చి
 లెంకలనెందుఁబాలించుచుండు
 నేజంపతులు యశోభ్రాజిష్ణులైయాది
 దంపతులను పేరఁదనరుచుండు

గీ॥ తట్టిశ్రీశాంకరీ శంకరాభిధాన
మూర్తులు సుఖంబు సద్దయానూర్తిఁ జూపి
హైమవతి సత్యనారాయణాఖ్యదంప
తులనురక్షింత్రుగాత మేల్వేలయఁ జేసి. 2.

చ॥ పదుగురి నోళ్లలోఁ బడుట పాడియె సర్వము సృష్టిఁ జేయు నా
కుఁదరుణి వైయనంగఁ దనకుంధము సృష్టికి ముఖ్యమాటగా
శదివిహితంబు నాముఖము నాకృతి దెల్పుద చిత్తశుద్ధియుం
చుదృహిణుఁ దేర్చు వాణిదయఁ జూచు వధూవరులన్ని తాంతమున్ 8.

మ॥ వనరాశిన్ జననంబునందినపుడే వైకుంఠుఁడా దేవతా
జనమధ్యంబుననుండి తన్గనఁగఁ దా స్వాంతమ్మునన్ వాని రూ
పున కబ్బమ్మును జెంది లజ్జమెయి మోమున్వంచి వేయోరగం
టని జేచ్చున్ హరిమెచ్చఁ దెల్పుసిరి వేడ్కన్ గూర్పుతన్ సంపదల్ 4.

60. పోతరాజు విశ్వనాధకవిగారు.

సీ॥ ఎవని కీర్తికి నోడి హిమవత్కుధరం
బనయమ్ముఁ గరఁగినీ రౌచునుండు
నెవని దాతృత కోడి నవవారి ధరములు
వర్షించి వెల్వెలబాఱుచుండు
నెవని రూపున కోడి చివురుఁ గైదువు జోదు
బ్రతుకెల్ల నీరుగా వతనుఁడయ్యె
నెవని కాంతికి నోడి హిమభానుఁ డెదగుంది
బహుళపక్షక్షీణ భానుఁడయ్యె
॥ నట్టిశ్రీమద్భుజంగ భూపాగ్రయాయి
కూఁతు నర్పించె నీనాఁడు కూకుదుఁడను

యశముఁ గాంచి సత్యనారాయణార్య
బాలుఁ బ్రేమించి సౌఖ్యంబుఁ బడయుమయ్య. 1.

61. మన్నవ నరసింహము గారు.

వీరినివాసస్థలము గుంటూరుమండలమునందలి మన్నవ. ఆఱువేలనియోగిబ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. గౌతమ గోత్రులు. తండ్రి బుచ్చిరాజుగారు. తల్లి పున్నమాంబ. యువసంవత్సర మాఘబహుళసప్తమి జన్మదినము. ఆంధ్రభాషయందుఁ గవిత్వము నల్లునేర్పుగలదు. మన్నవగ్రామమణీయగారు. వీరు రచించిన గ్రంథములు:—దేవస్థానముల దురవస్థను దెల్పుగద్యరూపకమయిన 1. పతనీయము. అను పేరుగల గ్రంథము. పోచిరాజు సీతారామ కవిగారితో కలిసిరచించిన, 2. సత్యనిరూపణము, చాలభాగము ముగింపునకు వచ్చిన 3. కవిజనోల్లాసము, అను ప్రబంధము. కొన్ని చిల్లరపి.

ఉ|| శ్రీనగజాధినాథుఁడు విశేషకృపాకర మూర్తిపావనస
న్మానసవీధుల న్మెలఁగు మాన్యచరిత్రుఁడు చంద్రమౌళిపం
చాననయోగి భక్తజన తామరభూజము మాభుజంగభూ
జానికభీష్ట సంపదలొసంగియ భంగురలీలఁ బ్రోవుతన్. 1.

ఉ|| ఏలుచుయుందురా కొమిరెకిర్యోడఁ బెండిలిసేతురన్నఁదా
నేలకొచూపుమంచు వచియించుచు మత్కవితాకుమారిగ
న్గోలొనరించుచుండ నిటకుంగొనివచ్చితినో భుజంగభూ
పాలక ! దీనిపల్కు చెలువమ్మొకయించుక యాలకింపుమా. 2.

మ|| పలుకుల్ ముద్దియమీటు వీణెపలుకుల్ పాటింపకేనాల్గుశా
ములవేదమ్ముల నొక్కతూరి పఠనమ్ము న్సల్పనవ్వీణెపా

టలకన్నన్ నిగమధ్వనుల్ చెలఁగియుండవే నవ్యశబ్దావళియా
జలజాతాసనుఁడే వ్యధూవరుల నిద్ధ్యల్ మెచ్చి రక్షించుతన్. 3.

సీ|| కవితా వధూటినీ భవనమందునఁ గ్రొడఁ
గావించెననఁగవుల్ గడలుకొనఁగఁ
గలిమియుల్లా లిటఁగడలకనిల్వెనో,
యన, ధనికవ్రజంబధిగమింప
భాషాలతాంగినీ ప్రాపుఁగోరినదన
విద్వజ్జనశ్రేణి విందులంద
వేదముల్ మూర్తీభవించి నీయిలుశేర
ననభూసురావళి పనరుచుండఁ

గీ|| బరిణయమ్మందు నీవధూవరులవిరులఁ
జేల్చిదీర్ఘాయువొసఁగి మూర్తిత్రయమ్ము
రక్షణమొనర్చుఁగాతనిరంతరమ్ము
నంగభవదివ్యరూప! భుజంగభూప! 4.

సీ|| కోలనిలోపలఁ దగుల్కొనిస్రుక్కురాయంచ
మానసముకు జేరిమనినయట్లు
తుమ్మకొమ్ములఁ జిక్కిదుఃఖించుతుమ్మెద
పుష్పకుస్రూన్ కడఁజేరి పొదలినట్లు
లల్లుచేకూరకయగ డొందులతకూన
పున్నాగమును జుట్టికొన్నయట్లు
దప్పిచేఁగుందుచాతక విహంగమ్ముతో
లకరిచినుకులలో మెలంగినట్లు

గీ॥ తగినపోషణలేక దుర్దశవహించి
యగడుఁజెందిన కవితనీయాదరమునఁ
గృష్ణరాయలనాఁటి కీర్తినివహించె
నంగభవదివ్యరూప! భుజంగభూప! 5.

63. ద్రోణమరాజు సీతారామారావుగారు.

క॥ శ్రీరమణీ నారాయణ
గౌరీపరమేశవాణి కమలాసనవి
స్ఫారకృపాపాంగంబుల
ధారుణివెలయుదురుగాక దంపతులెపుడున్. 1.

సీ॥ సర్వలోకానందసంపాదక శ్రీయ
తావిలోఁ గుసుమంబుదనరినట్లు
నరనాథ చంద్రసన్మాన్యమై శోభయు
మానికంబును నేకమైనకరణి
శ్రుతికనుకూలపద్ధతి గల్గివాగర్థ
ము లుపరస్పరమునుగలియురీతి
జగదవనోత్సాహ సన్నద్ధసంపద
శ్రీసతియుఁ బతియుఁజెలఁగువరుస

గీ॥ వరలుదురుగాక సతతంబు భవ్యభోగ
భాగ్యసంతాన కీర్తిప్రపత్తిలోడ
ధరణియందున నాచంద్రతారకముగ
హైమవతియును సత్యనారాయణుండు. 2.

సీ॥ జనకుఁడైనట్టి భుజంగనృపాలుకీ
రమకునన్నను దెచ్చుఁగాక

పతియొదైవమటంచు మదిలోనభావించి
    స్థిరకీర్తినందుచుఁ జెలఁగుఁగాక
ఘనసాధ్వియై యొప్పికాంతామణులకెల్లఁ
    దలకట్టునాఁచును దనరుఁగాక
నిగతంబుదానంబు సెలకొల్పిముదమున
    నర్థులఁబాలించి యలరుఁగాక

గీ॥ సత్యమెప్పుడుఁదప్పక జరుపుఁగాక
పెద్దలందున భక్తితో వెలుఁగుఁగాక
ధర్మమే భూషణమటంచుఁ దలఁచుఁగాక
నవనిదీర్ఘ సుమంగలియగునుగాక. 3.

సీ॥ హిమవంతునకుఁ గడునింపు గూర్చెడిపుత్రి
    విఘ్ననాయకుఁ గన్నబిసరుహాక్షి
కత్యయనునికీర్తి కాంతఁబెంచినతల్లి
    కైలాసమునఁనుండు కాంతమిన్న
హరుమేన సగపాలు వరలుచుండెడినారి
    చల్లచూపులఁజూచు సద్గుణాఢ్య
భక్తులపాలింటి మందారభూజంబు
    సౌభాగ్యములకెల్ల జన్మభూమి

గీ॥ యఖిలభువనైక సన్మాతయమలతేజ
యైనహైమవతీ దేవిహైమవతిని
నురుతరశ్రీలనే ప్రొద్దుపరలఁజేసి
మనుచుఁ గావుతదీర్ఘ సుమంగలిగను. 4.

మ॥ జనముల్ మెచ్చఁగసర్వవిద్య లెలమిన్ సమ్మోదమేపారఁగా
    ఘనరీతిన్గడు నభ్యసించి విపులఖ్యాతిందగంబూనున

ల్లునగాధీశ్వర ఫుత్రికారమణుఁడాలోకించెదుంగాక, మిం
చినకారుణ్యరసంబు వెల్లి విరియన్ శ్రీసత్యనారాయణున్. 5.

మ॥ పరిభక్తిన్ సుజనాను రక్తిహితవా క్పాండిత్యశక్తిన్ రమా
సతికిన్ దోడనఁజాలి సాధుసుమనస్సంస్తూయమానంబనా
రతవర్ధిష్ణువునాచు దానమహిమన్ రంజిల్లి వర్ధిల్లెడున్
క్షితిమా హైమవతీసతీతిలక లక్ష్మింబోలెఁ బ్రాణేశుతోన్. 6.

64. నందివాడ జగన్నాథకవిగారు.

వీరి నివాసస్థలము చెన్నపురి రాజధానింగల కృష్ణామండలమందలి యేలూరు తాలూకాలోఁజేరిన సానిగూడెమను నామాంతరమునఁదగు స్వామిపురము. ఆర్వేలవెలనాటి నియోగిబ్రాహ్మణులు. అపస్తంబసూత్రులు. భారద్వాజగోత్రులు. తండ్రిసుబ్బారాయఁడుగారు. తల్లియచ్చమాంబ. బహుధాన్యసంవత్సర శ్రావణ బహుళసప్తమి జన్మదినము. ఏలూరు తాలూకాలోనినాగులదేవునిపాడుగ్రామమునకుఁగరణము. మిశ్రభాషలో నితండు రచించిన ప్రబంధములు. 1. వైష్మకీపరిణయము. 2. ప్రద్యుమ్నవిలాసము. హరికథారూపంబుగా యక్షగానంబులు. 1. శ్రీమద్రామాయణముషట్కాండములు, రాగాంకితములుగా. 2. శ్రీకృష్ణునిరాగుబారము. 3. శ్రీసీతాకల్యాణము. 4. హైమవతీ పరిణయము. గరుడోపాఖ్యానము. 5. హరిశ్చంద్రోపాఖ్యానము. 6. వామనచరిత్రము. 7. కాళియమర్దనము. 8. చిత్రకేతూపాఖ్యానము. 9 ఇలోపాఖ్యానము. 10. చంద్రహాసచరిత్రము. 11. సానందోపాఖ్యానము. 12. సత్యవతీ చరిత్రము. మఱియుంగొన్ని కీర్తనలును జాటుపద్యములును. వేంకటపతిక్షితిపతీయము అనుచాటు పద్యావళి. శతకములు. 1. నందనందన శతకము. 2.కపోతలింగశతకము.

శా॥ శ్రీగంధామృతవజ్రిసింధుర సుధాసింధ్విందువాక్సుందరీ
భోగీంద్రామలదంత వజ్రమున సంపూర్ణాను కంపామతి

న్నాగేంద్రాననుఁడీవధూవరుల విఘ్నక్ష్మాధరశ్రేణుల
న్వేగంద్రుంచి శుభంబులెల్లనిడుచున్నిత్యంబు రక్షించుతన్ 1.

మౌక్తికమాలావృత్తము.

శక్తికుమారుండొసఁగునుధర్మా
సక్తియుమేల్సంతు సతతసంప
ద్వ్యక్తియునీదంపతులకుఁజెంచ
న్మౌక్తికమాలా సముసుయశంబున్. 2.

సరసిజవృత్తము.

చాతుర్వేదార్థజ్ఞతయున్శాస్త్రములను దెలియఁగ సకలజనులకుం
జేతోమోదంబుల్గలుగన్భాసిలఁగను బలుకఁగ జిలిబిలిపలుకుం
జాతుర్యంబుంగాంచఁగనుండుంజదువులమదవతిసతతముఁగడుసం
జాతంబౌకారుణ్యముతోనీ సతికిఁబతికి ముఖసరసిజములపై 3.

కందగీత గర్భచంపకమాల.

వరశరధీట్సుతా! వికచవారిరుహాగ్రనివేశ! లక్ష్మి! శ్రీ
హరితరుణీ మణీ! నతజనావని! పావని! నాగవేణి! బం
ధురకరుణాబ్ధి! యీనవవధూవరగేహమున న్వసించుభా
సురచరితాన్వితా! కరముస్తోత్ర మొనర్చెదఁగన్నతల్లిరో! 4.

గర్భకందము.

శరధీట్సుతా! వికచవా
రిరుహాగ్రనివేశ! లక్ష్మి! శ్రీహరితరుణీ!
కరుణాబ్ధి! యీనవవధూ
వరగేహమునన్వసించు భాసురచరితా! 5

గర్భగీతము.

వికచ వారిరుహాగ్రనివేశ ! లక్ష్మి !
నతజనావని ! పావని ! నాగవేణి !
నవవధూవరగేహమునన్వసించు
కరముస్తోత్రమొనర్చెదఁగన్నతల్లి ! 6.

శా|| మాయాభిల్లపవామ పార్శ్వవతిను సద్మస్థాయిభక్తావళీ
శ్రేయోదాయిపృషాకశాయి విలసచ్ఛ్రీధర్మనిర్మాయికా
త్యాయన్యాతి శయాను కంపభువియందత్యంతమైనిత్యమా
జాయాభర్తలశత్రుమేషములకున్ శార్దూలమాఁగావుతన్ 7.

మ|| చలదుత్తుంగతరంగ సంగజలధీట్సంతాని కాంచత్ప్రభా
తలతాంగీ హృదయాబ్జభృంగ విలసత్పృత్యుండు తార్క్ష్యుండు ని
చ్చలుఁగల్పించుత నీవధూవరులకున్ సాకల్యకల్యాణని
ర్మలధర్మప్రభునవర్ముఁడైన సురరాణ్మిత్రేభసత్వంబిలన్ 8.

క|| ప్రకటముగనం ||జ|| కవిఁబ్రో
చుకేశవుని కరుణ యీకుసుమగంధీనా
యకులహృదిచ్ఛాసస్యము
లకువార్షికకందమై యెలర్పంగాతన్. 9.

షోడశదళ పద్మబంధసీసము.

శ్రీమాన్మురిద్ధ్యవర్తని జూచిచిటిపాటి
పండ్లనికొనిన సౌభాగ్యశాలి
మలెలచెన్ను హైమగిరి విన్నాణంబుఁ
గనుమయిందగు బోటిఁగాచుమేటి

సవమాలపై వెంబడిని బ్రతిలిన్నిల్పి
మకరాంకుఁగన్న సీమాటితోఁడు
టక్కుమానివెతార మెక్కుడు సయిరింప
నావిభునేలు సత్యయజయుండ

గీ॥ జయ్యబలఘునాయోష్యము ల్జయమశుభము
రాయఁడులు నిలస్తోత్రంబు సేతునిడియ
సూత్మ్మమగు కరుణను బొల్చిసుమతులెనసి
ప్రతిదినంబును బ్రోతురీ ప్రభునిసతిని. 10.

1. ఈపద్మమందు చివరదళముల చుట్టును, శ్రీ, చి, సౌ. హైమవతీ సీతా విజయలక్ష్మమను, అనియు,

2. లోపలి పదునాఱుదళములలో నొకప్రాకారమున, వడ్లమన్నాటి వెంకట సత్యనారాయణ ప్రభు, అనియు నేర్పరచి యుండెను.

ఆ॥ ప్రమదమెసఁగనంది వాడజగన్నాథ
కవిరచించినట్టి వివిధపద్య
నవకమీశుకృపను నవరత్నహారమై
తేజమొసఁగు నీసతీపతులకు. 11.

65. శ్రీమత్కిడాంబి వెంకటశేషాచార్యులుగారు.

వీరు కాంచీపుర సమీపంబునందలి " అరికాణపాలయ " మనుగ్రామంబునుండి వీరి పెద్దలీదేశంబునకు వచ్చిరి. విశ్వగుణాదర్శన లక్ష్మిసహస్రాదిగ్రంథకర్తలగు వేంకటాధ్వరిగారి వంశస్థులు. ప్రస్తుతనివాసము బెజవాడ. శ్రీవైష్ణవులు. ఆత్రేయగోత్రులు. ఆపస్తంబసూత్రులు. తండ్రివరదాచార్యుల వారు. తల్లిరాఘవాంబ. ప్రభవసంవత్సర చైత్రమాసమునజననము. ఆంధ్రగీర్వాణహూణ యవన ద్రావిడ భాషాజ్ఞానవంతులు. మొదటిమూఁడు భాషలఁగవి

త్వముఁ జెప్పఁగలరు. ప్రస్తుతము బెజవాడ మిషన్ హైస్కూలునం దుపాధ్యాయులు. సర్వకళాశాలా ప్రవేశపరీక్ష, భాషాంతరీకరణపరీక్ష, ఉపాధ్యాయయోగ్యతాది పరీక్షలందేరిరి. ఉత్తరాంధ్రమహాభారతము; మతత్రయాచార్యదీపిక, కొండపల్లెచరిత్రము, సత్యాద్రౌపదీ సంవాదము మున్నగు నవివిరచించిరి. ఆంధ్రగీర్వాణ కవిత్వములును, ఇంగ్లీషు కవిత్వమును, మిక్కిలి రసవంతములుగా నుండును.

శ్లో॥ శుభం హైమవతీ సీతాజయలక్ష్మీముపేయుషః
భూయాద్వేంకట సత్యశ్రీ నారాయణవిభోస్సదా. 1.

సీ॥ బహురత్నశోభిత బ్రహ్మాండభాండమా
యతదివ్యనవ్య సింహాసనముగ
స్ఫురదష్టదిగ్వ్యాప్త భూరినభోభాగ
మద్భుతాంచద్వితానాంశుకముగ
నిబిడచ్ఛటాసమన్విత భానుహిమభాను
లతులితజ్యోతిర్ద్వయంబుగాఁగ
నమితతేజోల్ల సదద్భుతతారాళి
బలుముత్తెముల తలఁబ్రాలుగాఁగ

గీ॥ సకలదేవాళి సత్సభాసదులుగాఁగ
నాగమంబులె యాశీరవాళిగాఁగ
సిరులచెలిఁ బెండ్లియైన లక్ష్మీవిభుండు
ఎలమినీదంపతులఁ బ్రోచు నెల్లప్రొద్దు 2.

శా॥ శ్రీనారాయణశంకరైక్యతయు లక్ష్మీగార్యభేదంబులన్
దానేదెల్పఁగలక్ష్మి హైమవతియై తాసీతయై చేర్పునన్.
భూనాథుండు భుజంగరాయ జనకాంభోరాశికిన్ బట్టియై
సూనాస్త్రప్రతిమానుగూడె నరవేషున్ సత్యనారాయణున్ 3.

శా॥ శ్రీరామున్ మహిజాత, పార్వతిహరున్ శ్రీలక్ష్మివిష్ణున్వ్వలెన్
తా, రాజానుతిరైన హైమవతి సీతాలక్ష్మినారాయణున్
గోరన్ మాసమయంచు, సీత, యుమ, లక్ష్ముల్ నైజసత్పుత్రిమణి
ప్రారాయుస్సుఖముల్ ఘటించెదరుసద్దాంపత్యమున్ వీరికిన్ 4.

హారునకు భూషణంబు హరి కంచితశయ్య యజాండధారిభూ
షరుఁడు భుజంగరాయఁడని వారలు వారని ప్రేమనీవధూ
వరులకు నాయురర్థ విభవంబులనంచిత పుత్త్రపౌత్త్రసు
స్థిరసుఖముల్ ఘటించెదరు స్వీయజనావన వృత్తితోడుతన్ 5.

66. గొల్లపూడి లక్ష్మణశాస్త్రిగారు.

వీరి నివాసస్థానము వంగవోలుతాలూకా బ్రాహ్మణనిడమానూరు. వెలనాటి వైదికులు. ఆపస్తంబ సూత్రము. కౌండిన్యస గోత్రము. తండ్రి రంగాపురము ఎస్టేటు జమీందారుగారగు మాడపాటి వేంకటేశ్వరరావు పంతులుగారి యాస్థాన వేదవిద్వాంసులగు వేంకట్రామావధానులుగారు. తల్లి శేషమాంబ. జననము ప్రమాదినామ సంవత్స రాశ్వయుజ బహుళ దశమీ భానువాసరము. ఆంధ్రగీర్వాణ సాహిత్యవ్యాకరణ వేదవేదాంత సంగీతములయందుఁ బరిశ్రమముకలవారు. బెజవాడ యందలి; సి. యం. యస్. హైస్కూలులోఁ బ్రధానాంధ్రోపాధ్యాయులు. వీ రుభయభాష లలోఁ గవిత్వము సమయోచితముగఁ జెప్పుటకలదు. కాని గ్రంథస్థముగఁ జేసి యుండలేదు. మఱియు సంస్కృతాంధ్ర భాషాప్రచార ణార్థమీ విజయ వాటిక యందే, "శంకరప్రసాద అండ్ కంపెని" యనుపుస్తక క్రయశాలను బెట్టించి మంచిపుస్తకముల లభింపఁ జేయుచుఁ దద్వ్యాజ మా న్యమును గలిగియున్నారు.

శ్లో॥ శ్రీమత్పండిత భూయిష్ఠసదసే శంకరాయచ
శార్ఙ్గిణే బ్రహ్మరూపాయ నమస్సుజ్ఞానదాయినే. 1.

శ్లో॥ శ్రీమద్భుజంగరాజాఽఽకల్పకతల్పేయ యోర్విరాజేతే
తౌశివహరీభవేతాం భూత్యైతస్యైవ దుహితృజామాత్రోః 2.

శ్లో॥ శ్రీహైమవతీ సీతాజయలక్ష్మీ ప్రాణవల్లభస్యాస్య
దీర్ఘాయుష్యం భూయాదైశ్వర్యం పుత్త్రపౌత్రవృద్ధిశ్చ 3.

సీ॥ సంస్కృతాంధ్రముల వైశద్యంబునకుమంత్రి
ప్రగడవంశాఖ్య యేర్పడుటెసాక్షి
వసుమతీభార నిర్వహణంబునకునీదు
భుజగరాయాఖ్య యేముఖ్యసాక్షి
పండితకవిలోక భవ్యసంఘటనకు
రాజిల్లులక్కె వరంబెసాక్షి
పుణ్యాత్ముఁడనుటకుఁ బుత్త్రియల్లుఁడుజయ
లక్ష్మీనారాయణుల్ సాక్షులైర.

గీ॥ వాక్చమత్కృతికగు మంజువాణిసాక్షి
కయితకునుసాక్షి సద్గ్రంథకలనభుజగ
రాయ ! యిన్నింట నీకీర్తిరమ్యమయ్యె
నహహా ! నీభాగ్యగరిమ మేనఁగవచ్చు. 4.

సీ॥ శ్రీమంతులోకవంకఁ జేరికానుకలుదెల్ప
మతిమంతులోకచెంత నుతులుగొల్ప
గాయకులోకచక్కి గానముల్పచరింపఁ
బండితుల్ శాస్త్రార్థ ఫక్కిసల్ప
వైదువలోకక్కడ నారార్తికలఁబట్టి
పెండ్లిపాటలఁ దమపేర్మిఁదెలుప
ఘనజటావల్లభుల్ ఘనజటల్ పఠియించి
"యాయురాశాస్తే" యటంచుఁబల్క

గీ॥ నవ్యమంగళవాద్య నినాదమెసఁగ
వారకాంతలనాట్య ముల్వరుసఁగొల్ప
భాగవతహాస్య రసములుప్రౌఢినిల్ప
నీవధూవరులెపుడు వర్ధిలుతజగతి. 5.

67. చెరకుపల్లి వెంకటరామయ్యగారు.

వీరి నివాసస్థలము పీఠికాపురము. తెలుగాణి వైదికులు. ఆపస్తంబ సూత్రము. శౌనకస గోత్రము. తండ్రి కృష్ణయ్యగారు. తల్లి సోమాంబ. తారణనామ సంవత్సర చైత్రబహుళ చతుర్దశి జన్మదినము. ఆంధ్రమందు పరిచయము గలదు. శ్రీపీఠికాపుర సంస్థానాధీశ్వరులగు శ్రీరాజారావు వేంకట మహీపతి గంగాధర రామారావు బహద్దరు వారి కళత్రమగు శ్రీరాజారావు భావయ్యమ్మారావు బహద్దరు వారియొద్ద లేఖనోద్యోగిగా నుండెడివారు. ప్రస్తుతము ఏలూరునందలి ఏ. వి. హెచ్. యల్. యస్. పాఠశాలలోఁ దెనుఁగు పండితులు. వీరిచే రచింపఁబడిన గ్రంథములు. 1. ద్రౌపదీవస్త్రాపహరణము (నాటకము) 2 కాంతామతి (నాటకము) 3 ఇంద్రవిజయము (నాటకము) 4 ఇంద్రవిజయము (వచనము) 5 బాలనీతి.

సీ॥ పసపునిగ్గులుదేరు పసిఁడిపుట్టమునలె
వాటుగాధరియించి నీటుగులుక
సంపత్ప్రదంబని చాటుకన్దమ్ముల
ఘనసారసంయుతాంజనముఁదీర్చి
కస్తూరివాసనల్ గ్రమ్ముఁగఁజెక్కుట
నీటుగాఁజిలుచుక్క నెరయదిద్ది
నవరత్ననిర్మిత వివిధభూషణసమా
క్రాంతహస్తంబున రక్షగట్టి

గీ॥ నొసటఁగల్యాణపు తిలక మెసఁగఁదీర్చి
రమ్యపదములఁబసపు పారాణిబెట్టి
మెడననర్ఘ్యముక్తా హారమమరఁదాల్చి
హైమవతిపెండ్లి కూతురై యలరెనహహ! 1

సీ॥ గౌరీమహాదేవి కైలాసవాసువా
మాంకవిభూతిచే నలరెననుచు
శ్రీరమాకాంత యాశ్రితపక్షపాతివ
క్షోనివాసపుభాగ్య మూనెననుచు
వాణీసరోజాక్షి వనజగర్భువదన
స్థితలసత్సౌభాగ్య గతినిజెంద
ననుచుసతీత్వంబు వినుతింపహైమవ
తీసతిచేఁబట్టె దినకరాభు

గీ॥ చంద్రవదను గురుమతినుశనసునీతి
వడ్లమన్నాటి వంశపావను, సెబాసు
మేలుమేలనుచు జనంబుమెచ్చినేస
లలరుసోనకైవడిఁ జల్లియబ్రమండ. 2.

ఉత్పలమాలిక.

బోటికరాంబుజాతమునఁ బొల్పుగనిల్పిన యాణిముత్తెముల్
నూటిగఁబద్మరాగరుచిఁ జొక్కుచుమూర్థ సమీపగాములై
చాలెడుకుందనూనముల చాయనుపెన్నెతి గుంపునందుదా
మోటువడెన్సురేంద్రమణు లొప్పెదుప్రక్రియ నంచుదేవతో
ద్ఘాటవచశ్ప్రసూనములు కర్ణమహోత్సవ మాచరింపనా
మేటిధనుష్పుసెక్కుడఁగ మేలుబలీయని మానిసంఘము

ల్మాటికిఘాటికిన్ గురుతరంబుగ భోచ్చ సురాంగనామణుల్
పాటలనవ్యరీతులను బాడుచునాడుచు నాకసంబునన్
కోటిశతంబులై నిలిచి కోమలగంధ విశేషసుమంబులన్
పాటలగంధిసీతతల క్రాలముజోయుదు నుండఁజల్లఁగా
హాటకచేలుఁడాశ్రిత సురాగముకాముఁడు సీతకేలుదా
గాటపుఁ బ్రేమఁబట్టు గుణగణ్యవధూవరు లెప్డుపట్టమ
న్నాటికులాబ్ధిసోముని గుణంబులఁ బ్రోవు భుజంగరాట్సుతం
గోటిశతాయురున్నతుల కొడుకులఁగూఁతులఁ బౌత్రులందగన్
సాటియనంగరాని ఘనసంపదలొప్పుగ నిచ్చి సద్దయన్
నీటుగసూర్యచంద్రులిల నిల్చెడుదాఁకను బ్రోతు రెంతయున్. 8.

68. జంధ్యాల వెంకటప్పయ్యా శర్మగారు.

వీరితండ్రి దక్షిణామూర్తి శాస్త్రులుగారు. వయస్సు సుమారు ఇరువదిరెండు సంవత్సరములు. మంజువాణీ ప్రబంధము, నీలలోహిత శతకము, కన్యా విక్రయము, భార్గవ విజయము (నాటకము) ఇరువురిచే రచింపఁబడినవి.

69. జంధ్యాల శివన్న శాస్త్రిగారు.

వీరితండ్రి లక్ష్మీనారాయణ శాస్త్రులు గారు. వీరి పూర్వులు పరమేశ్వర స్తోత్రము, (సంస్కృతము) రాజయోగ సారము- (సీసార్థములు) వయస్సు సుమారు పదునెనిమిది సంవత్సరములు. ఇద్దఱునుగలిసి "జంధ్యాల వేంకట శివకవులు" అని పేరుబెట్టు కొన్నవారు. వీరి గురువులు జగద్విఖ్యాతింబడసిన తిరుపతి వేంకటేశ్వర కవులు.

సీ॥ శ్రీరస్తు శుభమస్తు గీరస్తు సుఖమస్తు
చిరతర సంకల్ప సిద్ధిరస్తు

శ్రోత్రరంజనమస్తు పుణ్యమస్తు యశోస్తు
    ధనమస్తు శాశ్వత దానమస్తు
సత్యమస్తు మహోస్తు శక్తిరస్త్వనవద్య
    సుఖమస్తు సంతత సుగుణమస్తు
సామ్రాజ్యమస్తు శాశ్వతభాగ్య తతిరస్తు
    వృద్ధిరస్తు మహాప్రసిద్ధిరస్తు

గీ॥ దేశికేంద్రాంఘ్రి భక్తిప్రదీప్తిరస్తు
శాంతిరస్తు మహాకథా శ్రవణమస్తు
జ్ఞానమస్తు మహేశ్వర ధ్యానమస్తు
క్షేమమస్తు సదాభీష్ట సిద్ధిరస్తు. 1.

సీ॥ ఫాలమందు సువర్ణ లీలనొప్పశ్వత్థ
    పర్ణ ముక్తాఫల ప్రభలునెగడ
వక్షమంగునమణి వ్రాతనిర్మితమైన
    పులిగోరు పతకంబు పొలుపుమీఱ
శ్రవణభూషితరత్న సంపన్నకాంచనా
    ర్జునశిలాటుకములు సొంపుమెఱయ
శింజానవైడూర్య మంజీరములుపాద
    వనజంబులందు సొంపానరుచుండ

గీ॥ పైఁడిడాలునమొలత్రాడు బాహుభూష
ణములచిన్ని వెన్నెలలొప్ప వవ్వలలరు
రాముఁడోముతను భుజంగరాయసుతను
సత్యనారాయణామాత్య సంతతంబు. 2.

సీ॥ శ్రీమదఖండలక్ష్మీ మహావైభవా
    ఖ్యాయురారోగ్యదు లమరుఁగాత

ఆచక్రవాళ పర్యంతంబు శక్తియు
క్తులచేతనరులను దోఁచుఁగాత
అభ్యుదయపరంప రాభివృద్ధిఁగులంబు
తామరతంపరై తనరుఁగాత
ఆమోదమెసఁగంగ నాచంద్రతారకా
ర్కముగసత్కీర్తి నిక్కముగఁగాత

ఆ॥ రహిని శ్రీభుజంగరావుకుమారిత
రైన హైమవతికి నమలమూర్తి
సత్యనారాయణునకును సంతతంబు
నిష్టకామ్యార్థముల నీఁడిచ్చుఁగాత. 3.

70. శ్రీమాన్ వింజమూరి వీరరాఘవాచార్య కవిగారు.

వీరి నివాసస్థలము తణుకు తాలూకా దొంతవరము అగ్రహారము. వీరు దాక్షిణాత్య ద్రావిడ శ్రీవైష్ణవులు. ఆపస్తంబ సూత్రులు. కౌశిక గోత్రులు. వీరి తండ్రి శ్రీనివాసాచార్యులవారు. తల్లి కనకమ్మగారు. వీరు పరీధావినామ సంవత్సర ఆశ్వయుజమాసమందు జన్మించిరి. రోహిణీనక్షత్రము జన్మతార. వీరు సంస్కృతాంధ్ర భాషలయందుఁ బ్రబంధములను గావ్యములను రచియింపఁగలవారు. నూజవీడు కాపురస్థులను జగద్విఖ్యాత పాండిత్య శతావధాన నిపుణులును నభినవపండిత రాయేత్యాది బిరుదాంకితులునగు శ్రీమాన్ మాడభూషి విద్వాన్ వేంకటాచార్యులవారును దావొన రించిన భరతాభ్యుదయాది మహాప్రబంధముల రచనలో నీకవిగారి సలహాలను బుచ్చుకొనుచు వచ్చిరి. వీరికి సంస్కృత వ్యాకరణమునందుఁ బరిశ్రమ గలదు. ఆంధ్రభాషయందనేక వ్యాకరణంబులును గావ్యములును బ్రబంధము లులను బఠించిన వారును గొందఱి శిష్యులను ఆంధ్ర భాషయందుఁ గృతార్థు

లనుగాఁజేసిరి. వీరు కొంతకాలము మాజపేడు సంస్థానములో విద్వాంసులుగానుండిరి. మఱియు బెజవాడ మిషన్ వారి యుత్తమ పాఠశాలయందు సంస్కృతోపాధ్యాయోద్యోగమునందుండిరి. వీరు లౌక్య విద్యయందును బరిశ్రమఁ జేసినవారే. వీరు రచియించిన గ్రంథములు, సంస్కృత భాషయందు :—1. మానస సందేశము. (ముద్రితము) 2. హనుమత్సందేశము, స్వకీయ చరితము, వచనరచన. (అముద్రితములు) 4. రఘువీర గద్యవ్యాఖ్యానము. (ముద్రితము) 5. శ్రీరామానుజ శ్లోకత్రయీ చతుశ్శ్లోకి వ్యాఖ్యానములు. (అముద్రితము) 6. మానససందేశ వ్యాఖ్యానము. (అముద్రితము) 7. విశ్వామిత్ర సూత్రవ్యాఖ్యానము. (విగ్రహారాధన విషయము) (అముద్రితము) 8. శ్రీపానక నృసింహస్తోత్రము. (ఆంధ్రభాషయందు) 1. విశ్వరూప సందర్శనము, నాటకము, ముద్రితము. 2. సత్యభామాపరిణయము, (డిటో) 3. విష్ణువిక్రమము. (అముద్రితము) 4. వివేకప్రజాయిని, వచనరచన (ముద్రితము) 5. భ్రమరగీతా తత్వసారము (వేదాంత తాత్పర్యము) డిటో. 6. విశిష్టాద్వైత ప్రకాశికయను మాసపత్రికయందు 6 గ్రంథములు. సంస్కృత ద్రావిడములనుండి యాంధ్రీకృతములు. ఇంకను గొన్ని చిల్లర గ్రంథములు గలవు. ప్రస్తుతము గుంటూరు పురంబున నివసించియుండిరి.

శ్లో॥ శ్రీపతిశ్శుభమాదర్యా ద్దంపత్యోరనయోస్సదా
భూతింకుర్యాదుమానాథో దంపతీచచిరాయుషౌ. 1.

శ్లో॥ శివకేశవయోరైక్యం యద్వదంతిమనీషిణః
తదేనయోస్తుదంపత్యో రక్షణేసఫలంభవేత్. 2.

శ్లో॥ హైమవతీసీతేతిచనామ్నాయా భాతివిజయలక్ష్మీశ్శ్రీ
సాప్రవేసత్యాఖ్యం నారాయణమేవసైజ భర్తారం. 3.

శ్లో॥ దంపత్యోరనయోర్మృకండుతనయో యాయుష్యందిశేత్సర్వదా
ప్యైశ్వర్యంసుమహానురాగసహితం సౌఖ్యంచబోభూయతాం

పాండిత్యం కవితాచమత్కృతిరపి ప్రద్యోతతామేతయో
రౌదార్యం కవిపండితేషు సతతం ప్రఖ్యాతిమాయాద్భువి. 4.

శ్లో॥ గౌరీనాథరమాపతీ కరుణయా సంరక్షితం దంపతీ
ఏతౌ వైభవశాలినావనుగుణౌ వాస్తామిమౌ దంపతీ
శ్రౌతస్మార్తవిధానకౌతుకపరౌ వాస్తామిమౌ దంపతీ
దీర్ఘాయుష్యమహానురాగసహితౌ ఖ్యాతావిమౌ దంపతీ. 5.

సీ॥ పరవడ్లమన్నాటి సంస్థ్యుఁడౌ వేంకట
    సత్యనారాయణ పరసమణియు
హైమవతియు సీత యాజయలక్ష్మియు
    నొక్కనామముగల యువిదయునిల
భర్తృభార్యలుగాఁగ వసుమతిరాజిల్ల
    నాయురాశాస్త్రేయటంచు ద్విజులు
వేదమంత్రంబులు వివరించి పఠియింప
    నైరువుల్ శుభగాన మాచరింప

గీ॥ నక్షతారోపణంబు నన్యోన్యదర్శ
నంబుఁగలనాఁటి యానందమతిశయించి
చిరమునాయువుసంపదల్ స్థిరముగాఁగ
ధనములనుగాంత్రుగాక యీదంపతులిల. 6.

శ్లో॥ శ్రీమంత్రిప్రెగడాన్వయ జలధేః పూర్ణేందురేష జయతాద్యః
శ్రీమద్భుజంగరాజేత్యభిధాం శోభేకళామహీభారాత్. 7.

సీ॥ మంత్రిప్రెగడయను మహనీయనామంబె
    యిహపరహితముల నెఱుకపరుప
సర్వవిద్యాళి భుజంగరాయాభిఖ్య

భూపాలనంబును బొందుపఱుప
నిజమంజువాణిచే నిఖిలజనంబులు
నానందమగ్నులై యాదరింప
లక్షవరాదులే లక్షగ్రామంబుల
వడువునధనముల వార్తఁదెలుపఁ
గీ॥ బుధమునివిద్వత్కవీంద్రుల పూజలెపుడు
ముదముతోడనుజేసెడు పుణ్యమూర్తి
నృపలలాముఁడు రాముఁడేయితనికొనయ
టంచుసరసులుబాగడఁగ వలరుఁగాత. 8.

గీ॥ అవనినీనృపుపట్టియే హైమవతియు
సీతయువిజయలక్ష్మియై చెన్నుమీఱి
సత్యనారాయణుండె సాక్షాత్కరించి
తానె జామాతయయ్యెను దరమెపొగడ. 9.

71. కర్నూలు తాయనకవిగారు.

వీరి నివాసస్థలము కర్నూలు. జన్మస్థానము బళ్లారిజిల్లా, ఆలూరు తాలూకాలో హత్తిబెళగల్లు. జననకాలము రుధిరోద్గారి సంవత్సర మాఘ బహుళ చతుర్దశి. తండ్రి జగ్గయగారు. తల్లి యెల్లమాంబ. సూతవంశము. గుంపిలిగోత్రము. ఎఫ్. ఏ. వఱకుఁజదివిరి. కర్నూలు కలెక్టరాఫీసు నందుద్యోగియులు. ముగ్గురుకొడుకులలో నైదుగురు కూఁతులలో నగ్రజులు. సంతానము, ఇరువురు పుత్త్రికలు, ఒకపుత్త్రుఁడు. రచియించిన గ్రంథములు:—నాటకములు-హరిశ్చంద్రీయము, ఏకాదశీ మాహాత్మ్యము, అజ్ఞాతవాసము, కలావతి, పార్వతీ పరిణయము, వాసవ కన్యాభ్యుదయము, అపవాద సారంగధరము, విజయరాఘవము, శ్రీగిరీశ శతకము, (నీతి పద్యావళి)

ఉ॥ శ్రీయమునావియన్నదులు జేరెడిచోటజెర లాడుచున్నగా
రోయనసేకదంతుఁ డొడినొప్పరహించు పురాణదంపతుల్
శ్రీయుతపార్వతీశ్వరులు చేయుత హైమవతీ సమేతనా
రాయణునిన్ జిరాయుమహితాష్టరమాసుయశఃప్రపూర్ణుఁగాన్.

ఉ॥ ఏగెుడసత్యమేవిజయ మేలునునానుడి సాటిసత్యనా
రాయణరావుప్రేమ విజయాంకితలక్ష్మము కేలుపట్టెస
త్యాయుధజాయమాన విజయాయతకీర్తి నిరంతరంబుఁగై
సేయుతమీవధూవరుల శ్రీకమలాక్ష కటాక్షవీక్షణన్. 2.

ఉ॥ పాయనిలోకయాత్ర యనువార్ధినిమాయము పేరిచీఁకటిన్
దాయువధూవరప్లవపు దారికిదిక్కులు చూపుయంత్రమై
రోయబిరానఁదోఁచెడి యరుంధతి హైమవతీ సమేతనా
రాయణరాయమాళికి దయంగలపు న్సగృహస్థధర్మములే. ౩.

ఉ॥. తోయజమిత్రుఁజుట్టు చనుతోయజవైరి యుతోర్వీమాద్రిగా
సేయనలుంబ్రదక్షిణము చేఁగెను హైమవతీ సమేతనా
రాయణుఁడాహుతాశనుఁడు హర్షముతోడుత నీవధూవర
శ్రేయముబెంపశాశ్వతవుఁ బ్రేమరగుల్చుఁ పదాత్మవేదికన్. 4.

సీ॥ దేవాదిదేవుని దేహధారులభక్తి
  సేవింపదివిరెడి చిత్తమెసఁగ;
ఆర్గురుశత్రులత్తాడు దాపులువీడి
  సత్యమార్గము గోరుస్వాంతమమర;
కలనైననన్పతముల్ కలుషభాషణములు
  పలుకనినిర్మలభావమలర ;
విద్యాధనంబును విమలధనంబును
  వృద్ధిసేయఁగడంగు బుద్ధితవర ;

గీ॥ రాజబిరుదాంకితభుజంగరాయసుతికు
నమలకీర్తివేంకటరామ యాత్మజునకు
సకలసమ్మానములసంతసంబుఁగనిన
యాశిబుధకోటి దీవనలిచ్చుఁగాత. 5.

72. కొత్తూరి సుబ్బయ్య దీక్షితులుగారు.

వీరి జన్మస్థలము కోనసీమయందు దమలాపురమున కాలుమైల్లదూరము ననున్న పాతపగము. కోనసీమద్రావిడులు. రథీతరసగోత్రము. తండ్రిరామయ్యగారు. తల్లి సోదెమాంబ. జన్మము ది 5-1-1894. వీరాంధ్రమందు మంచి సాహిత్యము గలిగి చక్కని నవలలను, వ్యాసములను, నాటకములను వ్రాయఁ బ్రసిద్ధులు. ఆంధ్రాంగ్లములందు మంచి వక్తలు. పసితనముననే శ్రీ ఊర్లాము సంస్థానాధిపతులగు కీర్తిశేషులైన శ్రీ కందుకూరి మహాలక్ష్మమ్మ జమీందారిణీగారి కృపకుఁబాత్రులై కవితాచమత్కృతిఁ జూపించిసన్మానము నడసిరి. వీరు జ్యోతిషశాస్త్రమందుఁజక్కని పండితులు. "బాలపరాశరి" బిరుదాంకితులు. "జ్యోతిషప్రకాశిక" వీరి శాస్త్రానుభవజ్ఞానములను ప్రకాశింపఁజేయుచుండును. వీరు జాలవిద్యా (Mesmariam) నిపుణులు. విమర్శకులు. అగ్రామ్యవాదులు. ప్రస్తుతము కాకినాడయందు పిఠాపురము రాజావారి కళాశాలలోఁబ్రథమశాస్త్రపరీక్ష (Intermediate) తరగతియందు శిక్షపడయుచుండిరి. వీరు రచించినగ్రంథములు:—(అముద్రితములు), 1. ఆదిత్యవిజయము, (ప్రబంధము) 2. కుసుమావతి, (నాటకము) 3. సౌభాగ్యసుందరి, (నవల)

క॥ శ్రీమానితకీర్తినిభువి
హైమవతీ సత్యమూర్తులనయమలరుతిన్
శ్రీమతియుతులై నిరతము
హైమవతీ సత్యమూర్తులట్లారయుతన్. 1.

సీ॥ సకలదిగంత విశ్రాంతవిజయశశిప్ర
భలురగపతి కాంతినెలమిమించ
నిజమౌళిహీరమాణిక్య కాంతివితతి
ఫణిఫణాగ్రస్థసన్మణులఁ దెగడ
నౌదలధరియించు నాంధ్రభాషాలోక
మల్పభూభరణంబు నతిశయింపఁ
దనదుశృంగార ధీదర్పంబు వేనోళ్ల
మించివారవనిత మేళవింప

గీ॥ వక్రగమవాది హేయస్వభావవిధము
వెదకిచూచిన లేదనివిమలవంశ
విభవమేర్పడఁబలుకంగఁబృథ్వీభుజగ
రాట్పతిని మించెదు భుజంగరాట్పతీంద్ర. 2.

సీ॥ కాంచనస్థాపితకమనీయవజ్రర
త్నమణిసుభూషితద్వారచయము
చిత్రశిల్పాది రాజితనిరుపమదేవ
తాగృహసమవినోదసదనతతి
కఠినశిలాద్రవకరదివ్య కామినీ
గానోపమ మధురగానలహరి
గురుముఖ్యసుమనస్క కోవిదతులసర్వ
పండితకవి సభాప్రౌఢసరణి

గీ॥ చేయియేలనరునిఁగ నారాయణునహా!
ఒకటలక్ష్మివివాహమున కొనగూర్చి
స్వపురవరమును భూలోకస్వర్గమనఁగ
రహినొనర్చితివిబళి! రారాజ! రత్న
గర్భుఁడెదఁదలంచినఁగాని కార్యమున్నె. 3.

చ॥ ధరణిశచీ సురేశులవిధంబు నుమాహరులట్టు లిందిరా
కరివరదుల్ బలెన్ లలితకాంతి సతీకమలాప్తులట్టులన్.
నిరుపమభాగ్య కీర్తియుతనిష్ఠులమైత్రి సెసంగనీవధూ
వరులననుగ్రహించుత నపారకృపామతి విఘ్నుఁడెప్పుడున్. 4.

గీ॥ అవని "బాలపరాశరి" యనఁగఁబరగు
సుకవివర్యుండు కొత్తూరిసుబ్బయాఖ్య
దీక్షితుండిట్లు పాలుపారఁదెలియఁబల్కెఁ
బ్రథితమైత్రినాశీర్వాద రత్నమాల. 5.

73. శ్రీపాదసుబ్రహ్మణ్య శాస్త్రిగారు.

రామచంద్రపురము తాలూకాయందలి పాలమూరు నివాసస్థలము. ప్రస్తుత నివాసము రాజమహేంద్రవరము. వెలనాటివైదికశాఖ. ఆపస్తంబ సూత్రము. కౌశికగోత్రము. తండ్రి లక్ష్మీపతి సోమయాజులుగారు. తల్లిమహాలక్ష్మీసోమిదమ్మ. ఖరసంవత్సర చైత్రశుద్ధ చతుర్దశి జన్మదినము. ఉభయభాషాసాహిత్యము కలవారు. సంస్కృత కవిత్వమున విశేషపరిశ్రమలేదు. వీరు రచించిన గ్రంథములు, (నాటకములు) 1. వారకాంత, 2. శివరాయాభ్యుదయము. 3. చరమచుంబనము. 4. ఉషాపరిణయము. 5. కంసవధ, 6, కీచకవధ, 7. ఇందుమతి, 8. కుశలవచరిత్రము, 9. రామదేవవిజయము, 10. సాహసికరాజపుత్రిము, 11. పాణిగృహీతాశ్రవణానందశృంఖల. (విమర్శగ్రంథము.) 12. జగన్మోహిని. (నవల) 13. మిథునానురాగము. (నవల) 14. గీతమంజరి. (చిన్నపద్యకావ్యము.)

గీ॥ అమృతసారమ్ములతుల సౌఖ్యాకరమ్ము
లమలకీర్తిప్రదములు నిరంకుశములు
ప్రథితకవిసార్వభౌములభాషణములు
కరుణనేలుత మివ్వధూవరులనెపుడు. 1.

74. ఇవటూరి సుందరయ్యగారు.

వీరి నివాసస్థలము, ఆచంటవేమవరము. ప్రస్తుతము రాజమహేంద్రవర నివాసులు. శైవబ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రము. కాశ్యపసగోత్రము. తండ్రిభవానీశంకరారాధ్యులవారు. తల్లిసర్వమంగళాంబ. వృషసంవత్సరశ్రావణశుద్ధ విదియజన్మదినము. వీరాంధ్రగీర్వాణములయందు సాహిత్యముగలవారు. ఆంధ్రమందు సరసమయిన కవిత్వముఁ జెప్పఁగలవారు. "మినుమంచలిపాడు" అగ్రహారీకులు. శ్రీజార్జిచక్రవర్తిగారి మకుటధారణోత్సవాది సమయముల యందనేక పద్యములు రచియించినవారు. శ్రీకృష్ణభారత విమర్శనగ్రంథకర్తలు. వీరనేకములు చాటుపద్యములు రచించినవారు.

సీ॥ శ్రీగాంగచటులోర్మి వేగాయతధ్వనుల్
తతభేరికాధణంధణలు గాఁగ
మణికూటములవెల్గు మాణిక్యరాసులు
విలసితహస్త దీపికలు గాఁగ
పవనపూరితములౌ ప్రకటకీచకరుతుల్
లలితకళ్యాణమురళులు గాఁగ
శశికాంతపాషాణ సమకుట్టిమస్థలి
పెంపొందఁగాఁ బెండ్లిపీటగాఁగ.

గీ॥ శిశిరగిరి శిఖరగళిత శిశిరబిందు
పటలిము త్రైపుఁ దలితలంబ్రాలు గాఁగఁ
బరగుగౌరీశకళ్యాణవైభవంబు
నిరతమును బ్రోచునీవధూవరులసిరుల. 1.

ఉ॥ ఆయతమంత్రి పెగ్గడకులాబ్ధివిధుండు భుజంగరాయఁడా
రాయనిపట్టి హైమవతి రంజిలునామెకు వేడుసత్యవా

రాయణుపద్మమన్నటిశుభావ్వయునిన్ బతిఁజేసి బ్రహ్మదాఁ
బాయఁగఁగల్గెలోకమునఁ బ్రాజడుఁడన్న దురాపవాదమున్. 2.

గీ॥ రాజబుధకవి గురులు గారాబమొప్ప
శుభపదస్థితిఁ జెన్నొందిసుముఖులగుచు
నలరఁగళ్యాణ వైభవంబరయుచుండఁ
బెంపుఁగనకున్నె శుభము లీదంపతులకు. 3.

గీ॥ హైమవతియును సత్యనారాయణుఁడనఁ
బరగునీదంతులకు సంపదనొసంగి
పుత్త్రపౌత్త్రాదిసంతతిఁబొదలఁజేసి
సిరియుహరియును నెపుడురక్షింత్రుగాత. 4.

చ॥ కవిజనమండలిం బిలిచిగాదిలిపట్టి వివాహవేళగౌ
రవమొనరించి వారికిఁగరంబుముదంబునఁగాన్కలిచ్చి సం
స్తవనము నొందనర్హుఁడు భుజంగసమాహ్వయ సత్ప్రభుండు నేఁ
డనిజనుల్ నుతింపఁ బ్రమదాంబుధి నందఱనోలలార్చుచున్. 5.

75. గోరుగంతు వెంకట్రామశాస్త్రిగారు.

శ్లో॥ నత్వాసుందర మిందిరారమణ సన్మందార పాదాంబుజం
భక్తానామపవర్గమార్గ దళసత్సోపాన ధూళ్యంకితం
శ్రీమద్వేంకటరామ పండితకవి ర్వక్ష్యత్యకూటానందత
శ్చారిత్రం నిజమిందిరాకరుణ యాజీయాచ్చిరంభాసురం. 1.

శ్లో॥ ధాతాబ్దేకృష్ణపక్షేనభసి శుభయుతేహ్యుత్తరాభాద్ర తారా
యుక్తాయాంశ్రీచతుర్థ్యామజనిజననుతాయాంసుభద్రాంబికాయాం
శ్రీమత్కన్యాకుమారే ప్రవిమలయశసో రామచంద్రైకతానా
దాపస్తంబీయసూత్రగ్రథితసుకరసత్కర్మ ముక్తాఫలాళిః. 2.

శ్లో॥ శ్రీమత్కొండపరాఖ్యపత్తనవరే శ్రీకాకుసీమ్నిస్థితే
విద్వద్భూసుర రత్నరాజిలసితే లీలాగృహోల్లాసితే
రమ్యోత్తుంగ సురేంద్రనందన నిభారామైస్సదాశోభితే
శ్రీకొండేశ్వర కేశవప్రభుయుతే హ్యాసీత్సతామగ్రణీః. 3.

శ్లో॥ శ్రీలక్ష్మీనరసింహపండితవర శ్రీసంగమేశార్యయో
స్త్వభ్యస్తాఖిల తర్కవాక్యసరణి శ్రీవత్సగోత్రోద్భవః
శ్రీమద్వేంకట రామపండితవర శ్రీగోరు గంత్వన్వయే
సంజాతో వెలనాడి వైదికవర స్సమ్యక్కృతాధ్యాపకః. 4.

శ్లో॥ పిఠాపురవరస్థానే న్యాయశాస్త్రేచవార్షికం
దత్తోత్తమపరీక్షాంచ హ్యగృహ్ణాత్పారితోషికం. 5.

శ్లో॥ ఉర్లామసంస్థాన నరాధినాథలక్ష్మీప్రసాదాహ్వయరాజసన్నిధౌ
దత్వాపరీక్షాం విభుధప్రియంకరీం జగ్రాహ తత్రోత్తమవార్షికంచ.

శ్లో॥ నైజాంసంస్థాన విభ్రాజద్వేమునూరు పురీవరే
శేషగిర్రాయనికటే విద్యాందాతుం క్వచిత్స్థితః 7.

శ్లో॥ జోగారాయహవిర్యాజి బుధోత్తమ సుధీమణేః
నికటేకతిచిత్కాల మవాత్సీ సద్విజోత్తమః 8.

శ్లో॥ అద్యాపసన్నిజేగ్రామే శిష్యానధ్యాపయన్సుధీః
వంకవిశ్వేశచయన శ్వశురాద్యగృహేసుఖం. 9.

శ్లో॥ నవరత్నమాలికైషా వెంకటరామాఖ్య శాస్త్రిణా
విష్ణోరక్షసివిన్యస్తా భూయల్లక్ష్మీ రిహస్థిరా." 10.

శ్లో॥ శ్రీమంత్రిప్రెగడాన్వయాంబుధి నిశానాథస్యదిగ్వ్యాపినీ
శ్రీమన్నాఘ్యభుజంగరాయ సుకవేర్జేజియ్యతే సత్సభా
విద్వద్భిర్బుధిలాపతేరివ కవిశ్రేణీభిరానందితా
శ్రీమల్లౌకికశేఖరై ర్వరవధూ భాభాసుఖాభాసురా. 1.

శ్లో॥ శ్రీమద్ధైమవతీవధూవరివృతం శ్రీసత్యనారాయణం
రక్షత్వాయురతుల్య సంపదమరం దత్వావరంభానురం
సీతావక్త్రవిలోకనోత్క నయనః శ్రీరామచంద్రప్రభుః
కళ్యాణైకనికేతనో జనకరాట్కళ్యాణ సద్మస్థితః. 2.

శ్లో॥ శ్రీమచ్ఛైలసుతాసమంచిత తనుశ్శ్రీ నీలకంఠోవర
స్త్వాయుర్దీర్ఘమతుల్య వైభవమరం ప్రీతింమిథోభానురాం
వధ్వాశ్చైవ దదాత్వజస్ర మఖిలాభీష్టప్రద శ్శ్రీకరో
వేంకట్రామసుధీమణేర్హృదిసదానిత్యానుషక్తశ్శివః 3.

శ్లో॥ కళ్యాణభావమఖిలార్థకరంభజంతౌ
శ్రీభూమిజాదశరథాత్మజరామచంద్రౌ
దత్వాస్స్వయంవరవధూవరయోరజస్రం
కళ్యాణభావభజతో శ్శ్రియమాయురర్థం. 4.

శ్లో॥ శ్రీమద్ధైమవతీసతీచభగవాన్శ్రీసత్యనారాయణ
స్తన్నామ్నాకథితాంవధూంచ సుగుణం శ్రీసత్యనారాయణం
దత్వాయుర్ధనసంచయంతనుభవానందంతయోస్తత్పితుః
శ్రీమంత్రిప్రెగడోపనామక భుజం గార్యంసదారక్షతు. 5.

76. చింతలపాటి లక్ష్మీపతి శాస్త్రిగారు.

“శ్లో॥ శ్రీమద్ధారితగోత్రవార్ధి శశభృద్వేదాంగపారంగతః
శ్రీమచ్చింతలపాటివంశ సుభగోరామయ్యశాస్త్రీబభౌ
పత్నీతస్యరమాసమాన విభవా శ్రీపేరమాంబాతయోః
పుత్రోహంగిరిజాసుతాప్తసుమతి ర్లక్ష్మీపతిర్నామకః. 1.

శ్లో॥ కాణాదసూత్ర పటుపాదరపాతిరేకా
భోగేంద్రపాణిని వచోమృతసార పూతా

గంభీరభావయుత శంకరభాష్య బ్రహ్మ
సూత్రావగాహనిపుణారసనామదీయా. 2.

శ్లో॥ ఆపస్తంబంతుసూత్రమ్మే వెల్నాడీ వైదికోస్మ్యహం
ఆంధ్రగీర్వాణసాహిత్య కుశల శ్శిష్యబోధకః. 3.

శ్లో॥ శ్రీజనార్దనగోపాల శతకేతు మయాకృతే
ఆంగీరసేవత్సరేతు శ్రావణా మేందువాసరే
జననంఘంటశాలాయాం తత్రైవచ మమస్థితిః." 4.

సీ॥ శ్రీవల్లమన్నాడ శ్రితకీర్తి మద్వంశ
పాథోధి చంద్రుండు పరమగుణుఁడు
దానమానక్రియా దక్షుండు వేంకట
రామనామాంకిత రమ్యమూర్తి
తత్పుత్రుఁడతుల సౌందర్యాభియుక్తుండు
విమలవాక్ప్రౌఢిని విబుధతటిని
గురుజన మాన్యుండు కువలయ నేత్రుండు
సరసవిద్యామృత సాగరుండు
సుకుమార గాత్రుండు సురపతి సుతనిభుం
డనఘుఁడార్యవినోద నారతుండు
నలరు వేంకటసత్య నారాయణాఖ్యుండు
నట్టిబాలున కాత్మనతి ముదమున

గీ॥ రాయబహదూరు శ్రీమంతు రాట్సుమంత్రి
ప్రగడవంశాబ్ధిసోముండు భద్రయశుఁడు
భుజగరాడాహ్వయుం డాత్మ పుత్రి హైమ
వతినిసమ్మతితోనిచ్చి వసుధలోన.
సిరిని హరికిడ్డజలనిధి చెన్నువడసె
నమిత సత్కీర్తి నాచంద్ర తారకముగ. 1.

శా॥ రత్నస్తంభ సుతోరణాంచితమహద్రమ్యాంగణోద్భాసితా
యుతోద్యద్గుంభితరత్న మౌక్తికలతా యామావితానాంచితా
రత్నాకీర్ణ వివాహవేదిగతులన్ రాజీవ నేత్రుండు మా
లెత్నంబొప్పఁగఁ బ్రోచు హైమవతి విశ్రీసత్య నారాయణున్. 2.

శా॥ వినుఁడుగిరిశుండు రాముండు విష్ణులోకట
రమణ వేంకట సత్యనారాయణుండు
గాఁగ గిరిజాతభూజాత కమలజాత
లారయొ హైమవతీ సీతలక్ష్మియనఁగ. 3.

శా॥ సారాచారవిశారదుల్ గురువరుల్ సన్మానివర్యుల్ విభు
ల్కారుణ్యామృతసాగరుల్ హరిహరుల్ కళ్యాణధాముల్ ఘనుల్
గౌరీపుత్త్రికు లాచతుర్ముఖముఖుల్ కామ్యార్థ సంసిద్ధులం
జేరంబ్రోతురుగాత హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్. 4.

శా॥ రారేమీరలు రామలార ! సుమతి న్రాజీవనేత్రిన్గుణా
సారన్ హైమవతింగరంబుఁ గొనఁగన్ సత్యాఖ్య నారాయణా
కారుండై భవుఁ డేగుదెంచెనిటకుం గాంతాసమాజంబిదే
సేరెంజూతమటంచుఁ బల్కుదివిజుల్ క్షేమంబు మీకీవుతన్. 5.

గీ॥ తొల్లి హైమవతీదేవి తోయజాక్షుఁ
గూడి సుఖములనొందదె కూర్మినట్లు
లలిత హైమవతీసీతలక్ష్మి నేడు
సత్యనారాయణునిగూడి సంతసమున. 6.

శ్లో॥ యా దేవీలోకమాతా సకల బుధజనాహ్లాది సూక్తిప్రసంగా
యాసర్వాధారమూర్తిశ్చిదితి శ్రుతిశిరస్సార భూతాంతరాత్మా
యామాహుస్సర్వభూత ప్రకృతిరితియయాప్రాణినః ప్రాణవంతః
సా వేదార్థైక ఫలదానత సురవనితాదంపతీపాతు గౌరీ. 7.

శా॥ యస్సర్వజ్ఞః పరాత్మా ప్రభురితి కవిభిః ప్రార్థితో దేవదేవః
సత్యః పూర్ణోవికారీ సఇతి శ్రుతిభిః పఠ్యతే తత్త్వ శాస్త్రైః
యస్సంసేవ్యోభిరామం సురవరఖగగోభోగి గంధర్వదైత్యైః
శంభుశ్శ్రీయాంసిదత్వావతు శుభఫలదో దంపతీ సర్వకాలం. 8.

శా॥ ఆయుష్మాన్భవ ధైర్యవాన్భవమహా రాజ్యాభిషిక్తోభవ
సౌమాంగల్యవతీభవాత్మజయుతా సౌభాగ్యయుక్తాభవ
విద్యావాన్భవబుద్ధిమాన్భవ పతిప్రేమాభి యుక్తాభవ
ఇత్యేషావరకన్యయోస్సుఫలదా సత్యాసదాశీర్భవేత్ 9.

శ్లో॥ త్వంహాలాహలభృత్కరోషిమనసో మూర్ఛాంమమాలింగతో
హాలాంనైవభిభర్మినైవచహలం ముగ్ధేకథంహాలికః
సత్యంహాలికతైవతేసముచితా సక్తస్యగోవాహనే
వక్రోక్త్యేతిజితా హిమాద్రిసుతయాస్మేరోహరః పాతు వః. 10.

శ్లో॥ గజాననోగిరీశశ్చ జలజాక్షో చతుర్ముఖః
సిద్ధీశ్వరీమహాదేవీ పాతులక్ష్మీ స్సరస్వతీ. 11.

77. సూరంపూడి సీతారామమూర్తి గారు.

శా॥ ఇంపౌవిక్రమకార్తికంబునను శుద్ధైకాదశీ శుక్రవా
రంబుంగర్కట లగ్నమందుపరి భాద్రాద్వ్యంఘ్రి జన్మిస్తిసూ
రంపూడన్వయ రామమూర్తికవికిన్ రాజాస్య సుబ్బాంబకున్
బెంపుంజెందితి పెద్దతండ్రియతి సంప్రీతాత్ముఁడై పెంపఁగన్. 1.

సీ॥ ఆర్వేలకులజుఁడ వరయఁనాపస్తంబ
సూత్రుండనాత్రేయ గోత్రజుండ
వరుసతోఁ దపతిసంవరణీయ సంయుక్త
నిర్యాణతారా కృతిచరిత్ర

ములదృశ్యరూపకములు గాఁగ వ్రాసితి
బాల్యచాపలమునన్ బాధపఱుప
అవిగూడ ముద్రింప నైతిస్వభావమ్ము
గ్రమ్మిన యలసదనమ్ము చేత

గీ॥ పండితుఁడఁగాను దత్కృపా భాజనుండ
సరసకవితా విలాసభాసురుఁడఁగాను
తెలుఁగుబాస నేరిచినాఁడ నలఁతినాదు
నామధేయ మెన్నఁగ సీత రామమూర్తి. 2.

ఉ॥ చెప్పెడివాఁడనాళువును జిన్నతనంబునఁగొంతధాటిగా
నిప్పుడు నాశరీరమున నిమ్ముగొనెన్ రుజదావి చేత నే
దప్పె మనోజవంబు కవితారమణీమణి యేవగించి తా
చప్పునజారుచున్న యదిజారజరాశ్రయు భర్తనుంబలెన్." 3.

చ॥ చదువులు కొద్దిశాస్త్రముల చాయలనైన నెఱుంగ గూఢమా
పదములయర్థమే నెఱుఁగఁ బ్రాజ్ఞుల నెయ్యము గూడ లేదునీ
పదములె నమ్మి నీకరణిఁ బండితవర్యుల మ్రోలఁ బద్దెముల్
చదువఁగఁ బూనినాఁడ సరసంబగు వాక్తతి నిమ్ము భారతీ. 1.

ఉ॥ పెండిలి సేతు నాసుతకుఁ బ్రేమను మీ రరుదెండటంచు నీ
పండితరాట్ భుజంగవరపాలుఁడు పాలన జేసి పిల్వ మీ
యండకుఁ జేరినాఁడ లవమైన నెఱుంగఁ గవిత్వతత్వమీ
పండితులార! కేల్మొగిచి ప్రార్థన సేతు శమింపఁ దప్పులన్. 2.

గీ॥ సముఁడు భోజునితో నీభుజంగరాయ
ధరణిధవుఁడీ మహామహు దర్శనంబె

కవితచెప్పెడి సామర్థ్యగరిమనిచ్చెం
గానిపాండిత్య మన్న నే కలను నెఱుఁగ. 3.

సీ|| శ్రీరస్తు మీకని శ్రీదేవివచియింప
నభ్యుదయోస్తని హరియుఁబల్క
విజయోస్తుమీకని యజురాణిబల్కసాం
మ్రాజ్యమస్తను హంసవాహనుండు
సౌభాగ్యమస్తని శర్వాణిదీవింప
నాయుష్యమస్తని హరుఁడు చెప్ప
లావణ్యమస్తని రతియననిత్యయౌ
వనమస్తుమీకను వనజశరుఁడు

గీ|| సకలసౌఖ్యాభివృద్ధి రస్తనిశచియన
వాహనవరంపరాస్తను పాకవైరి
మిథునవిడియంపువేళ నిమ్మిథునమునకుఁ
దక్కుగలదేవకోట్లు తథాస్తనంగ. 4.

క|| ఇమ్మిథునమునకు చెప్పుడు
సమ్మతితో హరియుహరుఁడు సారసభవుఁడుం
గొమ్మని యీవుతసకలను
ఖమ్ములు జవ్వనము ధనముకలకాలంబున్. 5.

క|| రతిమదనులపోలికనీ
సతియుంబతియును విలాససాగరముననీ
క్షితినాచంద్రార్కంబుగ
నతిశయగతిమీఱనోల లాడెదుగాతన్. 6.

78. లక్కావఝ్ఝల వేంకటకృష్ణ శాస్త్రిగారు.

వీరిజన్మస్థానము గుడివాడతాలూకా కురుమద్దాలి. ప్రకృతావాసము పామఱ్ఱుపురము. వీరు వెలనాటివైదికులు. ఆపస్తంబసూత్రులు. జనకుఁడు సుబ్రహ్మణ్యసిద్ధాంతిగారు. తల్లి సుబ్బమాంబ. సర్వజిన్నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధతదియజని దివము. వీరున్యాయనిగమాంత జ్యోతిష సాహితీ గీర్వాణకవితాభిజ్ఞులును, నైకచ్ఛాత్రులకు విద్యాదానము చేయుచున్న విద్యాగురువులును, బరోడామొదలగు సంస్థానములయందు సన్మానితులునైయున్నారు. వీరిచే నిర్మింపఁబడిన సంస్కృత గ్రంథములు. 1. స్తోత్రకదంబము. శ్రీరామస్తవమాలా. 3. కథామంజరి. 4. విఖనసమీమాంస. 5. ప్రశ్నకల్పతరువు.

శ్లో॥ చక్రాబ్జాంకిత పాణేః లక్ష్మీలీలాకటాక్ష సంగస్య
నారాయణనామైతద్యుక్తం నాన్యద్వరస్యత జీయాత్. 1.

శ్లో॥ బాల్యే హైమవతీతినామయదభూత్ సార్థంభవేదద్యభో
యస్మాత్స్వీయగృహేమలం సమభవద్ధైమంహితద్వాగ్యభూత్
సర్వోత్కర్ష వశాద్బభూవవిజయా సమ్యక్సదా మాస్థితేః
లక్ష్మీర్నామ బభూవ కేవలమియం కన్యాకమన్యాబుధైః. 2.

శ్లో॥ అనవరతవివరణైక పరాయణధిషణంచ శ్రీభుజంగాఢ్యం
ఆరవితారక మవతాచ్ఛ్రేయాంసి వితీర్య జానకీ జానిః. 3.

శ్లో॥ వరబుధనుతవర్తిసీతి మార్గాను వర్తీశశరిపుసమవర్తీ చక్రవర్తిప్రవర్తీ
జయతుజయతుమాన్యః శ్రీభుజంగాఖ్యరాజాజయతుజయతునిత్యశ్రీవధూః శ్రీవరశ్చ. 4.

శ్లో॥ లక్కావఝ్ఝలవంశ దుగ్ధజలధి శ్రీసోదరీభూతశే
సుబ్రహ్మణ్యసుధీశ్వరో విజయతే కార్తాంతిక గ్రామణీః

కళత్రేణతు కృష్ణశాస్త్రికవినా సోమత్రిపూర్ణ్యాయినా
నైకగ్రంథధురీణముదా విరచితా శ్రీరత్నమాలాభృశం. 5.

79. చివుకుల వేంకటాచల శాస్త్రిగారు.

వీరి నివాసస్థలము సికింద్రాబాదు. వెలనాటి వైదికులు. ఆపస్తంబ సూత్రులు. భారద్వాజగోత్రులు. ఒంగోలుతాలూకా కారుమంచి గ్రామవాసులగు చివుకుల పురుషోత్తమ సిద్ధాంతిగారి కౌరసపుత్త్రులు. సికింద్రాబాగు పురనివాసులును సుప్రసిద్ధులును పండితతిలకులునగు చివుకుల వేంకటాచల శాస్త్రులవారికి దత్తకపౌత్త్రులు. సీతారామ శాస్త్రిగారికి దత్తకపుత్త్రులు. సర్వజిత్సంవత్సర చైత్రబహుళ ప్రతిపత్తు జన్మదినము. వీరికి సంస్కృతాంధ్ర సాహిత్యములయందును, ఉభయకవిత్వములయందును, తగుమాత్రము గీర్వాణవ్యాకరణమందును ప్రవేశమిప్పటికిఁగలిగియున్నది. త్రైలింగ్యభాషలో వీరిచే రచియింపఁబడి యముద్రితములుగనున్న గ్రంథములు:—1. మిత్రశతకము. 2. చంద్రకళాశారద ప్రకరణము

మ॥ కడఁకన్నెన్నుదురాకుఁబోత్తముల లెక్కల్ దత్తదోచిత్యమే
ర్పడఁగా వ్రాసియొగింజతుర్యగసహస్రంబోపవల్ వుచ్చియు
ప్పుడుసాయంతన కృత్యముల్సలుపఁగా బుద్ధిన్విలోకింపునా
సుడివాల్గాలుపుపట్టి దంపతులకిచ్చుంగాత దీర్ఘాయువుల్ 1.

ఉ॥ అంజనపుంజకల్ప తిమిరాపహదీధితిమంజుమంజరీ
పింజరితంబుగా దెసలబిట్టలరించి జనప్రమోదబ
ద్ధాంజలిపాత్రుఁడై శ్రుతిలతాఫలమంచుచునుతిన్ రక్షించునా
కంజహితుండు నామహిమగా స్నిగ్ధతంబును బ్రోచుఁగావుతన్ 2.

చ॥ జగమునఁబాటు లెల్లరును సల్పెడుజన్నములందు హవ్యముల్
తగఁగొనియూటఁగట్టుకొని దానవవైరులపాలికేగివా

సిగవవిడారి కప్పురము సెయుచు మహాత్ముఁడు షణ్ముఖాననుం
డగణితకీర్తిదంపతులకయ్యాయి సంపదలిచ్చుఁగావుతన్ 3.

ఉ|| మానుగనొక్కవైపు మణిమండపమండల మండితాంగనా
చ్ఛాదనమిఁకొక్కవైపు హిమసోమమృణాళమరాళసన్నిభా
నూనవిభూతిలిప్తమనోహరపూరుషవేషభాస్వరం
బైనశరీరమొప్ప శివుఁడన్నిట వీరికిజ్ఞానమిచ్చుతన్. 4.

చ|| మలయసమీరపోతములమందవన ప్రియకీరకాకలీ
కలకలముల్ ద్విరేఫకృతగానములుల్లస దిందు చంద్రికల్
పెలుచసహాయముల్సలుప వేడ్కఁజరించుతలంపు మీరియుం
బలరఁగనూత్నదంపతులకచ్చపుఁ జేర్మి ఘటించుఁగావుతన్. 5.

ఉ|| గ్రావమునందు నెక్కొనిన కప్పురఁబేటికలోని చీమకేన్
హావడిగల్గకుండఁగడునాదరమేదుర చిత్తవృత్తితో
జీవికసంఘటించెడి హృషీకవిభుండగు మాధవుండు సౌ
ఖ్యావహమైన కోర్కులనయంబిడి యీమిథునంబునోముతన్ 6.

మ|| తొలుతన్ మర్దళధంధణాధణధుధుంధుంధుంకిటాత్కారస
మ్మిళితంబైఘనతాళనిక్వణము సేమింపంగ హాహాహూహూముఖా
ఖిలవాకస్థితగాయకోత్తములు రక్తింబాడ నానందతుం
దిలుఁడౌ వజ్రికి మృగ్యమౌపదవి ప్రాప్తింపంగనా వీరికిన్. 7.

చ|| జనకవసుంధరాధిపుఁడు జానకికిందగఁ బెండ్లిసేయుచు
న్ట్టనను మహర్షివర్యులఁబట్టు ప్రతిభాయుతుఁకి మహాత్ములం
దనయిలు సేర్చి వారలయథార్థవిధిం గయినేకి [illegible]ట్లుస
జ్జనుఁడు భుజంగరాజు కవిసత్కృతిఁ జేసెడి [illegible] గూఁతుపెండ్లిలోన్ 8.

సీ॥ క్రమపదఘనజటార్భటీపూరితాఖిలా
శాంతరమా శ్రోత్రియవ్రజంబు
ఘటపటశబ్దసంఘటితవాగ్వర్గంబు
గురిపించుతార్కికవరగణంబు
టిద్ధాణపాణినిపటిష్ఠసూత్రవిచార
సక్తమాశాబ్దికసంచయంబు
దశవిధవ్యంజనధాతు గోపుచ్ఛాది
యతిదక్షమైన గాయకనివహము

గీ॥ ప్రీతి వేంచేసియుండ మంత్రిప్రెగడభు
జంగరాయలుసుతను లక్ష్మమ్మంబనిపుడు
రామనందను సత్యనారాయణునకు
నొసఁగియుద్వాహమును జేయుచుండెనహహ! 10.

సీ॥ ఈభుజంగనృపాలుఁ డెలమి సత్కవియౌటఁ
గాంచనంబునకు సౌగంధ్యమబ్బె
నీకవివరుఁడు భూమీశవంద్యుండౌటఁ
గమ్మకస్తురులకుఁ గాంతులబ్బె
నీసద్గుణఖని మహీదేవకులుఁడౌటఁ
జందనాగమువఁబుష్పంబులమరె
నీమహీదేవుండహీనగుణుండౌట
వలరుకన్నులమ్రానఫలముబెసఁగెఁ

గీ॥ గావుననెయాంధ్రదేశసత్కవులనెల్ల
నాదరంబున రావించి యాత్మజాత
కుపయమంబును సలుపుచునుండెనటుల
నెవ్వరేన్ జేసిరే? యీమనీషిగాక 9.

మంగళమహాశ్రీవృత్తము.

మంగళమనారతమమందముగఁ గల్గుత సుమాకృపను దంపతులకెందున్
మంగళమనారతమమందముగఁ గల్గుతను మాకృపను భూధవునకెందున్
మంగళమనారతమమందముగఁ గల్గుత సుమాకృపను దేశమునకెందున్
మంగళమనారతమమందముగఁ గల్గుతను మాకృపను సత్కవులకెందున్ 11.

80. ద్విభాష్యం వుల్ల కవిగారు.

వీరి నివాసస్థలము పీఠికాపురసంస్థానమందలి దుర్గవాటికయను నామాంతరముగల దుర్గాడ. ఆర్వామద్రావిడ బ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. వాలఖిల్యసగోత్రులు. వైశ్వామిత్ర, అఘమర్షణ, కౌశిక, ఋషేయము. తండ్రి జగన్నాథముగారు. తల్లి వేంకమాంబ. వీరిది పండితవంశము. మాతామహులు రాజమంత్రులు. ఆంగీరస సంవత్సర భాద్రపద శుక్ల పంచమీ ఆదివారము రాత్రి అనూరాధా నక్షత్ర ప్రథమచరణ కర్కాట లగ్నమందు గురుకుజులు లగ్నమందును, రవిబుధులు సింహమున, తులను శుక్రుఁడు వృశ్చికమునఁ జంద్రకేతువులు, ధనుస్సునశనియు, వృషభమునరాహువునుండఁగా ఆ 1872 సం॥ సెప్టెంబరు౯ది 8తేదిని వీరుజన్మించిరి. ఆంధ్రగీర్వాణములలో నాంధ్రసాహిత్యమధికము. ఉభయకవిత్వములలోఁ దెలుఁగుకవిత్వమునఁగడునిపుణులు. ఆశుధోరణియుంగలవారు. వీరి కవిత్వము పండితపామరజనరంజకంబుగా నవరసభూయిష్టమై శృంగార లతికాలవాలముగ మృదుమధురవచన రచనమ్ముల ముద్దులుగులుకుచు జిలిబిలిపలుకులఁదేనియలొలుకుచుండును. వీరు పదకవనమునందుఁగూడ మిగులరసికులు. వీరు జ్యోతిశ్శాస్త్రమునందును బరిజ్ఞాతలు. వైదికలౌకికప్రజ్ఞాచతురులు. మఱియును ఘనస్థితిలో లంతగాలేనను నిత్యాన్నదానత్యాగభోగ పరాయణులగుచు, కవిత్వమహత్త్వమున ననేకమహనీయులచే సన్మానింపఁబడుటయేగాక, పలువురగు పండి

త కవీశ్వరులవలన నాశీర్వదింపఁబడియు పదపద్యాదులనందియు వారి వారిని శక్త్యనుసారముగసన్మానించిన వదాన్యులుగూడనై యుండిరి. వీరు శ్రీపిఠాపుర సంస్థాన శ్రీరాజా రావు వేంకట కుమారమహీపతి సూర్యరావు బహద్దరు జమీందారువారి వార్షికమగు వేతనమువలన గ్రామోద్యోగులై గౌరవముగఁ బోషింపఁబడుచు ననేక ప్రభుజనస్థానములఁ బట్టు పీతాంబర సువర్ణాలంకరణములచే నలంకరింపఁబడి యత్యానందముగ సన్మానింపఁబడిరి. వీరు రచించిన గ్రంథములలో శ్లాఘాపాత్రమగు బభ్రువాహనవిజయమను ప్రబంధము, దైవికమగు వైపరీత్యమునకులోఁబడి నశించుటచే పునరుద్ధారణ ప్రయత్నమున నున్నది. నానాప్రభుజన సందర్శనసమయస్ఫూర్తియను చాటుపద్యమాలికా ముక్తావళియనునది, ప్రబంధమునకంటెఁబద్యసంఖ్యయందింత యెక్కుడుగ నుండుటయేగాక మిగులమనోహరముగ నుండును. వీరు రచించిన గ్రంథములు:- 1. శ్రీసూర్యరాయవిలాసము, 2. శృంగారరసము, స్వభావోక్తి, 3. బభ్రువాహనవిజయము. నవరస మిశ్రమము. పునరుద్ధారణ ప్రయత్నమున నున్నది. నానాప్రభుజన సందర్శన సమయస్ఫూర్తియను చాటు పద్యమాలికా ముక్తావళి, 5. నీతిగీతశతకము, 6. వేణీకలాపము, అర్ధచంద్రికాసంపుటపద్యకావ్యము, 7. దండకమండలము, దేవీస్తవాదికము. 8. శ్రీకృష్ణగోపీ జలక్రీడా భాగవతము. యక్షగానము. వీధినాటకము. 9. భజనకీర్తనలు, జావళ్లుమొదలగునవి. 10. మరికొన్ని చిల్లరివి.

సీ॥ శ్రీకుమారమణీమణీరమ్య కుచకుంకు
మంబురంబునఁ జౌరుషంబుఁ దెలుప
నీళాధరాకామినీ మణులుభయపా
ర్శ్వములందు వింజామరములు వీవ
బంగారుజలతారు పచ్చపట్టురుమాలు
కాయంబుపైవింత కళలనీన,

శార్ఙ్గచక్రగదాది సాధనంబులుచను
స్వాహాభూషణములై పరిఢవిల్ల

గీ॥ నెలయు శ్రీపతి కరుణ నాయువును పెరుఁగ
గాంచెదరుగాత మంత్రి పెగడ భుజంగ
రాయరాజేంద్ర పుత్త్రికారత్నమైన
హైమవతియును సత్యనారాయణుండు.

సీ॥ శ్రీమద్రమామాని నీమణీప్రవిమల
స్వాంతపంకేజాత భాస్కరుండు
స్వర్లోక విషయగర్వ గ్రస్త దైతేయ
వాహినీవిపిన వైశ్వానరుండు
క్రోధలోభాతిశత్రుసమూహ మత్తదం
తావళావిమృత నాయకుండు
నిర్జరమానీంద్ర నికురుంబ విమలస
త్కల్హార శర్వరీకాంతుఁడైన

గీ॥ హరియొసఁగు భోగభాగ్య దీర్ఘాయువులను
ననఘమంత్రి పెగడ భుజంగాత్మజాత
యైనసీతావిజయ రమా హైమవతికిఁ
దద్వరుఁడు సత్యనారాయణోద్వహునకు.

సీ॥ శ్రీమేదినీ బాలికామానసోత్ఫుల్ల
పంకేజభాస్వత్ప్రభాకరుండు
నమితనిర్జర సంఘకమనీయమకుట సం
ఘటితరత్నప్రభాకలిత పదుఁడు

ప్రజ్ఞోచ్చయమోదాద్భుత సౌరభానీకమిర
దంతురవ్యాప్తదిగంతరుఁడు
కరిరాడరాతి నక్రప్రభాభంజిత
చక్రభాసితకరసారసుండు

గీ|| శ్రీరమేశునికృప వలశిదరుగాత
భుజగరాయతనూజయౌ విజయలక్ష్మి
వర్ధమన్నాటి సత్కులవార్ధిచంద్రుఁ
డైన వేంకట సత్యనారాయణుండు.

సీ|| శ్రీరాధికాధరామృత సుధాధారలఁ
గ్రోలువాఁ డఖిలంబు నేలువాఁడు
వక్షస్థలమునఁ బుష్పపుచేరులెన్నియో
వ్రేలువాఁడాగమ శాలివాఁడు
క్షణములోపలను లోకములఁ బెంపముగింపఁ
జాలువాఁ డఘములఁదోలువాఁడు
ననవరతంబు రాగానందవార్ధిలోఁ
దేలువాఁడర్థికేలఁ గ్రాలువాఁడు

గీ|| మేలువాఁడర్థిజనముల పాలివాఁడు
కలిమిచెలిజోడు పాముపు దిలుపఱేఁడు
సకలవేషమ్ములును వేయఁ జాలువాఁడు
వాఁడుమాకోర్కెలీడేర్పు వాఁడు నేడు. 4.

సీ|| శ్రీవనితాధవుండీ వధూవరులకు
సిరిసౌఖ్యములను దయసేయుఁగాత.

శ్రీభారతీశుఁడీ శోభనదాంపత్య
  మునకాయువునొసంగి మనుచుఁగాత
శ్రీమేనకాత్మజా స్వామియాయుంగళికి
  శాశ్వతైశ్వర్య మ్మొసంగుఁగాత
శ్రీవిఘ్నపతికరుణా వంతుఁడగుచునీ
  యమళమ్మునకవిఘ్న మమవుఁగాత

గీ॥ నరయసీతావిజయ రమా హైమవతికి
వల్లమన్నాటి సత్యదేవప్రభునకు
శ్రీమహారాజబిరుద మంత్రిప్రెగడ భు
జంగరాట్కవిమాతంగ మంగళాంగ. 5.

81. సూరిసుబ్బారాయ శాస్త్రిగారు.

వీరి నివాసస్థానము తెనుకు తాలూకా బోడపాడు అగ్రహారము. తెలుగాణి వైదికులు. ఆపస్తంబసూత్రము, భారద్వాజ సగోత్రము. తండ్రి రామావధానులుగారు. తల్లిలక్ష్మాంబ. ప్రభవ సంవత్సర మార్గశిర బహుళనవమీగురువారము జననము. వీరుసంస్కృతపండితులు. శ్రీకాశీలోఁబదమూఁడు సంవత్సరములు గురుకుల వాసముఁజేసి పతంజలిమహాభాష్యశాంతిఁజేసినవారు. వీరిని వ్యాకరణపండితులనుగాఁజేసినవారు బ్ర॥ దండిభట్ట విశ్వనాథ శాస్త్రులుగారు. ప్రకృతము విజయవాడ (బెజవాడ)లోఁ జర్చిమిషన్ సొసైటి హైస్కూలులో సంస్కృతోపాధ్యాయులు.

శ్లో॥ శ్రీసద్గోత్రభుజంగరాయ నృపతేతే భోజపామ్యంకుతః
భోజంపశ్యతి పామరేశుకవితా పాండిత్యమాగాత్కిల
త్వత్తోగౌరవనీయమాన శుభలేఖాదర్శ వేసైవతు
శబ్దశ్లేషవిశేషమాశుకవితా పాండిత్యమాపేద్విరే. 1

శ్లో॥ విద్వద్రాజభుజంగరాయ నృపతేశ్శస్త్రాద్భుతో భూతలే
శ్రీరాజద్విజ రాజరాజకవిరాడ్భూరాజ సామాజికాః
శ్రీమన్మంజులవాణ్యుపాయకృత నానాదేశ కార్యజ్ఞక
త్వన్నామ్నా యది నాగరాజ ముఖినాశేగీయతేత్వద్యశః, 2.

శ్లో॥ శ్రీమంత్రిప్రెగడాన్వయోదధివిధుంపూర్ణేందు మందస్మితం
ముక్తాహారకిరీట కుండలధరం పౌరాజ్యసౌఖ్యప్రదం
ఆపంశాద్భుత ఛత్రచామరయుగం సద్రాజ్యచిహ్నాంచితం
శ్రీమంతం సభుజంగరాయ నృపతిం పాయాదనాదిశ్శివః 3.

శ్లో॥ కస్తూరీ ఘనసారకుంకుమలసచ్ఛ్రీచందనాలంకృతే
సామంతేపిమలేందు రత్నఖచితే వైవాహికేమండపే
పాయాసుస్సవధూవరౌ సవయసౌ సౌభాగ్యభాగ్యోత్తమా
ఆసీనావనిశం తదంజలిపుట న్యస్తాః పవిత్రాక్షతాః 4.

శ్లో॥ కాంచీనూపురహారకంకణ లసత్కర్ణావతం సోజ్వలాం
సీతాం హైమవతీవి పూర్వకజయే నాహూతలక్ష్మీంపరః
శ్రీమద్వేంకట శబ్దపూర్వకలసచ్ఛ్రీ సత్యనారాయణః
కన్యాంపర్యణయద్వదాసు మనసాంవృష్టిస్సువర్ణాపతత్ 5.

శ్లో॥ శ్రీసౌగంధ్యమదాంధ సింధుర ఘటాసంఘట్టనాద్దుస్తరః
దిగ్గోదన్యను విత్తచంద్రవిలసత్కర్పూరదీపావళిః
మంత్రిప్రెగ్గడభుజంగరాయ నృపతేః కన్యాప్రదానోత్సవో
భో భో స్సైఖిలదేశరాజ తవయాకల్యాణసన్మోహనః. 6.

---

82. కాలనాథభట్ట నారాయణశాస్త్రిగారు.

వీరు కాకినాడ తాలూకా, ఆర్యవట్టు గ్రామవాసులు. వైదిక బ్రాహ్మణులు. కృష్ణయజుర్వేదులు. భారద్వాజగోత్రులు. ఆపస్తంబసూత్రులు. కాసలనాడివారు. అనితల్లికలువచేరు శాసనములోను, ముమ్మడిసింగభూపాల అక్కలపూడి శాసనములోను పరిహితాచార్యులయొక్కయు మల్లినాథాచార్యులయొక్కయు వంశములోని కాలనాథీయమను ధర్మశాస్త్రకర్తయయిన కాలనాథుఁడు మొదలు కాలనాథ భట్టయనుగృహనామముగలవారును వైద్యాది సర్వవిద్యా స్వతంత్రులగు వేంకటశాస్త్రులవారి పుత్త్రులును రెండు వందల యేబది రామపట్టాభిషేకములుచేసి యిరువదినాలుగు శ్రీమద్రామాయణ ప్రతులువ్రాసి భక్తులసదక్షిణగానిచ్చిన వెంకన్నగారి పౌత్రులును దమ పూర్వులవలెఁదామును వైద్యవిద్యా స్వతంత్రులును వేదాంతములయందు పరశంశతులును యజుర్వేదమందు సాంగాధ్యాపకులును, నిర్విఘ్నముగనిరువదిరెండువత్సరములు స్మార్తాగ్ని హోత్రము నొనర్చి సప్తపాకయజ్ఞములు జేసిన సూర్యనారాయణశాస్త్రిగారి కనుజులైవారివలనఁ దమవలెసర్వవిద్యలుఁగఱపఁబడివానియం దాచరణము గలిగినవారును, ఉభయభాషాపటిమగలిగి బాణాసురవిజయమను నొకచంపువును, హనుమద్విజయమను నొకగ్రంథమును, సంస్కృతమునఁజేసిరి. ఆంధ్రమున శ్రీరామశతకమును రచించిరి.

శ్లో|| సుహావిహారిహారహృన్మహాసుహా విహారక
స్పృహామహః ప్రవర్ధనోసుహాతిశాయివిక్రమః
అహార్యరాడ్ధరోహరివణ్హీకృతాహిమర్దనః
క్రియాచ్ఛుభాని సంతతం భుజంగరాట్సుతాపతేః 1.

శ్లో|| ఖలాకులాచలాశలప్రలాలసాదరాంచితః
కలాపిలాంఛనప్రియః పలాశనేశనాశనః

బలారిసద్విలాభరుక్కలాఘరాధిసేవితః
క్రియాచ్ఛుభానిసంతతం భుజంగరాట్సుతాపతేః. 2.

శ్లో॥ సురాసురాదరార్చితో మురాంతకః పరాత్పరః
కరారవిందమూర్తి మద్దరాది పంచలక్షణః
ఇరాభరాక రామరారిరాజరాజివారకః
క్రియాచ్ఛుభానిసంతతం భుజంగరాట్సుతాపతేః 3.

శ్లో॥ ఘనాఘనాభవిగ్రహో ఘనాఘనాశనః పరో
వనాశనావసేరతః కునాశనప్రనాశనః
వనాటనాప్తకానవాట నాగపాలనాదరః
క్రియాచ్ఛుభాని సంతతంభుజంగరాట్సుతాపతేః 4.

శ్లో॥ యమాదిమాష్టయోగయుక్ప మాధిగమ్యచిద్ఘనః
కుమాసమాదరార్చి తాంఘ్రిరాదపూరుషఃపరః
క్షమాసమాభిమానభృద్ధ్రుమాదిరాక్షసాంతకః
క్రియాచ్ఛుభానిసంతతం భుజంగరాట్సుతాపతేః. 5.

83. మైనముపాటి హనుమంతరావుగారు.

వీరి నివాసస్థలము వంగవోలుతాలూకా మైనముపాడు. ఆఱువేల నియోగులు ఆపస్తంబ సూత్రము. భారద్వాజగోత్రము. తండ్రి సీతారామయ్యగారు. తల్లి పుల్లమ్మ. విజయసంవత్సర చైత్రబహుళ త్రయోదశి జన్మదినము. ప్రస్తుతము వంగవోలు ఏ. బి. యం. హైస్కూలులో స్కూలు ఫైనలు విద్యార్థులు. అన్నలు రాఘవరావుగారు వెంకటప్పయ్యగారు. వీరు రచించిన గ్రంథములు:—1. రంగనాయక తారావళి. 2. తానీషా. (విషాదనాటకము.)

ఉ॥ శ్రీమహనీయరూపకళవిశేష, సమంచిత వాగ్విలాస, యా
భూమిధరాత్మజాత, పరిపూర్ణదయాకర, లోకమాత, మా
కామితముల్ సతంబు ననుకంపమెయి న్వెలయించుతల్లి, మా
హైమవతీవధూటి మన హైమవతిం బతితోడఁ బ్రోచుతన్. 1.

ఉ॥ కూఁతువివాహమంచుఁ గవికోటులఁ బిల్వఁగఁబంచివారిచేఁ
గైతలనందివారలను గౌరవమొప్పఁగ నాదరించి వి
ఖ్యాతిదిగంతభూముల నఖండముగా నెలకొల్పినట్టి యి
ఖ్యాతతపుణ్యమూర్తి సుజనావనదక్షు భుజంగరాయనిన్
భూతనయామనోహరుఁడు పూర్ణచిరాయురుపేతుఁ జేయుతన్. 2.

సీ॥ జిహ్వాద్వయంబునఁ జెలఁగియుండుటఁజేసి
యేకజిహ్వాత్వంబు నిలను నిలుప
నెమ్మిరంధ్రాన్వేషణమ్మొనర్చుటను రం
ధ్రాన్వేషణత్వంబు నడఁగఁజేయ
నేలపైఁ బ్రాకుటంజేసి దుష్టగణంబు
నేలపైఁ బ్రాకించు నేర్పుసూప
పక్షపాతంబునఁ బాఁగఁజెందుటఁజేసి
పక్షపాతగణంబు భంగపఱుపఁ

గీ॥ గోరితొలిభవమందలి కొదువలెల్లఁ
దీరిచికొనంగ నచ్చియుదీర్ణలీల
నవతరించిన భుజగుఁడో యనఁగమించె
నమలయశుఁడు భుజంగరాయాభిధుండు. 3.

సీ॥ మహనీయకావ్య నిర్మాణ ధుర్యులరన
భవదీయకృతకావ్య పాళిసాక్షి

పండితసమ్మాన్య భావనులరసజ్ఞా!
సకలాంధ్రపండిత సభయెసాక్షి
అతులసంపద్విరాజితులన మీకున్న
రాజాది బిరుదవర్గంబెసాక్షి
ధర్మమార్గానువర్తన తత్పరులన మీ
కాంతమొల్కెడిముఖ సరణిసాక్షి

గీ॥ ఇన్నిఁటికిమీదుకీర్తి యత్యున్నతముగఁ
బర్వఁగడుఁజెన్ను మీఱునీ యూర్విసాక్షి
మంత్రిపెగ్గడవంశ్య! సమ్మాన్యచరిత
సకలజనగేయ! రాజాభుజంగర్యాయ! 4.

ఉ॥ ఆయతచారులోచనుఁ డహర్పతితేజుఁడభీష్టసిద్ధుఁడుఁ
బాయక యెల్లవేళలను భక్తులకోర్కెల దీర్పువాఁడునా
రాయణుఁడబ్జకుంభియుఁడు రాజిలలామఁడు శౌరిసత్యనా
రాయణుఁలక్ష్మితోడ ననురాగునిఁజేయును గాతసర్వదా. 5.

84. ఎడవల్లి శంకర సోమయాజిగారు.

వీరి నివాసస్థలము కృష్ణా డి॥ తాలూకా నందిగామ. తెలుగాణి వైదికులు. ఆపస్తంబసూత్రము. ఆత్రేయసగోత్రము. తండ్రి అప్పయసోమయాజిగారు. తల్లి సీతాసోమి దేవమ్మగారు. వృష సంవత్సర మాఘ బహుళ అష్టమి వీరిజననము. ఆమూలాగ్రముగఁ గృష్ణయజుర్వేదము మూలమును, ఆధానపంచకము శ్రౌతమును, గర్భాధానాది షోడశకర్మలను సంస్కృతాంధ్రకావ్యములును, కర్మకాండ ననుసరించిన యాపస్తంబధర్మశాస్త్రమును, జ్యోతిష శాస్త్రమును, ఆమూలాగ్రముగ శైవాగమములను అధ్యయనించి విద్యార్థులకుఁ జెప్పుటయేగాక దక్షిణవల్లూరు యిస్టేటు శాఖావారి యిలాకా

కోప్పాక మొదలగు వింశతి క్షేత్ర స్థలములయం దాచార్యత్వము వహించి శైవాగమ, స్మార్తకర్మలను, పిఠాపురాబాదు మొదలగు ననేక స్థలములయందు శతావధానములును, మహాపండితాగ్రేసరుల యెదుట నిరాతంకముగా నెరవేర్చి, ఆగమజ్ఞ, శిఖామణి, యాజ్ఞికాగ్రణి, శతావధాన వేది, యను బిరుదములతో బంగారు పతకములను బహుమతుల నందిన వారు. ఇపుడు లక్షణగ్రంథములఁ జదివి కవిత్వముఁ జెప్పనేర్పరియగాక కష్టసాధ్యమగు శతావధానముతో సహా, అష్టావధానమును జేయుచున్నారు. మఱియుఁ గర్మకాండ ననుసరించిన ధర్మశాస్త్రములయందుఁగల రహస్యాంశములను, ఆంధ్రీకరించుచున్నారు.

“శతమానం భవతి శతాయుః పురుషః శతేంద్రియ ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి.”

ఉ॥ శ్రీకరుఁడవ్యయుండు సురసేవితుఁడాద్యుఁ డనంతుఁడుర్విలో
భాకరుఁడాది ఘోణి సుమబాణునితండ్రియనారతంబునీ
లోకములెల్లనిండి మనలో వసియించెడు శౌరిలక్ష్మియున్
మీకొనగూర్చుచెప్పుడును మీరలుకోరిన కోర్కెలన్నియున్. 1.

ఉ॥ సూరిజనాళినింగనినఁ జూపవలెంగడుభక్తి, బీదల
న్నోరుపుతోడఁగావవలె నుండినయంత కొలందిదంపతుల్
మీఱినప్రేమలన్నొకరి మీఁదమఱొక్కరు జూపఁగావలెన్
ఊరుప్రవేశమున్ననిన యింటికపారపు కీర్తిఁదేవలెన్. 2.

గీ॥ సేనముక్త్యాల వల్లురాస్థానములను
మన్ననలఁబొంది బిరుదులంగొన్నవాఁడ
వేదశాస్త్రాది బహువిద్య విదుఁడనిట్టు
ప్రేమనెడపల్లిశంకర సోమయాజి. ౩.

85. ఓంకారము గురవరాజ కవిగారు.

వీరి నివాసస్థలము నెల్లూరుజిల్లా కనిగిరిదుర్గము తాలూకా వల్లగండ్ల గ్రామము. ప్రస్తుతము విద్యార్థిత్వమున గుంటూరుజిల్లా నరసారావుపేట తాలూకా కొప్పురములోనుండిరి. కాస్యపగోత్రులు. తండ్రి వేంకటసుబ్బరాజుగారు. తల్లి రామానుజమ్మగారు. జన్మదినము జయసంవత్సర కార్తీక బహుళ పంచమీ సోమవారము. ఆశుకవిచక్రవర్తుల శిష్యులు. అష్టావధానా శుకవిత్వముల నిప్పుడిపుడె యభ్యాసపడుచుండిరి.

శా॥ రాజత్సత్కవితాభిసర్ధనత గీర్వాణాంధ్రభాషాద్వయిం
దేజస్స్ఫూర్తిఁగొనంగఁజేసిన జగద్విక్రాంత కీర్త్యున్నతుల్
భోజక్ష్మావర కృష్ణరాయనరపాలున్ కున్న మత్కారమే
యోజంగాంచఁగ వర్ష్ణులట్టిదు భుజంగోర్వీశుఁడోసత్కవుల్. 1.

ఉ॥ ఏతరుణీమతల్లికృప యించుకఁబర్వఁ బోవుతేముతే
నాతికి గేహమబ్జము జనార్దనుఁడేసతి జీవితేశుఁడే
భీతకుగంగలోచనకు జెల్వుచెలుల్వని కత్తెలాసరో
జాతదళాక్షిలక్ష్మికృప నాకువధూవరుల న్నితాంతమున్. 2.

మ॥ మురువుంజూపి రమాసతీమణికి సమ్మోదంబు ప్రాపింపభా
స్వర వైకుంఠపురీ నిశాంతము మునీశవ్రాత మునీడ్వడిను
స్థిరచిత్తంబునఁ బాలవెల్లినదుమన్ దీప్యత్సుఖంబందుశ్రీ
ధరుఁడక్రాంతము నీవధూవరుల నొందంజేయుతన్ సౌఖ్యమున్. 3.

మ॥ కరిచర్మంబును బన్నపేరులును భిక్షాపాత్రముంగాంచి యీ
శ్వరుఁడీతండగు మాకుమారికిఁడో ప్రాణేశుండంచుల్లసం
బురహింజూపెడి చెల్మికత్తియల మోముందమ్మిచే వాగింగా
శ్వరుమద్యావహ వుటేరఁదేల్చిన యుమావామాక్షి మిమ్మెల్లా

శా॥ రాజశ్రీ శారదరౌద్రి మేల్వచుదముల్ రాజిల్ల నెవ్వాఁడు రా
రాజుల్ సత్కవిరాజులున్ బొగడఁగన్ రాజ్యప్రతంత్రంబులన్
దేజం గాంచియు సత్కవిత్వకలనన్ విద్యావిశేషమ్మునన్
భ్రాజత్కీర్తిని గొన్నరాట్కవిసుతం బ్రాపించుఁగళ్యాణముల్

సీ॥ మీతల్లిదండ్రులమేయు సౌఖ్యాఢ్యులై
కనికరమ్మున మిమ్ముఁగాంచుచుండ
స్తుతభావసౌభాగ్యవతి హైమవతి భవ
దర్థాంగియానంద మందుచుండ
మీయుత్తమాములు శ్రేయస్సమున్నతి
వంశాభివృద్ధిగా వఱలుచుండ
సోదరీసోదరా మోదంబులోడ మీ
యెల్లబంధువుల మేలెసఁగుచుండ

గీ॥ నవనిమీయిల్లె యిల్లుగానమరుచుండ
మఱపురానట్టి చెలిమిమమ్మరయుమయ్య
రాజదోంకారపుంగురు రాజకవిని
అమలగుణధుర్య సత్యనారాయణార్య 6.

86. గుండు సోమనాథశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము ఖాశింకోట. కరణకమ్మవైదికులు. ఆశ్వలాయన సూత్రము. అగస్త్యగోత్రము. తండ్రి బుచ్చయ్య శాస్త్రిగారు. తల్లినరసమాంబ. ఆనందసంవత్సర ఆశ్వయుజ మాసమందు జన్మించిరి. వీరాంధ్రగీర్వాణసాహిత్యములందును, వ్యాకరణశాస్త్రమందును, సంస్కృత కవిత్వమందును ప్రవీణులు. పెక్కురను సాహితీవంతులనుగాఁ జేసినవారు. వీరుచాలకాలమునుండి ఖాశింకోట సంస్థానాధిపతులగు శ్రీమారెళ్ల వేంకటాచ్ఛెలము పంతులువారి యా

స్థానవిద్వాంసులు. వీరు రచించిన గ్రంథము, భీమవిక్రమము. వ్యాయోగము. అముద్రితము.

శ్లో॥ కల్యాణంకలధౌతకాంతి కలితః కల్యాణసత్కార్ముకః
కల్యాణాంబరబాణపాణిరనిశం కల్యాణనామోజ్వలః
కల్యాణాలయసర్వసద్గుణనిధిః కాంతోజ్వలద్విగ్రహః
దంపత్యోర్విదధాతుశంభురుమయాసాకంసదానందధీః 1.

శ్లో॥ గౌరీపాదపయోజ సంగ్రహవిధౌ ప్రస్విన్న సర్వాంగుళిః
పాషాణాక్రమణా సహిష్ణురసకృన్మంచన్నివాలంబయన్
పర్యాయేణపదానిసప్తవిధివ ద్యోంకారయానీలయా
దంపత్యోరను రాగమాకలయతాదన్యోన్యమావ్యశ్శివః

శ్లో॥ మార్కండేయ సమాయుషావితను తావ్మార్తాండచంద్రానలై
ర్భాస్వత్ర్యంబక సుందరాశ్యరుచిరస్సే త్రరాధరో ష్ఠోజ్వలః
శ్రీగౌరీపరిరంభ సంభృత లసత్కాశ్మీరవక్షస్థల
శ్రీమృత్యుంజయనామశోభితయశా బాలావివాదంపతీ. 2.

శ్లో॥ కాంతాంవత్ససితత్పహోదరయుగం నేత్రేచ హారావళౌ
బిభ్రత్తత్పితురంకగస్సకుతుకోనాభౌచతన్మందిరం
పాదయోర్హైమవతింపధూంవరమిమం శ్రీసత్యనారాయణం
దత్వాయుశ్శతమక్షయాఖిలసుఖంప్రీతంచలక్ష్మీపతిః 3.

87. ద్వివేదినారాయణశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము వింజరము. ఆరామద్రావిడులు. ద్రాహ్యాయణసూత్రము. భారద్వాజగోత్రము. తండ్రి వేంకటరామశాస్త్రిగారు. తల్లి శాగాంబ. సర్వధారి సంవత్సరమాఘశుద్ధైకాదశి జన్మదినము. వీరుసామవేదమందును,

సంస్కృతాంధ్రసాహిత్యములయందును. నుభయకవిత్వములయందును బ్రవీణులు. వీరు స్వగ్రామమున సంస్కృత పాఠశాలలోఁగొంతకాలము ఉపాధ్యాయులుగానున్నవారు. మద్రమండలస్థ సంస్కృతకలాశాలా పరిశోధకులగు, రా. కృష్ణమాచార్యులవారివల్ల బాలసరస్వతీ బిరుదంబును, కాకినాడ తాలూకా బోర్డు ప్రెసిడెంటుగారగు గంటిసుబ్బానాయఁడుగారివల్ల, ఉభయభాషాకవిబిరుదంబును బొందినవారు. ప్రస్తుతము, ఎర్నగూడెము, గౌరీపట్నము ప్రొప్రయిటర్లు చిత్రాడగ్రామవాస్తవ్యులునగు శ్రీరాజాచెలికానిలచ్చారావుగారియొద్ద నాస్థానపండితులుగనున్నవారు. వీరు రచించిన సంస్కృతాంధ్ర గ్రంథములు:—1. శృంగారరసాయనభాణము, సంస్కృతము. 2. స్తోత్రరత్నావళి, సంస్కృతము. 3. విక్రమోర్వశీయనాటకము, సంస్కృతమునకుఁదెనుఁగు. 4. రత్నావళి, సంస్కృతమునకుఁదెనుఁగు. 5. జానకీపరిణయనాటకము, సంస్కృతమునకుఁదెనుఁగు. 6. రుక్మిణీకళ్యాణము, అచ్చతెనుఁగు, 7. హాస్యసుధానిధి, (బిద్దచట్టీయము) 8. రసాభాసము, 9. మురారిశతకము. ప్రస్తుతము కాళికాపురాణము ఆంధ్రీకరించుచున్నారు.

శా॥ శ్రీరాజీవ ముఖీపయోధరలసచ్ఛ్రీగంధసంవాసిత
స్ఫారోదారభుజాంతరుండు ధరణీభామామనోభర్తగం
భీరస్వాంతుఁడనంతుఁడాశ్రితజన ప్రేష్ఠుండు విష్ణుండు ప్రా
గ్భారంబోముత నీసధూవరులఁదాఁగారుణ్యభావంబునన్. 1.

శా॥ శ్రీవాణీకలభాషిణీ హృదయనీరేజాత భానుండుచి
ద్భావుండిద్ధలలాటలేఖనకళావ్యాపార పారీణుఁడున్
దేవేంద్రాది సురాభిపూజితుఁడునై దీపించులోకత్రయీ
దేవుండీవుతనీవధూవరులకున్ దీర్ఘాయురారోగ్యముల్ 2.

ఉ॥ శ్రీయువతీ లలామయు నశేషసురార్చితుఁడైనయాదినా
రాయణమూర్తియున్ భుజగరాయయనుంగుఁగొమార్తయైనసీ

తాయిశ్రీఁదర్శతి ప్రియుఁ డుదారసుకావ్యుఁడునైనసత్కవా
రాయణరావుకున్ సిరిఁజిరాయువొసంగుతఁ జేర్మితోడుతన్   3.

సీ|| వాణీవిరించులవలె నుందురందుమా
వారికేదోకొంతపోరుకలదు
శ్రీకేశవులరీతిఁజెలఁగుదురందుమా
వారికైనను లోటువరలుసుంత
యలపార్వతీశులవలెనుందు రందుమా
వారికైనఁగొంతపరిధవిల్లు
రతిమన్మథులపోల్కెఁ గ్రాలుదు రందుమా
వారికైనఁదనరునారడియును

గీ|| భళిర ! యీదంపతీ కృతభాగ్యమహిమ
యేటిలోటునుగనసున్న యేడనైన
వీరికిని వీరెసాటియై వెలయుచుండ్రి
సకలసుకవీంద్రగేయ భుజంగరాయ   4.

శా|| పార్వత్యాః పరిణీతిమంగళ విధౌతత్కేశహస్తంపున
ర్జ్ఞాత్వాబహ్వమితీశభూషణ చయోనప్రోత్తమాంగోజ్ఝితా
పశ్యంతంజగదీశ్వరః ప్రహసితో హస్తేనసందర్శ్య చ
దేవ్యాఃపాతువధూవరౌ సకరుణంచంద్రార్ధచూడామణిః.   5.

88. బొగ్గవరపు శ్రీరామ శర్మగారు.

వీరి నివాసస్థానము త్రిపురుషోద్దేశముగ గుంటూరు జిల్లా వినుకొండ తాలూకా చితాపురం అగ్రహారము. ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రము. భారద్వాజసగోత్రము. తండ్రి సుబ్బరాయకవిగారు. తల్లిసీతమ్మగారు. విరోధికృత్సంవత్సర చైత్రబహుళ 30 బుధవారము. అశ్వనీ నక్షత్రయుక్త

జన్మదినసము. పితామహుఁడు పాపరాజామాత్య భూషణము. వీరాంధ్రగీర్వాణభాషాభిజ్ఞులు. మిశ్రభాషాకవితాభిజ్ఞులు. “విగతభవపాశ ! అలవాలవేంకటేశ” అని భాగవతకథతో సీసశతకమును జేసిరి. వీరికి పితగారైన సుబ్బరాయకవిగారు అన్నివిధముల నాజనకసముతే “భద్రగిరిసీతారామచంద్రప్రభో” అనిరామాయణకథతో శతకమునుజేసిరి. (మూఁడు యామములలో) వీరు వడ్లమన్నాటి వేంకటాచల ప్రభువుగారియొద్ద నాస్థానపండితులు. విశ్వగుణాదర్శము తెనుఁగు ప్రకరణకర్తలు. వీరు పెక్కురను బంచకావ్యములను బఠింపించిన విద్యాప్రదులు. వీరీ యీ శ్రీరామశర్మగారికి ఫాలమందు పాదధూళితిలకమిడి, “ఒ, న, మః,” మొదలు, ఆంధ్రగీర్వాణ సాహిత్యపారంగతునిగఁజేసిరి. ఈశ్రీరామశర్మగారును వైదిక వైష్ణవనియోగి భేదవృత్తిలేక, అనేకకులకు మురారినాటకమునఱకు సాహిత్యకవితా విశేషబోధనలు జేసిరి. వారు గద్వాలమొదలు సంస్థానములలో రాజీనాస్వీకారులైయున్నారు. రామోపాసకులుగాన, “రామవిభుండు మనపాలఁగలండు విచారమేటికిన్” అనుమకుటముతో శతకముంజేసిరి. బళ్లారి జిల్లాహరపనహళ్లిలో వడ్లమన్నాటివేంకటాచల ప్రభువుడిప్టీకలెక్టరుగానుండి తాలూకా గుమాస్తాపనినిచ్చి చేయించిరి. తర్వాత నిప్పటికి సంవత్సరము క్రిందటివఱకు అచితాపురగ్రామ గ్రామణిగానుండి ప్రస్తుతము నరసరావుపేటలో స్థిరమైననివాసమందిరమును, ఏర్పరచుకొని సకుటుంబముగ వాస్తవ్యులయిరి.

మ॥ తనుసౌఖ్యంబున, గానమాధురిని, గాత్రశ్రోత్ర పర్వంబుఁగ్ర
స్సనఁగల్గించుచు, సృష్టికార్యమునకున్, వాఁడోడు జేఁదోడునై
యనుమోదంబిడువాణి, నాస్యగృహ మందత్యంతమూ ప్రేమని
ల్పినలోకేశ్వరుఁ డీవ్వధూవరుల సప్రేమమ్ముగాఁ బ్రోచుతన్.1.

సీ॥ పలుకువెలందితోఁబలుకఁ బ్రాఁజగువ్రలఁ
గన్నవేలుపు, బెద్దఁగన్నవాఁడు

కడకంటనుడివోని కలుముల వెలయించు
కలుముల జవరాలు గలుగువాఁడు
కొలలనువిదలింపఁ గలుగు వేలుపుటేటి
మిన్ననుగూఁతుగాఁ గన్నవాఁడు
వేఁడివెలుంగురేవెల్గు జోదునుగనుల్
గాజగాలను నేలఁ గలుగువాఁడు

గీ|| పాలమున్నీటి తరగలఁదేలువాఁడు
మన్నుమిన్నునుదానయి యున్నవాఁడు
నైనవెన్నుఁడుప్రోచుని యాలుమగలఁ
గోరుకోరికలెల్లఁ జేకూరఁజేసి. 2.

మ|| సురలున్ సర్వదిశాధిపుల్ ప్రమథులున్ జోహారులర్పింప, నా
హరియున్ స్రష్టయు, సృష్టికార్యములఁ గర్తవ్యంబులుం దెల్పఁగన్
గిరిరాణ్ణందనియర్ధదేహమున రాణింపంగ భద్రాసన
స్థిరతన్ వెల్గిన రాజశేఖరుఁడు రక్షించున్నిమ్మున్ దంపతుల్. 3.

సీ|| పిలిపించెనేమేటి ప్రేమదైవాఱంగ
సుకవిపండితకదంబకము నేఁడు
పెట్టించెనేమేటి ప్రీతిమైనిష్టమృ
ష్టాన్నముత్కృష్ట మేకాధ్వరముగఁ
గప్పించెనేమేటి కాశ్మీరపున్ సేల్వ
లిమ్ముగావిద్వదంసమ్ములందు
వెలయించెనేమేటి విమలయశంబఖి
లాశాంగనామణీహాసితమవఁగ

గీ|| నట్టిసుకవి ప్రభువరేణ్యునఖిలగణ్యు
భుజగభూపాలదేవేంద్రుఁబుణ్యసాంద్రు

పరగుణనిధానుసుకవితావర్ధమాను
శ్రీసతీవల్లభుండు రక్షించుఁగాత. 4.

సీ॥ కవిరాజభరణ జంగమదేవతాభూజ
భూజనస్తవనీయపుణ్యతేజ
తేజఃప్రభావసాధిత సర్వరిపురాజ
రాజన్మహాభాగ్య రాజరాజ
రాజీవలోచనారసికత్వరతిరాజ
రాజతాచల శివప్రగానరాజ
రాజాశ్వరాజ నిర్మలకీర్తిసురపూజ
పూజనీయోజ్వల పుణ్యగణ్య

గీ॥ గణ్యమంత్రిపెగడ భుజంగనృపవర్య
ధైర్యజితహేమనగవర్య ధరణిధుర్య
సతిసుతభ్రాతృజామాతృసహితుమిమ్ము
విధిహరిహరులు బ్రోతురు విహితగతుల. 5.

ఉ త్ప ల మా లి క .

శ్రీరమణీశశంకరు లచింత్యపవిత్ర చరిత్రులిప్పుడే
లూరుపురీవరంబునను లోచనసంపదసార్థకంబుగా
హారివివాహవేళయని హైమవతీ సతిసత్యవేంకట
త్స్మారమణీశయుక్తుఁని సర్వసుపర్వసమేతులైనయా

పారసగర్భవాసవుల సారెకుఁజూచి జయాదిహోమమం
దేరసయుక్తహవ్యములు నిర్మలనిస్తులచిత్తులైనకే
సారెకునారగింపవహసాదని వారును వారివారలం

గూరిమిఁబిల్చుకొందుఁ జమకోరిక దీరభుజించు వేళని
స్సారపుకూఁగ లేనహి పసారమునన్నము భక్ష్యభోజ్యముల్
నోరులు మూరఁజేయఁగదనోద్య పదార్థములేళమైనలే
దోరిటనూరు గాయలు మహోన్నతరుచ్యములంచుఁదించుమం
దారసుమాళి గంపలునవారతము న్వెసఁగ్రుమ్మరించిరా
భేరిమృదంగతమ్మట విభేదము గ్రాహ్యముగాకయుండెన
ల్లారమణీయలాస్యగతి లాలసపల్కులుగల్గు హేమరం
భోర్వశిఁగూడి పాడఁగ విమోహితచిత్తులు విప్రులైరిప
హ్వారమణీయతంచనిరి వైశ్యులుబాహుజులప్పుడేతమిన్
సారెకుఁగూడ యత్నములె సల్పిరిపాదజులేమనన్వలెన్
ధీరులువేదవేత్తలును దివ్యము భవ్యమటంచుఁబల్కుచున్
సారెకునాది దంపతులె సాటికి మాటికి వీరి కంచువే
దేరితవాక్యవైఖరివదించిరి నూరు పదారువర్షముల్
గూరిమిఁబుత్రపౌత్రులను గుంపులు గుంపులుగాఁగనన్వలెన్
ధారుణినన్న యప్పశెతధాస్తనిరావారి శంకరుల్ దయన్. 6.

89. భోగ్గవరపు రామకృష్ణశర్మగారు.

వీరి నివాసస్థలము గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా చిలాపురము అగ్రహారము. ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రము. భారద్వాజసగోత్రము. తండ్రి శ్రీరామశర్మగారు. వికారిసంవత్సర శ్రావణ బహుళ ౮ ఆదివారమర్ధ రాత్రివేళ శ్రీకృష్ణోద్భవకాలమందు జనించిరి. ఇప్పటికి పదునేను సంవత్సరములు. నైషధకావ్యము పఠించుచున్నారు.

శ్లో॥ శ్రీమన్మత్రిపెగడ శ్రీమద్వద్ధమహ్నాటి వంశజా
రాజాభుజంగరావ్వేంకట్రామ ప్రభుసుతావిమా 1.

శ్లో॥ శ్రీహైమవతి సీతావిజయలక్ష్మీ ముదోద్వహన్
శ్రీమద్వేంకట సత్య శ్రీనారాయణవిభుర్బభౌ. 2.

శ్లో॥ యథాగౌరీపరిణయే శంకరోలోకశంకరః
సీతాపతీరుక్మిణీ కావివాదోద్వాహమహోత్సవే 3.

శ్లో॥ యావద్వసుమతీభాతి యావచ్చంద్రదివాకరౌ
తావదేతౌ నరౌ పుత్త్రపౌత్ర నప్తృభిరావృతౌ
మహదైశ్వర్యసంయుక్తౌతిష్ఠేతామాశిషాసతాం. 4.

శ్లో॥ యావత్తిష్ఠతి కాశ్యపీశ్వరకృపా సంశోభితానందితా
యావచ్ఛంకరభాష్యసార లహరీసద్బుద్ధిభాజాంహృది
యావన్ద్రామకథా సుధామధురిమా యావద్భవశ్శంకర
స్తావత్పుత్త్రికపౌత్రనప్తృసహితావాస్తావిమౌదంపతీ. 5.

శ్లో॥ యావచ్చంద్రదివాకరౌగగనగౌ యావద్ధ్రువస్సుస్థిర
స్తారామండల మభ్రగంహరిహరౌ రక్షాభిశిక్షాకరౌ
ధాతాస్థావరజంగమ త్రిభువన స్రష్టానలోర్ధ్వంజ్వలే
త్తావత్పుత్త్రికపౌత్రనప్తృసహితా వాస్తావిమౌదంపతీ. 6.

90. బుల్సు మల్లుసోమయాజులుగారు.

వీరి నివాసస్థలము గోదావరి జిల్లా రాజవోలు తాలూకా పొడగట్ల పల్లి రామచంద్రపురము. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రము. గౌతమస గోత్రము. తండ్రి షడంగసహితవేదాధ్యయన సంపన్నులన్నవతి గ్రహీతలగు వెంకయ్యగారు. తల్లి సుబ్బమ్మగారు. వృషసంవత్సర మార్గశిర బహుళ చతుర్థిజన్మదినము. వీరు వేదమందు ఘనాంతమునఱకును త్రిభాష్యము వ్యాస శిక్షవగైరాలక్షణగ్రంథములయందును శ్రౌతమందును, ఆధానపంచకమునఱ కును స్మార్తమందుఃబూర్ణముగాను సాహిత్యమందు సంస్కృతములోను

ప్రవీణులు. వర్తమానమునందు వీరు ఊర్లాము సంస్థానాధిపతులగు కందుకూరి లక్ష్మీప్రసాదరావుగారు చేయించిన ప్రమాదీచ సంవత్సర శ్రావణీసభయందు అగ్రేసరత్వమును వహించి యున్నారు.

శ్లో॥ అంకేనాధునిషేదివాన్ గిరిసుతా వక్షోజదుగ్ధంపిబన్
వస్యోరోజజిఘృక్షయాం నిజకరం వ్యాకుచ్య చాపల్యతః
వక్షోజేసతి తత్రతద్గతఫణిన్ దృష్ట్వామృణాళాంకుర
భ్రాంత్యాసాదరమస్పృశత్సగణితామ్ పాయాదిమాదంపతీ. 1.

శ్లో॥ శ్రీమద్భూరిభుజంగరాయ విదుషం పుత్రీ వివాహోత్సవం
ద్రష్టుంసమ్యగుపేత్యశైల తనయా శ్రీసత్యనారాయణః
తన్నామ్నాలసతశ్శ్రియం వరవధూయుగ్మస్య దీర్ఘాయుషం.
దత్వారక్షతుపుత్రికాతతి మరం పుత్రప్రకర్షోన్నతిః. 2.

91. భువనగిరి విజయరామ శాస్త్రిగారు.

వీరి నివాసస్థలము గుంటూరు. తెలుఁగునాటి వైదికులు. ఆపస్తంబ సూత్రము. భారద్వాజగోత్రము జనకతండ్రి పట్టాభిరామ సోమయాజులుగారు. తల్లిబ్రహ్మేశ్వరమ్మ. పాలకపితపట్టాభిరామ శాస్త్రిగారు. తల్లి రంగనాయకమ్మ. తారణ సంవత్సరమాఘశుద్ధ ౧౫ జన్మదినము. గుంటూరు కలెక్టరుకచెహరీలోనుద్యోగము. 1. జీవయాత్ర, 2. భీష్మచరిత్ర, 3. హరిహరనాథశతకము, 4. మతవైచిత్ర్యము. ఇవి వీరిచే రచియింపఁబడినవి.

శా॥ శ్రీకళ్యాణగుణాకరుండు, సుఖసంజీవుండు, సంతానభా
గ్యాకల్పుండు, యశఃకరుండు, శుభగవ్యాపారి, యాశౌరి, యా
యాకాలంబుల, నీవధూవరుల కాయాభావసంభావనో
త్సేకుండై, సతతంబు వీరలను, ధాత్రిప్రేమరక్షించుతన్. 1.

సీ॥ ఇచటసంగీత సాహిత్యసభలఁ గూడ
రావమ్మ నీవుసరస్వతమ్మ!
ఇటనిత్యకళ్యాణ మెసఁగుచున్నదిరమ్మి
లక్ష్మియిందిడి వేగలక్ష్మియమ్మ!
ఇందువేదాళి కహీనసత్కృతిగల్గె
రావయ్యయిటుబ్రహ్మదేవరయ్య!
ఇచటభక్తజనులు నిన్నేగొల్చెదిరమ్మి
ధీయుక్తిచెలఁగ నారాయణయ్య

గీ॥ యనుచువేంచేసి విప్రయుగ్మాళినిలచి
సేసలిడిశ్లోకములన్ని యుఁజెల్లునట్లు
దీవనలసల్పుచున్నారు దేవతలిదె
సత్య హైమవతులకు భాస్వన్మతులకు. 2.

సీ॥ గుత్తులై నెత్తావిఁగురియు పుష్పవనంబు
నందుఝుమ్మనుతేంట్లయారవంబొ
చిగురుటాకులకునైజేరి సందడిఁజాలు
శుకపికాలాప విశుద్ధరవమొ
ఆత్మరవానుగుణ్యధ్వనింబ్రతిహాయ
పికజాతసముదయోద్వేగరవమొ
మందమందానిలస్పందమాన శిఖావ
తీనాట్యసహితసుధ్వానమొక్కొ

గీ॥ నాఁగఁదనరు మనోహరరాగములను
బ్రీతనైతివటంచు విఖ్యాతవాణి
తొయిదునలఁజేరి మంగళహారతి నిదె
సత్య హైమవతులకు భాస్వన్మతులకు. 3.

సీ॥ మినుకు మినుకుమంచు మెఱయుచుండెడునీకు
స్థిరకాంతిగలదె వసిష్ఠుకాంత
కధికుఁడే లేరంగ నమృతాన మేగాని
యొసఁగుచేస్థిరభూతి యింద్రుపతికి
ప్రౌఢకవిబ్రహ్మ బరఁగునంతకె గాక
స్థిరమైత్రిగీర్పతిబ్రహ్మలరయఁగలరె
ఆర్తరక్షణకునై యవతరింపక కాక
స్థిరభోగమలరునే హరికిసిరికి

గీ॥ వారివలె వీరిదాంపత్యభావమెసఁగ
కేలస్థిరవృత్తి దనరవభీష్టసిద్ధి
చెలఁగవలెనంచు దీవనల్ సలుపుఁడిపుడు
సత్యహైమవతులకు భాస్వన్మతులకు. 4

సీ॥ గంగాసముద్ర సంగమమట్లు సంతత
సంపూర్ణసౌఖ్యంబు జరుగవలయు
భూతముల్నాల్గునిప్పుడమిఁగొల్చెడిరీతి
మిత్రాదులెందును మెలఁగవలయు
సవితృసత్కర సహస్రముభాతి నధికసం
తానమాత్మయశంబుఁదాల్పవలయు
ధ్రువమండలఖ్యాతి దోఁపంగఁజిరతరా
యుష్యంబుఁగీర్తియునొనరవలయు

గీ॥ వలయునవి యవియనుచుఁదెల్పంగనేల
గ్రహములతి శుభులగుచునగ్గలముఁగాఁగ
వలయునన్నియు నిడుచుండవలయుఁ జెపుదు
సత్యహైమవతులకు భాస్వన్మతులకు. 5

సీ॥ శ్రీకరకనకభాషికసుకల్పకమెప్డు
సరసనొసఁగుఁగాత శ్రౌతహితము
ధీమతిమహిమ సంధిలనిలనలగౌరి
ముదమునోమునుగాత భూతహితము
ఇందిర దినదినమెసఁగిసస్యసమృద్ధి
గలుగఁగఁగనుఁగాత ఖ్యాతహితము
తలఁబ్రాలఁజెలఁగుత తద్ధితమితపూర్తి
మనుమహోమహపూత మతహితమ్ము

గీ॥ వీవివితరణ నిజదేశభావిరతుఁ
వీర్యమతి ధైర్యము నవార్యవీర్యపటిమ
తవరుఁగావుత నెప్పుడీదంపతులకు
సత్యహైమవతులకు భాస్వన్మతులకు. 6.

92. జ్యోశ్యులవెంకటశాస్త్రిగారు.

శ్లో॥ షణ్ణమన్నాటి వంశాబ్ధిశశాంకాయపరాయచ
వేంకప్పయజ్వనోనప్త్రేసుశీలాయసుధీమతే. 1.

శ్లో॥ వేంకటాచల పౌత్రాయ వేంకట్రామార్యసూనవే
కౌండిన్య గోత్రసంభూత సత్యనారాయణాయచ 2.

శ్లో॥ భుజంగరాజనప్త్రీంచ మల్లికార్జునపౌత్రికాం
భుజంగరాజస్తనయాంజయలక్ష్మీం సుధార్మికాం. 3.

శ్లో॥ లక్ష్మీంహైమవతీ నామ్నీంకన్యాంప్రాదాత్సుధార్మికః
సీతాకల్యాణవిధివత్కృత్వారాజా ప్రయత్నతః 4.

శ్లో॥ సర్వాన్దేవాంశ్చసంపూజ్య వివాహేతుయథాక్రమం
అతృప్యదన్నదానేన భూదేవాంశ్చ సమాదరాత్. 5.

శ్లో॥ సుబ్రహ్మణ్యదయస్సర్వ ఆయురారోగ్యసంపదః
దంపతోశ్శ్రేయసోస్సమ్యగ్ధత్వా రక్షంతుసర్వదా. 6.

శ్లో॥ మంత్రిప్రెగడవంశాబ్ధి సోమస్యస్వస్తునిత్యశః
భుజంగరాయాధిపతే పుత్త్రపౌత్రప్రవర్ధనం 7.

93. అల్లమరాజు సోమకవిగారు.

వీరి నివాసగ్రామము గోదావరిజిల్లా పిఠాపురము తాలూకాలోఁ జేరిన చేబ్రోలు. చిత్రభాను సంవత్సర భాద్రపద బహుళ సోమవారము వీరి జననదినము. హరితసగోత్రము. ఆపస్తంబసూత్రము, తండ్రి సుబ్రహ్మణ్యకవిగారు. తల్లిచిన్నమాంబ. వీరు రచించిన గ్రంథములు:—1. రాధాకృష్ణశతకము, 2. ముకుందశతకము, 3. భద్రవతీ పరిణయము.

శా॥ శ్రీమత్సర్వజగత్ప్రపూర్ణమగుచుం జెల్వొందినానావృత
గ్రామంబుల్ ధరియించుచున్విడుచుచుం గైవల్యముంబూనుచో
సామంతంబగు బ్రహ్మమేలుసతమున్ సంతోషసంధాయిస్సై
ప్రేమన్దంపతులందు హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్ 1.

సీ॥ శ్రీరమానయన రాజీవప్రభాతప్ర
భాకరుండవిత శోభాకరుండు
సర్వసుపర్వసంస్తవనీయగుణరత్న
బంధురుండు సుగుప్తసింధురుండు
సాధుసంసజ్జన్మ సంసారబంధవి
మోచనుండు రవీందులోచనుండు
నిజపదాంభోజాత భజనాభిరతభక్త
రక్షకుండు నిశాటశిక్షకుండు

గీ॥ శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గధారి
గరుడవాహనుఁడత్యంత కరుణతోడ
హైమవతి సత్యనారాయణాభిధాన
యుతులనీదంపతుల శుభోన్నతులఁజేయు. 2.

సీ॥ తమవిహారంబులు త్తమమానిమానస
వీధులం దనిశంబువిస్తరిల్ల
తమమహాతేజంబు లమరాదులకుఁబరం
జ్యోతిస్స్వరూపవిఖ్యాతిఁగొలుప
తమదయాదృష్టిలార్తజన ప్రకాండంబు
లకుసమస్తసుఖంబులను ఘటింప
తమపదధ్యానముల్ తత్త్వజ్ఞులకుముక్తి
కాంతావినోద విశ్రాంతిఁజొనుప

గీ॥ జగములకుఁదల్లిదండ్రులై నెగడుచున్న
పార్వతీపరమేశ్వరుల్ ప్రాకటముగ
హైమవతి సత్యనారాయణాభిధాన
యుతులనీదంపతుల శుభోన్నతులఁజేయు. 3.

గీ॥ అనఘవేంకట సత్యనారాయణాఖ్య
వరుఁడు హైమవతి వధూవిరచితాను
రాగమునఁబుత్త్రపౌత్రాభి రాముఁడగుచు
స్వాన్వయమునకు నెపుడు సద్యశమొసఁగుత. 4.

శ్లో॥ ఆరోగ్యమస్తు శుభమస్తు చిరాయురస్తు
సౌభాగ్యమస్తు ధనధాన్య సమృద్ధిరస్తు
వధ్వాశ్చరూపవిభవాన్విత హైమవత్యా
నారాయణాహ్వయవరస్యవివాహితస్య. 5.

94. ముక్తినూతులపాటి గోపాలకృష్ణశర్మగారు.

వీరి నివాసస్థలము వంగవోలు తాలూకా ముక్తినూతులపాడు. ఆఱు వేలనియోగులు. ఆపస్తంబసూత్రము. వసిష్ఠగోత్రము. తండ్రి సీతారామశాస్త్రిగారు. తల్లి సీతాంబ. వృషసంవత్సరపుష్య బహుళచతుర్థి జన్మదినము. వీరు ఆంధ్రగీర్వాణములయందు, ఉభయవ్యాకరణ విశిష్టంబులగు సాహిత్యములయందును, ఉభయకవిత్వములయందును, సిద్ధాంతజాతక ముహూర్తములను స్కంధత్రయాత్మక జ్యోతిషశాస్త్రమును, తత్త్వశాస్త్రమునందును ప్రవీణులు. వీరు పెక్కురను కార్తాంతికులుగను, సాహిత్యవంతులుగను జేసిన విద్యాగురువులు. ద్రావిడాంగ్లేయభాషలయందును, కృతపరిచయులు. వంగవోలులోని, ఎ. బి. యమ్. కళాశాలయందు, ఆంధ్రగీర్వాణభాషాపండితులు. వీరు రచియించిన గ్రంథములు, 1. మానసికశాస్త్రము, 2 హిందూమతాచార రహస్యము, 3. రసస్వరూపనిరూపణము, 4. జాతకభూషణము, 5. సిద్ధాంతసంగ్రహము, 6. జ్యోతిషకల్పద్రుమము, 7. భక్తిసుధార్ణవము, మఱియుఁ గొన్ని చిల్లరవి.

శ్లో॥ యత్త్రేధాగుణతస్తనోతి జగతస్సర్గావనేచాప్యయం
యద్వాచోమనసశ్చనైవ విషయోయత్రేశ్వరత్వంపరం
పద్మాజానిముఖానయస్యకల యన్త్యంతంద్యుసన్నాయకా
ద్యుతోశ్శ్యభిమాతనోతు సతతంవామార్ధవామంమహః 1.

శ్లో॥ శ్రీమంత్రిప్రెగడాన్వవాయజలధౌ జాతాసుధాసోదరీ
కళ్యాణీహ్యచలాత్మజాగుణవతీ కంజాతకమ్రాననా
శ్రీమద్రాజభుజంగ భూపతిసుతా సీతారమాదేవతా
భేజేవేంకట శబ్దపూర్వవిలస ఛ్ఛ్రీసత్యనారాయణం. 2.

శ్లో॥ శయ్యాభూషణకారణా న్నిజపతేస్తుష్టాంతరంగా సతీ
లక్ష్మీహైమవతీ భుజంగనృపతేః కన్యాఽభవద్భూతలే

అద్వైతంశ్రుతిదర్శనాదధిగతం తత్త్వంపరంధీమతా
షట్చక్రోర్ధ్వగతేసహస్ర దళయుక్చక్రేభృశంరాజత 3.

శ్లో॥ యథాచంద్రం జ్యోత్స్నా సుకవివదనం సార్ధహితవాన్
ప్రభావాసద్రత్నం పరిమళధురీవా తరుసుమం
తథావాథం సత్యంసమధిగమయంత్యుచ్చపదవీం
సతీసీతాలక్ష్మీస్స కలగుణ సాంద్రావిజయతాం 4.

శ్లో॥ జయతు భుజగరాయస్సర్వసంపన్నివాసః
సకలగుణవిలాసస్సజ్జ నాలంబయష్టిం
జయతుచతనయా౽స్యశ్రీమతీవల్లభేన
శ్వశురకులమజస్రంసమ్మణ్డయంతీగుణౌఘైః 5.

శ్లో॥ శ్రీశేశాజరమాశివాగిర ఇనేంద్వారైందవార్యోశనా
స్సౌర్యగ్వంకఖగాః ప్రభావ విభవాయుశ్శ్రీవిభూతీకళాః
భారుగ్భ్యఃఫణధీశుభస్థితి గృతీగత్యానిదద్యుః క్రమా
ద్దంపత్యోర్నిరతాను రాగయుతయోర్లక్ష్మీహృషీకేశయోః 6.

6. వివరణము:—శ్రీశ=విష్ణువు, ఈశ=శివుఁడు, అజ=బ్రహ్మ, రమా=లక్ష్మి, శివా=పార్వతి, గిరః=సరస్వతి, ఇన=సూర్యుఁడు, ఇందు=చంద్రుఁడు, ఆర=కుజుఁడు, ఐందవ=బుధుఁడు, ఆర్య=గురువు, ఉశనాః=శుక్రుఁడు సౌరి=శని, అగు=రాహువు, అంక=కేతువు.

95. శ్రీపాదశివరామ సిద్ధాంతిగారు.

వీరి నివాసస్థలము గోదావరి జిల్లాలోని మహేంద్రవాడ. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రము. కౌశికసగోత్రము. తండ్రి లక్ష్మీపతి సోమయాజిసిద్ధాంతిగారు. తల్లిమహాలక్ష్మీ సోమిదేవమ్మగారు. విక్రమసంవత్సర జ్యేష్ఠ

బహుళ ౮ శనివారము జన్మదినము. వీరు జ్యోతిశ్శాస్త్రమందు అనఁగా స్కంధత్రయమను జాతకముహూర్త సిద్ధాంతములయందును, నాటకాలంకార సాహిత్యమందును, గీర్వాణకవిత్వమందును, ప్రవీణులు. శ్రౌతమందుఁగూడఁ ప్రవేశము గలవారు. వీరు ప్రతిసంవత్సరము పంచాంగములనుజేసి ప్రచురించుచున్నారు. వేగాయమ్మపేట (దొడ్డమపేట) సంస్థానమందును, దండంగి సంస్థానమందును, ఆస్థానపండితులు.

శ్లో॥ ధాతాయుష్యమనామయంతి తరతాద్వాగీశ్వరస్సర్వదో
విష్ణుర్జ్ఞానమనుత్తమంవితరతాల్లక్ష్మీశ్వరశ్శర్మదః
ఇంద్రః పుత్రసమృద్ధి మేవభవతో దద్యాచ్ఛచీ నాయక
స్తేసర్వేదురితం హరంతువపుషః పుష్ణంతు కాంతింవరాం 1.

శ్లో॥ శ్రీమంత్రిప్రెగడాన్వయాబ్ధి శశభృచ్ఛ్రీమద్భుజంగేంద్రజా
యుక్తంవేంకట సత్యదేవమిథునం శ్రేష్ఠంచిరంజీయతాం
శ్రీసూర్యాబ్జకుజేందుజామరగురు శ్రీశుక్రసూర్యాత్మజా
యుక్తారాహుశిఖిద్వయేన సతతంయచ్ఛంతు పుత్త్రాదికం. 2.

శ్లో॥ భుజంగరాజభవతో సుపుత్త్రః కులదీపకః
ఆవిద్ధవతు మేధావికుమారశ్శివయోరివ. 3.

96. ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు.

వీరి నివాసస్థలము గోదావరి జిల్లాయందలి చిత్రాడ. వేరూరు ద్రావిడులు. ఆపస్తంబసూత్రము. కౌండిన్యస గోత్రము. తండ్రి సూర్యనారాయణావధానులుగారు. తల్లి అచ్చమ్మాంబ. ఖరసంవత్సర శ్రావణ శుద్ధదశమి జన్మదినము. వీరు నాటకాలంకారాది సాహిత్యగ్రంథములను లెస్సగానభ్యసించి ప్రస్తుతము వ్యాకరణ శాస్త్రమభ్యసించుచున్నారు.

స్రగ్ధర॥ శ్రీమద్గంగా స్రవంతి ఝుర నికటతటి మల్లికామాలికాభిః
ప్రాతస్స్నాయం మహోభి ర్మునిభిరవనతై శ్చైత పారాద్వహానః
దీవ్యత్కల్లోలినీ వాః కణగణపటు విస్ఫూర్తిమత్కేశపాశః
పాయాదాచంద్రతారం పరమకరుణయా దంపతీ చంద్రమౌళిః 1.

శ్లో॥ సపాయాదపాయాత్సదా దంపతీ తా
లసద్రత్నమాలా విభూషాభియుక్తా
కిరీటేకలేశోలలాటేహుతాశో
భుజేభోగిరాజో గరో యస్యకంఠే. 2.

97. బేతపూడి ప్రకాశముగారు.

వీరు ఆఱువేలనియోగులు. శ్రీవత్సగోత్రులు. ఆపస్తంబ సూత్రము. నివాసము గుంటూరు జిల్లా రేపల్లెతాలూకా బేతపూడి. తండ్రి మల్లయ్యగారు. తల్లిమహాలక్ష్మి. ప్రస్తుతము వీరుహిందూ హైస్కూలు నందాంధ్రోపాధ్యాయత్వము వలన బందరులోనే నివసించి యున్నారు. విద్యాగురువు రేపల్లె నివాసులగు బ్రహ్మశ్రీ రామడుగు సూర్యనారాయణ శాస్త్రిగారు. వీరికి సంగీత సాహిత్యములరెంటను బరిచయము గలదు. భరతప్రకాశికయను గ్రంథమొకటి తెనుఁగుననే రచియించిరి. ఆంధ్రవ్యాకరణ మొకటి చేసియుండిరి. ఇంకఁగొన్ని నాటకములు, హరికథలు, చాటుపద్యములు రచించిరి. జన్మదినము పరీథావిసంవత్సర ఆశ్వయుజ బహుళ ౫ అంగారకవారము.

శ్లో॥ పాయాద్హైమవతీ సీతాజయలక్ష్మీంవధూంశివః
సత్యనారాయణాభిఖ్యం వరం వేంకటపూర్వకం 1.

సీ॥ శ్రీమంత్రి పెగ్గడ సింధుశీతకరుండు
భుజగరాయాహ్వయ భూమినాథుఁ

డాత్మపుత్త్రికను శ్రీ హైమవతీపూర్వ
  సీతావిజయలక్ష్మి కెన్నమీఱ
వడ్లమన్నాట్యన్వవాయ వేంకటపత్యా
  నారాయణున కిచ్చి భూరిలీల
నుద్వాహమొనరించె నూర్జితంబుగ నెల్ల
  జనులు సుప్రీతులై వినుతిఁజేయ

గీ॥ వారినామాంతములయందు వరలుపట్టి
లక్ష్మినారాయణుఁడును విలాసలీల
నాయురారోగ్య భాగ్యములమరనొసఁగి
దయను రక్షించుఁ గాత నీదంపతులను 2.

సీ॥ హైమవతీ శబ్దమాఖ్యనుండుటఁజేసి
  గౌరీసుమాంగల్యగరిమనొప్పి
సీతాహ్వయంబును జేరియుండుటచేతఁ
  బూతచారిత్రయై ఖ్యాతిమీఱి
విజయశబ్దంబును వెలయుచుండుటఁబట్టి
  విజయురాలైయెల్లెడ వినుతిఁగనుచు
లక్ష్మిసమాఖ్యయు రంజిల్లుటకతన
  నిఖిలభాగ్యములచే నెగడుచుండి

గీ॥ మంత్రిప్రెగడ భుజంగరాజాన్వవేశు
పుత్రితననామమునునందు పొలఁతులవలెఁ
దనదుపతితోడఁబుత్త్రసంతతులతోడ
నాయురారోగ్యముల వృద్ధినందుఁగాత 3.